సాహితీ సవ్యసాచి, మహా మనీషి, పద్యకవితా విరించి
శ్రీ నందూరి రామకృష్ణమాచార్య వర్యుల

# అశీతి సంచికా విపంచిక (SOUVENIR)

# 2001

పద్యవిద్యా గౌరవార్థము పలుకు తల్లికి పూర్ణ కలశము
తెలుగు వాణికి పూజ చేసే వెలుగు దివ్వెల సమావేశము



బహు కావ్య కర్త శ్రీ నందూరి రామ కృష్ణమా చార్యులు

**సంపాదక వ్యవహర్త : గీట్ల జనార్ధన రెడ్డి**

అధ్యక్షుడు, సాహితీ సంక్రాంతి, గోదావరిఖని, కరీంనగర్ జిల్లా,
ఉత్తర తెలంగాణము, ఆంధ్రప్రదేశ్.

యతో ధర్మస్తతో జయః!, ఆనోz భద్రాః క్రతవోయన్తు విశ్వతః!

# ఆవిష్కర్త



రాజకీయ వ్యూహ రచనా ధిషణులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

## గౌ.శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారు

శ్రీ సరస్వతీ నమస్తుభ్యం

డా॥ నందూరి రామకృష్ణమాచార్యవర్యుల

"అశీతి" మహోత్సవములో భాగముగా

# సత్కార సంచికాప్రచురణ

# సమైక్య సరస్వతీ సంభావన

# 2001-2002

**సభాధ్యక్షులు : డా. సి. నారాయణరెడ్డి గారు**

జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, నవీన గేయకవిచక్రవర్తి,

రాజ్యసభ సభ్యులు, ఆధునిక సాహితీ సార్వభౌములు



వ్యవహర్త - **గీట్ల జనార్దన రెడ్డి**, - శాసన మండలి మాజీ సభ్యుడు

కార్యక్రమ నిర్వాహక సాహితీ మిత్రులు

**తానిపర్తి ప్రభాకరరావు, చల్లా సాంబిరెడ్డి, డా. జి. లక్ష్మణరావు,**

**డా. ఎ. సురేంద్రకుమార్, వేముల పెరుమాళ్ళు**

ప్రచురణ : సాహితీ సంక్రాంతి, గోదావరిఖని, కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

డా. నండూరి రామకృష్ణమాచార్యుల వారి
అశీతి మహోత్సవ ప్రత్యేక సంచిక 2001-20002

ప్రతులు - 1000

మూల్యం - రూ. 100/-

డి.టి.పి. : స్నేహా గ్రాఫిక్స్ గోదావరి ఖని,
ఫోన్ : 08728 - 40974
మరియు
ఫాంట్‌లైన్ గ్రాఫిక్స్ హైదరాబాద్
ఫోన్ : 040 - 7660000

ముద్రణ : శ్రీ సాయిరాం ప్రింటర్స్ లక్డీకాపూల్,
హైదరాబాద్. ఫోన్ : 040 - 3232316

ప్రచురణ : సాహితీ సంక్రాంతి, గోదావరి ఖని
కరీంనగర్‌జిల్లా, ఆంధ్రప్రదేశ్

సర్వహక్కులు ప్రచురణ కర్తలకే చెందగలవు

**Dr. Nanduri V. Rama Krishnamacharya**
**Aseeti Souvenir 2001-2002**

Copies : 1000

**Price : Rs. 100/-**

D.T.P.: Sneha Graphics Godavari khani
Ph : 08728 - 40974
and
Fontline Graphics Baghligampalli Hyd.
Ph : 040-7660000

Printers : Sairam Printers Lakdikapool, Hyd.
Ph : 040-3232316

Publishers Sahiti Sankranti
Godavarikhani Kareemnagar. (A.P.)

All copy rights reserved

# నండూరి అశీతి - నాలుగు మాటలు

"కవిత్వం పూర్వరూపం పారేసది అయితే
తుది రూపం మానస సరో వరం,
వేరొక రూపం రస సమాధి పిదప
పొందిన స్థిర తటిత్తు" నండూరి.

"ఆంధ్ర పద్య కవిత కభిమాత్న భీష్ముండు
తత్వవేత్త ప్రగతి దార్శనికుడు
శబ్ద, భావ, యోగ సాధకాచార్యుండు
సుగమకావ్యమాక్ష్మ సూత్రధారి" అయినారు నండూరి వారు.

తన జననకాలం గురించి నండూరి వారు
"జనన మంది నాడ, సత్యాగ్రహాయుగమ్ము
భరత చరిత వెల్లివిరిసినపుడు
నీతి దేశభక్తి వాతావరణమందు
చదువు సాగె పిదప బ్రతుకుగడచె" అంటారు.

మాతృభాషమీద ఆయన అభిప్రాయం

"మాతృభాషమీద - మాత కంటెను గూడ
హెచ్చు మమత ఉండవచ్చు ప్రజకు
మనిషి వెడలవచ్చు, మాతృభూమిని వీడి
మనలు మనములోన మాతృభాష" అని సాగుతుంది.

ఇక తెలుగు తల్లి గురించి ఆయన చెప్పిన గేయం
"జయము జయము తెలుగు తల్లి!
ప్రియతమధా శ్రీ మతల్లి!!
అరుణోదయ-అరుణోజ్జ్వల, రాగరచిత రంగవల్లి
పసిడి పలుకు పాలవెల్లి, లలిత కళాకల్పవల్లి" అని తూగుతుంది.

సుకవి భువనైకపౌరుడుగా శ్రీఆచార్యులవారికి స్ఫురించే విధానం చూస్తే, పరిశీలిస్తే
"మొదదులోన మార్క్సు - హృదిలోన బుద్ధుడై
విప్లవమ్ము కరుణ వింగడించి
పుట్టుగాత సుకవి - భువనైక పౌరుడై
ప్రగతి కొరకు మాతృ జగతి కొరకు" అన్న పద్యంలో ఉన్నది.
కవిత గురించి శ్రీవారు
"ప్రాణ పంచకమ్ము బ్రదుకులో నాకిప్ప
కవిత - కవిత - కవిత - కవిత - కవిత
పద్య విద్య సూక్ష్మ పద్యోరసస్థాయి
బొందెలోన ముక్తి పొందవచ్చు" నంటారు.
అందుకే
"నిండైన తోమాల నండూరి మెడలోన
వేసిరి సహృదయుల్ మోసితెచ్చి
కాలి సమరెస్వర్ల గండపెండేరమ్ము
నిండసభను పార్థ నివ్వవములు
శాలువాకైసేసి సత్కరించెను గదా
శ్రీప్రభాకరమంత్రి చెలువ మొప్ప
సీసపద్యస్థాయి చేరె సభాశోభ
పాలకొల్లు చరిత పరవశింప
శంభరవము పోలె సభను రంజిలజేసె
ప్రథితవిజయరామా రావు మంత్రి
గజలు శ్రీనివాసు గాన గంగోత్రిలో
దివిని భువిని ముంచి తేల్చిలాడె." అని ఆయునకు జరిగిన అసంఖ్యాక, ఘనసన్మానాలలోనొ కదాని గురించి చెప్తుతారు ఆచార్యఫణీంద్ర

కోస్తా రాయలసీమ ప్రాంతాల్లో ఎక్కువగా సంబంధ బాంధవ్యాలున్న శ్రీనండూరి రామకృష్ణమాచార్యులవారికి తెలంగాణంలో పద్య కవితా సదస్సు అధ్యక్షత మరియు అధికార భాషా సంఘాధ్యక్షస్థానాలతో బాటు సికింద్రాబాదు నివాసం తెలంగాణ కవిలోకంతోనూ సంస్కృతీ సంప్రదాయాలతోను సన్నిహితుని చేసిన దని చెప్పవచ్చును.

అందుకే నేమో తెలంగాణముగురించి ఆయన స్పందన ఇట్లా సాగింది.

"వాణి - నిజాము పాలన నిభారవరిలో శయనించె నిత్య, ని
ద్రాణ పరిస్థితిన్; వివిధరంగములన్ నవ జాగృతిన్, తెలం
గాణము మేలుకొన్నది; ఇకన్ కవితామృతవృద్ధి నిండుచున్
వీణలు వేణువుల్ -గళము విస్మయమొంద రసప్రపంచముల్"

గతంలో కీ.శే. సురవరం ప్రతాపరెడ్డిగారు సంకలనం చేసిన పుస్తకం "గోలకొండకవుల" శక్తియుక్తుల గురించి అభివర్ణించింది. అటుతర్వాత వచ్చిన అనేకులు తమ కావ్యాలలో చక్కని చిక్కని కవిత్వాన్ని వివిధ ప్రక్రియల్లో క్రుమ్మరించి మత్తళ్ళుదూకించి మన్ననలుపొందినారు. "నేను నవీన గేయకవినే" అని పద్యంలో చెప్పిన డా. సి. నారాయణరెడ్డి గారు కీ. శే. బ్రహ్మశ్రీ విశ్వనాధ సత్యనారాయణగారి తర్వాత తెలుగు కవితా విశ్వంభరకు జ్ఞాన పీఠపురస్కారాన్ని జనపీఠసత్కారాన్ని పొందిన అదృష్టశాలి. కవిత్వం ప్రాంతాలకు పరిమితంకాదు. సువర్ణం ఏ వర్ణం వారి వద్ద భూషణంగా ఉన్నా సద్భూషణమే. దాని మూల్యం సమానమే. ఇది అందరూ గమనించవలసిన సత్యం.

అయితే పద్య కవితా సదస్సు ద్వారా శ్రీనండూరి వారి పరిచయ భాగ్యం కలుగటం వల్ల అప్పుడప్పుడు శ్రీవారితో కలిసి మాట్లాడే అవకాశం కలిగిందినాకు.

నేను 1984 - 85 ప్రాంతంలో హిమాయత్‌నగర్ హైదరాబాద్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆనాటి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌ.రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. కోరిక మేరకు ఉంటూ రాష్ట్ర స్థాయి పార్టీకార్యక్రమాలు చూస్తుండగా నాతోబాటు కార్యాలయంలో పనిచేస్తున్న మిత్రుడు శ్రీ తుమ్మల చౌదరి (ఇప్పుడాయన కీర్తిశేషుడు) దగ్గరికి శ్రీనందూరి వారు వచ్చేవారు. అప్పుడే నాకు శ్రీవారి శిష్యులనేకుల్లో తుమ్మల చౌదరి, మంటిపద్మనాభం వంటిరాజకీయ కార్యకర్తలున్న విషయం తెలిసింది. వారిగురించి వారి ముందే చెప్పుతూ," వీరు నా శిష్యులు... అయితే వీరితోనాకు జరిగింది ఒరిగిందేమీ లేదు....(నేనుండగా ఏమీ చేయలేని నా శిష్యులు కొందరు... తదనంతర కార్యక్రమంలో భాగంగా నా విగ్రహప్రతిష్ఠాపన కిప్పట్నుంచే ప్రతిపాదనలు చేస్తున్నారు పాప" మని చమత్కరించిన నందూరి వారు ఆ దినాల్లో నాకాయన గారు వ్రాసిన పది పన్నెండుపుస్తకాలిచ్చినట్లు జ్ఞాపకం.

అటు తర్వాత ఎన్.టి.రామారావు గారు శ్రీవారి ని సంభావించిన తీరు తెలుగు భాషాభిమానులకు తెలియనిది కాదు.

పద్య విద్యను సమాదరించి సముద్ధరించటానికి శ్రీ శిష్ట్లా వెంకట్రావు గారు ప్రధాన కార్యదర్శిగా ఏర్పడిన పద్యకవితా సదస్సుకు అధ్యక్షులుగా 1998లో కాబోలు హైదరాబాదులో పద్య కవితకు సంబంధించిన మహాసభలు నిర్వహించినారు శ్రీ నందూరి వారు. పద్య రచన స్పర్థలో పాల్గొన్న వారిలో నేనొకడను. నాకు బహుమానంరావటం శ్రీవారితో బాటు దాదాపు అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసిన అంశం.

రెండేళ్ల తర్వాత తూర్పుగోదావరి జిల్లా తునిలో జరిగిన పద్య కవితా సదస్సు వారి సభల సందర్భంగా మళ్ళీ నాకే ప్రథమ బహుమానం పద్య రచనలో వచ్చింది. నాకాశ్చర్యంతో కూడిన ఆనందం కలిగింది. శ్రీనందూరి వారు తానెరుగని పద్యకవిలేడనుకొన్న తనకు గర్వభంగమూ, సంతోషమూ కలిగినవన్నారు సగర్వంగా. ఇది ఆయన సహృదయస్వభావానికి తార్కాణము. నేను రచనావ్యాసంగము వృత్తిగా స్వీకరించినవాడను కాను. ప్రత్యేకంగా ఏభాషనూ కళాశాలలో చదువలేదు. గణితము, భౌతికరసాయన, రాజకీయాదిశాస్త్రాలు పర్యావరణం, ప్రజాసంబంధాలు, జర్నలిజం, యాజమాన్య విధానాలు, విద్యాబోధన వంటి అంశాలలో పట్టాలు పొందినా వరంగల్ కళాశాల స్థాయిలో 1957-59 నాటి మిత్ర మండలి సంగోష్ఠులు రచయితలు కవుల పట్ల గౌరవాన్ని పెంచినవి. హనుమకొండలో ఆనాటి వాతావరణమట్లా ఉండేది. నేటికీ సాహితీ గౌతమి, సాహితీ సంక్రాంతి, గంగా తరంగిణి సారస్వత సమితి వంటి సంస్థలతో నున్న సంబంధమే అప్పుడప్పుడు రచనలు చేయటం, శ్రీవారి వంటి పెద్దలతో కలిసిమాట్లాడటానికి అవకాశాలు కలిగిస్తున్నది.

ఆచార్యుల వారు బహు గ్రంథకర్త లేకాక గాంధీ, నెహ్రూ, రాజగోపాలచారి, సుభాష్‌చంద్రబోస్ వంటి దేశనాయకులను సన్నిహితంగా ఎరిగిన అదృష్టవంతులని తెలిసి నా ఆనందానికి అవధులు లేవు.

వారి జీవితానుభవాలు, వివిధ ఘట్టాలు, సందర్భాలు వారినోట వింటుంటే కాలగమనమేర్పడదు. వివిధ ప్రక్రియల్లోని వారి రచనలు, సంస్కృతాంధ్రాంగ్లభాషలలో వారి పాండిత్యము ప్రత్యక్షముగా వారి పుస్తకాలను, వారిని చదివి తెలిసికొన వలసినదేకాని చెప్పనలవికావు.

"మేధావులలో మేరు శిఖరి; ఆపాదమస్తక కవి" అని ఉదారంగా నాగురించి వారు చేసిన పొగడ్త నాగురించి కాదు; వారి పట్లను మరికొద్దిమంది మన కవులు రచయితల పట్లను చెల్లుతుంది. ఈనాడు బ్రతికి ఉన్న తెలుగు కవులలో శ్రీనందూరి వారిని మించినవారు లేరని పెద్దలు చెప్పగా విన్నాను. వారిననేక మార్లు కలిసికొనిమాట్లాడిన తర్వాత నాకూ ఈ విషయం నిజమనిపించిది. నామిత్రులు కొందరితో సంప్రదించి శ్రీవారికి ఎనుబదేండ్లునిండిన సందర్భాన్ని పురస్కరించుకొని ఒక చిన్న ప్రత్యేక సంచికను ప్రచురించి సత్కారసభనేర్పాటు చేయువలెనని తలపెట్టినాము.

తల పెట్టిన కార్యాన్ని తలకెత్తుకొని సద్భావంతోను, పట్టుదలతోను నిర్వహించే స్వచ్ఛంద సేవా పరాయణులు కరవైన నేడు సాహిత్య రంగము కాక వేరొక (సంబంధము లేని) సముద్రము వంటి రాజకీయ రంగము లోమునిగి తేలుతున్న నావంటి కార్యకర్తను ప్రేమతో సహకరించే సదుద్దేశమున్నా సహకరించలేని పరిస్థితుల వల్ల పాపం చాలామంది ముఖము చాటువేయుటం గమనిస్తే జాలి వేస్తుంది.

ఆశించకున్నా అభిమానంతో ముందుకు వచ్చి ఇది సత్కార్యం కనుక మనం తప్పక విజయవంతంగా నెరవేర్చవలెననే కొద్ది మంది ప్రోత్సాహం కొంతవరకుఉండటం వల్ల ఈ కార్యక్రమనిర్వహణకు ధైర్యంతో పూనుకొనటం జరిగింది.

రాజధానిలోను, మా జిల్లాకేంద్రంలోను గోదావరీ తీరంలోని మా అభిమాన జనావాసాలైన మంథని, గోదావరిఖని ప్రాంతాలలోను కొందరు సాహితీ బంధువులు తమకు తోచిన సలహాలు, సహకారం ఇచ్చిప్రోత్సహించగా కొందరు అజ్ఞాతంగా ఉండదలచిన మిత్రులు మరింత ముందుకు వచ్చి అవసర ఆర్థిక తదితర సాయాలనందించటం వల్లనే ఈచిరుకార్యంగా కనిపిస్తున్న గురుకార్యం కొంతవరకైనా సఫలమైందని నా నమ్మకం.

మాకందుబాటులో నున్న పెద్దల నాహ్వానించుకొని వీలైనమేరకు నిరాడంబరంగాను, నిర్మాణాత్మకంగాను కార్యక్రమాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయనిర్ణయించుకొన్నాము. ఆనిర్ణయ ఫలితమే ఈసంచిక.

ఇందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు. ఓం శాంతి!

గురువారము
23 జనవరి 2002
హైదరాబాదు.

సుజనవిధేయుడు
**గీట్ల జనార్దన రెడ్డి**
సంచాలక వ్యవహర్త.



NARA CHANDRABABU NAIDU

CHIEF MINISTER

ANDHRA PRADESH

HYDERABAD

## సందేశం

ప్రముఖ సాహితీవేత్త శ్రీ నందూరి రామకృష్ణమాచార్యులు గారికి 80 సం.లు నిండిన సందర్భంగా అశీతి ప్రత్యేక సంచికను వెలువరించడం ఎంతైనా ముదావహం.

తెలుగు సంస్కృతీ వికాసానికి, భాషా ప్రాచుర్యానికి, విద్యారంగం పటిష్టతకు, ప్రత్యేకించి తెలుగుసాహిత్యానికి శ్రీరామకృష్ణమాచార్యులుగారు అందించిన సేవలు గణనీయమైనవి.

ఆయనకు నా హృదయపూర్వక అశీతి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తూ, మరెంతో కాలంపాటు ఆయన తెలుగుసాహిత్యాన్ని సుసంపన్నం చేయగలరని ఆశిస్తున్నాను.

(నారా చంద్రబాబు నాయుడు)

గీట్ల జనార్ధన్‌రెడ్డి



PHONES: 3456703 (O)
3454768
3545577 (R)
HYDERABAD

DATE. 11.03.2002

**K. VIJAYA RAMA RAO**
MINISTER FOR COMMERCIAL TAXES

## సందేశం

పెద్దలు, బహు గ్రంథకర్త డా . నండూరి రామకృష్ణమాచార్యుల వారు ఈనాటి పద్యకవులలో మేటి .

నాడు అధికార భాషా సంఘ అధ్యక్షులుగా తెలుగును సముద్ధరించిన ఆచార్యుల వారు ఈనాడు "పద్యకవితా సదస్సు" కు అధ్యక్షులుగా పద్యవిద్యకు ప్రాచుర్యం కలిగిస్తున్నారు .ఆయనకు జరిగిన అనేక ఘన సన్మాన సత్కారముల గురించి విన్నాను. కొన్నింటిలో స్వయంగా పాల్గొన్న అనుభవము ఆచార్యులవారి పట్ల నాకున్న గౌరవాన్ని ఇనుమడింపజేసినది .

అశీతి మహోత్సవంలో భాగంగా "సమైక్య సరస్వతీ సంభావన" పేర ఒక సంచికను వెలువరించే సత్కార్యానికి నడుము కట్టిన కార్యకర్తలను సాహితీ మిత్రులను వారికి మార్గదర్శనం చేస్తున్న గీట్ల జనార్ధన్ రెడ్డి గారిని అభినందిస్తున్నాను.

ఈ సందర్భంగా డా. నండూరి రామకృష్ణమాచార్యుల వారికి శుభాభివందనములు మరియు వారి పట్ల పూజ్యభావంతో తమ తమ రచనలందించిన అభిమానులకు శుభాభినందనలు. దేశ ప్రథమ తెలుగు ప్రధాని శ్రీ పి.వి.నరసింహా రావు గారు స్వీకర్తగాను మనకు ఆప్తులు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆవిష్కర్తగాను, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా. సి.నారాయణ రెడ్డి గారు కార్యక్రమ అధ్యక్షులు గాను రూపకల్పన జరుగనుండటం ముదావహం. కార్యక్రమం విజయం వంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

(కె.విజయ రామారావు)

Jnanpith Awardee
**Dr. C. Narayana Reddy** M.P.
M.A. Ph.d. D.litt.
CHAIRMAN
**Andhra Pradesh State Cultural Council**
**Government of Andhra Pradesh**
Kalabhavan, Hyderabad - 500 004.
Phone : (O) 3214603 (R) 3548451
Fax : (O) 3214603

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత
**డాక్టర్ సి. నారాయణరెడ్డి**, ఎం.పి.
ఎం.ఏ. పిహెచ్.డి. డి.లిట్.
అధ్యక్షులు
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
కళాభవన్, హైదరాబాదు - 500 004
ఫోన్ (ఆ) 3214603 (ని) 3548451
ఫాక్స్ (ఆ) 3214603

# అభినందన గుళుచ్ఛం

నా విద్యార్థి జీవితంలోని స్నాతకోత్తర దశలోనే సన్నిహితంగా సందర్శించుకున్న నవ్యాంధ్ర కవుల్లో గణనీయులు డా॥ నండూరి రామకృష్ణమాచార్యులవారు అప్పటికే ఆయన తిక్కనను పుక్కిటపట్టిన వైదుష్యనిధి. అటు ప్రాచీనాంధ్ర సంస్కృత సాహిత్యాలలోతులను ఎంతగా జీర్ణించుకున్నారో, ఆంగ్లవాఙ్మయరహస్యాలను అంతగా వశీకరించుకున్నారు.

లలిత మధురశైలిలో, సాంద్రభావగుంఫిత రీతిలో పద్యరచన చేసే నవ్యకవుల్లో జాషువా, కరుణశ్రీ లకు సైదోడుగా నిలిచారువారు. కావ్య రచనలో వారి సృజన శక్తి ఎంత తల స్పర్శిగా భాసించిందో విమర్శన పటిమలో, విశ్లేషణ గరిమలో అంత పరిణతమతితో సముద్గమించింది.

కళాశాలాధ్యాపకుడుగా, ప్రిన్సిపాల్‌గా, అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా వివిధ పదవుల్లో రాణించిన రామకృష్ణమాచార్యులుగారు పద్యకవితాసదస్సు ప్రతిష్ఠాపకుడుగా, పద్య విద్యావ్యాపకుడుగా గణుతికెక్కారు.

ఆచార్యులవారి వైదుష్య సౌజన్య సంకలిత వ్యక్తిత్వం అటు అసంఖ్యాక శిష్యబృందానికి ఇటు అనేక మిత్ర సముదాయానికి ఆకర్షణ పాత్రమైంది.

చాలాకాలంగా నాపై సౌహార్ద తుషారాలను కురిపిస్తున్న డా॥ నండూరి రామకృష్ణమాచార్యులవారికి అశీతిపూర్తి ఉత్సవ సందర్భంగా నాహార్దికాభినందన గుళుచ్ఛమందిస్తున్నాను.

10-3-02
(డా॥ సి. నారాయణరెడ్డి)

Grams : "TELVERS"

Phone : 040-3234815
040-3236911
Res : 040-7037585
Fax : 040-3236045
Email : pstuvc@ap.nic.in

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
POTTI SREERAMULU TELUGU UNIVERSITY

Prof. N. Gopi

VICE - CHANCELLOR

Lalitha Kala Kshetram
Public Gardens, Nampally,
Hyderabad - 500 004 (A.P.)

తేది 20.2.2002

## సాహితీవ్రతుడు

తెలుగు సాహితీవనంలో వటవృక్షంలాంటివారు డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్యులు. గాంధేయవాది. సనాతన సంప్రదాయాల్ని గౌరవిస్తూ, ఆధునికతను ఆహ్వానిస్తున్న నిరంతర చైతన్యశీలి, అభ్యుదయభావాలప్రోది నండూరి రామకృష్ణమాచార్యులు. ఎందరో శిష్యుల్ని తయారుచేసి వారిని తనంతవారిగా చేసిన ఉదారవాది వీరు. రాష్ట్రంలోనేగాక దేశవిదేశాల్లోను వీరి శిష్యసంపద అగణితమైంది. నేడు పద్యాన్ని ప్రశంసనీయంగా రాసే ఆధునిక కవుల్లో వీరు సుప్రసిద్ధులు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులుగా, అధికార భాషాసంఘం అధ్యక్షులుగా తెలుగు సాహిత్య వికాసానికి వీరు చేసిన సేవలు గణనీయమైనవి. ఆంధ్రమహాభారతం నేపథ్యంగా వీరు పలు గ్రంథాలు రచించారు. అందులోని శిల్ప సౌందర్యాలను పాఠకులకు అందించారు. బహుభాషాకోవిదులైన వీరు మహాభారతాన్ని ఆంగ్లంలో రచించారు. దీన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రచురించి విస్తృత ప్రచారం కల్పించారు. బహుగ్రంథకర్తలైన నండూరి వారి రచనలు అనేక భాషల్లోకి అనువదింపబడి బహుళ ప్రాచుర్యం పొందాయి. కవిత్రయంలోని ఒకరైన తిక్కన రచనల మీద వీరు ఎన్నో సాధికారికమైన రచనలు చేశారు. వీరి ఆశీస్సులతో ఎంతో మంది వర్ధిష్ణువులు కవిత్వం రాస్తూ ముందుకు సాగిపోతున్నారు. రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో వీరికి నిరంతరం సన్మానం జరుగుతూనే ఉంటుంది. ఇటీవలనే ఖమ్మంలో కూడా వీరి శిష్యులు వీరికి ఘన సన్మానం చేసి ఈ సందర్భంగా సావనీర్ కూడా తీసుకొచ్చారు.

ఎంతో నిరాడంబరంగాను, చురుగ్గాను ఉండే డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్యులుగారికి నేనంటే వాత్సల్యం వుంది.

ప్రస్తుతం డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్యులు 80 వసంతాలు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా వారి శిష్యులు, అభిమానులు వీరిని సత్కరించి, ఒక ప్రత్యేక సంచికను తీసుకురావడం అభినందనీయం. ఈ బృహత్ యజ్ఞానికి పౌరోహిత్యంవహిస్తున్న మాజీ ఎం.ఎల్.సి., ప్రముఖకవి శ్రీగిట్ల జనార్ధనరెడ్డిని వారి అనుయాయుల్ని అభినందిస్తూ, ఆచార్యుల వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.

గోపి

(ఎన్. గోపి)

# "సాహిత్య బ్రహ్మ" సందేశం

డాక్టర్ నండూరి వేంకట రామకృష్ణమాచార్యులుగారు

ఆదర్శ ప్రాయుడైన ఉత్తమ జీవి.

ఈ ఉత్తమత్వం బహుముఖీనం.

కవిగా, భాషావేత్తగా, వక్తగా, ప్రభుత్వోద్యోగిగా, గృహస్థుగా, హితుడుగా, గురువుగా - ఈయనది ఆత్మ తత్వం పండిన ఉత్తమజీవితం.

పద్యం పలికినా, ఆంధ్రాంగ్ల సంస్కృతాల్లో అభిభాషించినా, ఉపన్యసించినా, కళాశాలాధ్యక్షత వహించినా, అధికారభాషను అధ్యక్షించినా, గృహస్థధర్మం తెలిసి అతిథులను ఆదరించినా, సహృదయుల పట్ల సాహిత్య సౌహిత్యాలు ఆచరణాత్మకంగా చూపినా, గురువుగా శిష్యులకు వాత్సల్యఫలాలు చూరలిచ్చినా ఆచార్య నండూరి వారి ప్రత్యేకత నండూరి వారిదే.

ఇటువంటి పుణ్యపురుషుని అశీతి పూర్తి మహోత్సవ శుభ సందర్భాన్ని అభినందన సంచికా రూపంలో సంభావించిన సాహితీ 'జనార్దనుల'కు నా సుమన శుభాకాంక్షలు.

ఆదర్శప్రాయమైన ఆచార్య నండూరి జీవిత విశేషాలు సాహితీ యువలోకాన్ని సన్మార్గంలో నడిపించాలనేదే నా ఆకాంక్ష రూపమైన శుభ సందేశం.

భవదీయుడు

వాసిలి వేంకట లక్ష్మీనరసింహారావు

# సందేశం

డా. పోతుకూచి సాంబశివరావు సాహితీ అకాడమి సభ్యులు

డా. నండూరి రామకృష్ణమాచార్య గారి 80 జన్మదిన ఉత్సవాలు జరగడం సాహితీలోకానికి ఒక సంతోషతరంగం. పద్యరచనలో ఆటవెలదిని అవలీలగా ఆందించి నర్తన చేయించడంలో డా.నండూరి సిద్ధహస్తులు పద్య కవితా భాగ్యోదయ ఉద్యమం చేపట్టి యావదాంధ్రలోనూ తెలుగు పద్యంకు జీవంపోసి క్రొత్త సోపానాల నడిపించారు. పండితులు, భాషాకోవిదులు, సహృదయులు - మంచిని జీవితంలో నిత్యం పండించేవారు. సాహితీక్రియలకు సామితీ వేత్తలకు గురుతుల్యులు. డా.నండూరి వారు వారు యింకా చిరకాలం వర్ధిల్లి తెలుగు భాషా సేవలో పునీతులై తెలుగు సాహిత్య కీర్తి పతాకకు క్రొత్తవన్నెలు దిద్దాలని నా హృదయ పూర్వక అకాంక్ష ఈ సందర్భంగా వీరి రచనలు ఆంగ్లంలో వెలువడడం చాలా సంతోషకరం.

**- పోతుకూచి సాంబశివరావు**
కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు
విశ్వసాహితి అధ్యక్షులు

# సందేశం

వయోవృద్ధులు శ్రీ నండూరి వేంకట రామకృష్ణమాచార్యులుగారు పద్యకవితా వరేణ్యులు. అనేక పద్యకవిత లల్లిన కవి శ్రేష్ఠులు, తన పద్యకవితకు ఒక పీఠము సృష్టించి, అనేక మందికి గురుస్థాన మలంకరించిన మహానుభావులు.

వారి "అశీతి" సావనీరు పాఠకులకు కొత్తస్ఫూర్తి నిస్తూ, మనోరంజకముగా వెలువడగలదని ఆశిస్తూ

మీ
సం/-
వాస్తు శిల్పి **డాక్టరు బి. యస్. రెడ్డి** M.S.(USA)
పార్లమెంటు మాజీ సభ్యులు

ఇం. నెం. 395, రోడ్డు నెం. 5,
బంజారాహిల్స్, హైదరాబాదు - 34



డా॥ నందూరి రామకృష్ణమాచార్యులు

చిత్రరచన ; పద్మశ్రీ ; కళాప్రపూర్ణ

డా॥ తాడెపల్లి వెంకన్నగారు

శిల్పి, చిత్రకారుడు మరియు కవి.

# వివిధ కవులు అభిమానుల రచనలు

## నండూరి కవి విశిష్ట వ్యక్తిత్వం

- విజిగీషువు

"కవి వ్యక్తిత్వం కవితలో ప్రతిఫలించవచ్చు" ఇది నేత్తల అభిప్రాయం.

నండూరి రామకృష్ణమాచార్య వ్రాసిన పద్యాలు సమీక్షించి కవిసందేశం సంగ్రహించవచ్చు. సుమారు అర్థశతాబ్దికి ముందే ఢిల్లీ కేంద్ర సాహిత్య అకాడమి ప్రచురణ

The Contemporary Indian literature (ఆధునిక భారతీయ. సాహిత్యం అనే గ్రంథంలో నండూరి రామకృష్ణమాచార్యను (Leader of the Neo Classical Movement) సనాతన నూతన కవిగా అభివర్ణించింది.

నండూరి వారి దృష్టిలో ఆదర్శకవి "మెదడులోన మార్క్సు హృదిలోన బుద్ధుడై" ఉండాలి. కరుణశ్రీ కవికావ్యాలకు పీఠికలు వ్రాశాడు నండూరి వారు శ్రీపాలగుమ్మి పద్మరాజుతోపాటు మహేంద్ర పత్రికకు సంపాదకుడు. ఆదర్శవాది + వాస్తవికవాది కలిసిన సంగమ ...నండూరి వారు. ఆయన వ్రాసిన పద్యం.

నేను నదిని గాను - నే వంతెనను సుమ్మ:
వెలుగుబాట వేసి కలుపగలను;
చూడ బ్రదుకునందు సూది దారము నేను
కత్తిరింపుకి కలుపగలను.

ఇంక - నండూరి వారి అభిప్రాయాలు సంగ్రహించవచ్చు

1. భారతదేశం జాతీయగీతం - జనగణమన మార్చాలి. జాతీయగీతం సాహిత్యం సంస్కరించాలి, సంగీతం వరుస మార్చాలి.
2. తథా భారత జాతీయ పతాకం మారాలి అందు ఎఱుపు రంగు తగ్గాలి. ఆకుపచ్చరంగు పెంచాలి.
3. వసుధైకరాజ్యం రావాలి మానవ పార్లమెంటు ఏర్పడాలి.
4. వివిధ దేశాల సైనికవ్యయం తగ్గిస్తే - మానవజగత్తు... గ్రాసవాసోసవన దైన్యం - దారిద్ర్యం అంతరిస్తుంది.
5. విద్య-వైద్యం ఉచితం చేయాలి. "గురుదేవోభవ" - మారి "శిష్యదేవోభవ" ... తథా 'వైద్యోనారాయణో హరిః" రోగ్యతుం నారాయణోహం సూక్తి మారి రోగి కావాలి.
6. అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఏర్పడాలి.
7. జాతీయ భావం నశించి - మానవుడు "వసుధైక కుటుంబం" కావాలి

సూక్ష్మంలో నండూరి కవిత్వం - "మానవత్వం"

## ఆత్మీయం

- డా. కోడూరు ప్రభాకరరెడ్డి

తెలుగు భాష లోని తియ్యందనాలన్ని
అలతి అలతి పదముల అందు చింది
ఆంధ్రజనుల మనసు లలరింప జేసెడు
జాను తెనుగు కతడు చక్రవర్తి!

దాదాపు అయిదున్నర దశాబ్దాల నుండి కవితా వ్యవసాయం చేస్తున్న నిత్య సాహితీ కృషీవలుడు పూజ్యశ్రీ నండూరి రామకృష్ణమాచార్యగారు. అజరామరమైన ఆంధ్రపద్య కవితోద్యమానికి కర్ణధారి వలె ముందు నిలబడి దారి చూపుతున్న అలసటలేని నిత్య యౌవనుడాయన. వేలకొలది ఆటవెలదుల్ని రచించి 'అభినవ వేమన'గా వినుతికెక్కారు శ్రీరామకృష్ణమాచార్యులు.

తన రచనలోని పాత్రల మనస్తత్వాన్ని కళ్ళకు కట్టినట్లు చిత్రించడంలో శ్రీ రామకృష్ణమాచార్య గారిని మించినవారిని అరుదుగా చూస్తుంటాం. 'శిర్ణమేఖల'లో కర్ణుని సందిగ్ధావస్థను తెలియజేసే సీసాన్ని మనం కలకాలం గుర్తుంచుకోవచ్చు. ఇందులోని భావచిత్రణ అనితరసాధ్యం. దాన్ని మరోసారి మననం చేసుకుందాం!

కట్టెదుటనున్న కౌరవాధీశ్వరు
ప్రాణమిత్రుని మోము నరయలేక
హైమకాంచిని వీడి అందందు పడిపోయి
చెదిరిన మణులేర చేయిరాక
స్తంభించి నిలిచిన సతి కురుపట్టమ
హిషి అవస్థ మది నూహింపలేక
ఏమి ఎరుగకయె ఇంతలు సలిపిన
తన్నుగూర్చి తనకర్థమ్ము గాక

కనకతల్పము జారిన కర్ణ హృదయ
మందు విద్యుల్లతారోచి అశని పాత
మగ్ని పర్వత జృంభణ మబ్ధిఘోష
ధరణి కంపమ్ము లేకమై తాండవించె!

శ్రీ ఆచార్యవారికి ఆయురారోగ్య భాగ్యాలు ప్రసాదించాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తూ....

శిష్యుడు కాని శిష్యుడు

**సుకవి**

విద్యార్థులనెగాక విజ్ఞానులనుగూడ
ఉత్తేజితులఁజేయు ఉత్తమగురు
వభిమానులనె గాక వ్యతిరేకులనుగూడ
సంతుష్టులను జేయు సచ్చరితుఁడు
ప్రగతి గీతనె గాక జగతి గీతను గూడ
సద్బోధలను జేయు సత్ప్రవక్త
ఆంధ్రభాషనె గాక ఆంగ్లభాషను గూడ
సద్గ్రంథములఁజేయు సవ్యసాచి
తెలుగు అధికార భాషకు వెలుగు చూపి
వాసిఁగాంచిన అధ్యక్షవరుఁడు తెలుగు
పద్యకవితకు స్వాగత ప్రసవములను
జల్లు నండూరి కృష్ణమాచార్య సుకవి

\- ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి

**సువర్ణాభిషేకము**

ఎవ్వాని జిహ్వాగ్ర మేకాంత వేదిక
నలిన సంభవు రాణి నాట్యమునకు
ఎవ్వాని శిష్యాళు లీవిశాల ధరిత్రి
దిక్కు దిక్కులకు కీర్తి ధ్వజాలు
ఎవ్వాని యర్ధాంగి యెడ త్రెంపు లేకుండ
అతిథ్య మొసగెడి అన్నపూర్ణ
ఎవ్వాని సహపంక్తి నేవేళ భుజియింత్రు
పంచము లాదిగా పంచజనులు
అతడు మానవతామూర్తి అతుల కీర్తి
ప్రథిత నండూరి వంశాకరమున వెలసె
రామకృష్ణమాచార్యాఖ్య రత్నమొకటి
ఆంధ్ర వాణీమ తల్లి పుణ్యంపు పంట

తన కవిత్వమహత్త్వ జనతాహితోదాత్త
దిగ్దర్శకంబగు దీపకళిక
తన పాండితీ ప్రౌఢి ఘన సంస్కృతాంధ్రాంగ్ల
వాఙ్మయాంబుధికి కవ్వంపు కొండ
తన వాగ్విలాస వసన రసజ్ఞ ప్రజా
వ్యూహమానస వశ్యతోహరంబు
తన గుణ గ్రహణ పద్ధతి కుల మత వర్గ
పక్ష పాతమునకు వజ్రధార
తన సుహృత్తత్త్వ మహిమ చందనపుచర్చ
హితుల కతిథులకును సమాగతులకెల్ల
తాను వృద్ధుండు తత్కవితా వధూటి
నిత్య నూతన యౌవనాన్విత శుభాంగి
నీటు గోటుల మురిపించు ఆట వెలది.

ఓ కవితా తపోనిధి! మహోత్తమ నూత్నసమాజ సృష్టికై
నీ కవితా సరస్వతి కనీనికలన్ వెలయించు దీప్తికా
రాకులదుర్చి సాంద్రగహనాంతర సీమల నిచ్చు క్రొత్త పూ
రేకుల తావు లుర్వి ప్రసరింప పునీతము చేయు గావుతన్

పొలుపుగ రాజధాని నడిబొడ్డున పద్య పతాక నీటుగా
నిలిపిన సాహసాంకుడవు నీవొకరుండ వటన్న సత్య మీ
తెలుగు మహాధరిత్రి నలుదిక్కులు నిండియు నేల గాలియున్
పలుకును రామ కృష్ణ కవి భాస్కర! తావక కార్యదక్షతన్

ఇంకొక ముప్పదేండ్ల వఱకీకవితా రమణీ మణిన్ నిరా
తంకముగాగ నేలదగు దార్ఢ్యముతో, మధురాంధ్ర పద్యని
శ్శంక విహార దిగ్విజయ సారథివై రథివై సువర్ణ పీ
ఠాంకము చేర్పవయ్య! మన ఆంధ్ర సరస్వతి తేజరిల్లగన్.

- యార్లగడ్డ వెంకట సుబ్బారావు

## నవ్య పద్య శిల్పి - నండూరి

నవ్య పద్య శిల్పి నండూరి సత్కవి
తెలుగు పద్యమునకు వెలుగు: దెచ్చె
పద్యమనిన చాలు పాత భావాలను
మాట మార్చికొత్త బాట జూపె.

గుండె పండినట్టి నండూరి పద్యము
కండ రుచియు గలిగి కరిగించు చదువరిన్
నిండు బ్రదుకునకును నిజమైన యర్థమ్ము
తెలియ జెప్పి మనల తీర్చి దిద్దు.

నేటి లోక మందు నిత్యమ్ము కనిపించు
మంచి చెడుల భేద మెంచి చూసి
మనసు నచ్చునటుల మంచి పద్యములందు
తెలియ జెప్పి మనల తీర్చిదిద్దు.

పద్య మనిన చాలు పారి పోయెడు వారు
వీరి పద్యమనిన చేరవిందు
రట్టి నవ్యరీతి పట్టి చూపించియు
యువకవులకు కొత్త ఊపునిచ్చె.

ప్రజల భాష బట్టి పలుకుబడుల చేర్చి
కమ్మనైన మంచి కవిత జెప్పి
యతులు ప్రాసలనిన మతులు పోవునవాడు
భయము పారద్రోలి బలమునిచ్చె

పద్యము గుండెలోతులను పట్టి వెలార్చిన దివ్యరూపమా
పద్యము దేశ కాలముల బట్టిరచింపగ నవ్యరూపమా
పద్యము సత్కవీశులకు పండిన నిండుగ పంటరూపమా
పద్యము తెల్గునందు పదివందల యేండ్ల పురాస్వరూపమా

భావము గుండెయై, ప్రజల భాషయె తీయని నాల్కయై, తదా
రావము శ్రావ్యమై, మధురరాగసుధారస పానయోగ్యమై,
జీవితమెల్ల దాచుకొని చింతనచేసెడు దారిబత్తమై,
ఈ విలువైన పద్యసిరి కెప్పటికిన్ ప్రభ తగ్గకుండెడిన్.

- డా. జి. లక్ష్మణ రావు

## శ్రీరామ

వయసు యెనుబది యేండ్లు పైబడినగాని
అలుపు యేమాత్రమెరుగక అహరహమ్ము
పద్య విద్యాభి వృద్ధికి పాటుపడెడు
కవిగ నిను మెచ్చి యిచ్చు సత్కారమిద్ది
స్వీకరింపుము సద్యశః శ్రీవెలుంగ॥

- డా॥ మల్లె మాల



గోదావరిఖనిలో శ్రీ గీట్ల జనార్దనరెడ్డి రచన "దుగ్దగీత" ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహిస్తున్న డా॥ నందూరి రామకృష్ణమాచార్యులు, ఆవిష్కర్త డా॥ వి.వి.ఎల్. నరసింహారావు గారు, ముఖ్యఅతిథి డా॥ చెలిమెల సుగుణకుమారి ఎం.పి., పెద్దపల్లి నియోజకవర్గం, కావ్యపరిచయంచేస్తున్న కవిశేఖర శ్రీ చెప్యాల రామకృష్ణారావుగారు.



తేదీ **07-12-2001** రోజు మంతనిలో సాహితీయ మిత్రులను సంభోదిస్తున్న డా॥ నందూరి రామకృష్ణమాచార్యులవారు కూర్చునవారు ఎడమనుండి కుడికి డా॥ కాలవ మల్లయ్య, డా॥ జి. లక్ష్మణరావు, గీట్ల జనార్ధనరెడ్డి, డా॥ మలయశ్రీ

**DR. Smt. P. YASODA REDDY**, M.A., Ph.D., D.Litt., (Former Chair Person), OFFICIAL LANGUAGE COMMISSION,
H.No. 3-4-574, Narayanaguda, Hyderabad - 29. Ph.(R) 7561866.

# సౌదర్యసందేశం

ప్రథితయశస్కులూ, బహుగ్రంథకర్తలు,

ఆచార్యపదానికి అర్హులైన శ్రీ నందవారి రామకృష్ణమాచార్యులు గారి వయస్సు 80 శరత్తులుతొనికిన శుభసందర్భంలో, అభిమానులు పండుగ చేస్తున్నారని తెలిసి నేను చాలా ఆనందిస్తున్నాను పుణ్యజితులైన వీరి జన్మదినోత్సవ సందర్భంలో గాలికి పోయే పొగడ్తలే కాకుండ వారి కృషిని అక్షర బద్ధం చేస్తూ చదువరులకు ఉపాయనంగా ఒక సంచికను రూపొందిస్తున్నారు, సహృదయులైన శ్రీ. గీట్ల జనార్ధనరెడ్డిగారు. సంపూర్ణ పురుషాయుష జీవిగా సార్థకంగా జీవిస్తున్న శ్రీ ఆచార్యులవారి గౌరవార్థం వెలయించే యీ పత్రికకు సందేశపూర్వకంగా రెండు మాటలు వ్రాయుమన్నారు.

ఎంతమాట! నేనంత పరిణతబుద్ధినీ, పాండితీమండి తనుకాను; అట్లని శిష్యకోటిలో చేరిన దాననూ కాను; ఐనా అధికారభాషా కమిషన్‌కు అధ్యక్షురాలిగా వారి తరువాత పదవిని చేపట్టిన కారణంతో మా ఇద్దరికి సౌదర్యం ఏర్పడింది. సోదరిగా అభినందించక తప్పదునాకు.

'స్వదేశ వేషభాషాభిమతాస్సంతోరసప్రలుబ్ధధియః' అన్నారు పెద్దలు అంతేకాదు 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అన్నారు. భాష మనకు తల్లివంటిది. మనకెన్నిభాషలు వచ్చినా, ఎంత పాండిత్యంవున్నా తన భాషలో మాట్లాడుకున్నంత తృప్తి ఆప్యాయతలు పరభాషలో రావు. కష్టం వచ్చినప్పుడు తన భాషలో, ఎదలను పిండి దుఃఖాన్ని వ్యక్తం చేస్తాం కానీశేముషీ ప్రకటనం కోసం ఫ్రెంచ్, ఇంగ్లీషు, జర్మన్, అరబ్బీ భాషల్లో ఏడ్వం. అటువంటప్పుడు, తల్లిభాషను రాజ్యాంగం గద్దెపై వుంచి అధికారాన్ని నిర్వహించడానికి ఇష్టపడని వారెవరుంటారు?

ఒకే రాష్ట్రం, ఒకేభాష, ఒకే జాతి అనే ఈ మూడు ఒక చోట చేరడం

2. 'నా z ల్పస్య తపః ఫలమ్' అన్నారు.

మనకు అదృష్టం కలసి వచ్చినట్లుగా, భాషాప్రయుక్త రాష్ట్ర విభజనావసరంలో మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. కానీ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈనాటికీ తెలుగును అధికారభాషగా ఉపయోగించలేకపోతున్నాం. ఇందుకు కారణాలు కోకొల్లలు!

తెలుగును కార్యాలయాల్లో సమర్థవంతంగా ఉపయోగించేందుకు, అధికారులకూ, కార్యకర్తలకూ, జనావళికి, చిత్తశుద్ధి, అభాషపై మక్కువ, అంకితభావం, పట్టుదల ముఖ్యం - ఇంకా అధికారికమైన అండదండలూ, జీవనోపాధికి మార్గంగా ఈ భాషకు గుర్తింపు ముఖ్యం.

అందుకు సూచనలు - తొలుతగా తెలుగును functional language అనే పేరుతో అధికార యంత్రాంగానికి అవసరమైన, అనువాదవిధానం, పదావళి, సంగ్రహరచన, టైపు సౌకర్యాలు, కంప్యూటర్ మొదలైన అధునాతన రీతులతో కూడిన ఒక పాఠ్య ప్రణాళిక రూపొందించి దానికి M.A., functional language అనే డిగ్రీగా గుర్తింపును కలిగించిననాడు, సరియైన సిబ్బంది కార్యాలయాల్లో అన్ని హంగులతో ప్రవేశించి ప్రజాసేవలో ప్రజాభాష అనే నినాదానికి రూపకల్పన కల్పిస్తారు; వాంఛిత ఫలం సిద్ధిస్తుంది.

తెలుగుకు పటిష్ఠమైన స్థానం లభించేందుకూ న్యాయంరీత్యా చట్టబద్ధత సిద్ధించేందుకు మనకు 'ఆర్డినెన్స్'లు కూడా తెలుగులోనే రావలె. ఈనాడు ఈ గుర్తింపు మనదేశంలో ఇంగ్లీషు తరువాత కేవలం ఒక హిందీకి మాత్రమే ఉంది. ఈ విషయాన్ని గ్రహించిన పెద్దలు ఎంతో చాకచక్యంతో మనభాషకూ ఈ గుర్తింపు కొని రావలసివుంది.

అత్యంత శక్తివంతమూ, ప్రతిష్ఠాత్మకమైన ఈ రెండు విషయాలు సాధించుకున్న నాడు జపాన్ దేశీయుల వలె మనం కూడా మనభాషను గౌరవస్థానంలో చూడగలుగుతాం.

'భవితవ్యానాం ద్వారాణిభవంతి సర్వత్ర' అన్నారు. చిత్తశుద్ధితో ప్రయత్నించిన నాడు ఆశయం తప్పక నెరవేరుతుంది. నా సూచనలకు ఫలసిద్ధి ఏర్పడుతుంది.

అచార్యులవారి అశీతి ఉత్సవ సందర్భంలో నా మనస్సులో మాటలను చెప్పేందుకు వీలుకల్పించిన మీకు కృతజ్ఞతలతో -

**పి. యశోదా రెడ్డి.**

# నేనెరిగిన రామకృష్ణమాచారి గారు

**- పింగళి సూర్య సుందరం**

"......... జ్ఞానం
బిచ్చిన గురునకు కావ్యం
బిచ్చి కృతార్థుండనైతి నీ పుట్టువునన్"

".........నా
తనయులతో పాటు శిష్యతతి ప్రేమింతున్

అంటూ తన గురుభక్తిని, శిష్య వాత్సల్యాన్ని చెప్పుకున్నారు. మా నాన్నగారు, పింగళి లక్ష్మీకాంతం గారు. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి గారి గురించి మాకు చెప్పేటప్పుడు వారి కళ్ళు చెమ్మగిల్లేవి ఒకోసారి. తన శిష్యులలో కొందరి గురించి చెప్పేటప్పుడు ఆప్యాయత తొణికిసలాడేది. అటువంటి శిష్యులలో ఒకరు శ్రీ నండూరి రామకృష్ణమాచార్యులు.

1954లో నేను ఏదో పని మీద భీమవరం వెళ్ళ వలసి వచ్చింది. అక్కడ నా మకాం మూడు రోజులే. ఎక్కడ ఉండాలి అని తర్జనభర్జన పడుతున్నాను. "ఎక్కడేమిటి ? రామకృష్ణమాచారి దగ్గర ఉండు. అతనికి రాస్తాను" అన్నారు. మా నాన్నగారు, అప్పటికి రామకృష్ణమాచారి గారు విశ్వ విద్యాలయాన్ని విడిచిపెట్టి పది సంవత్సరాలైనా అయి ఉంటాయి. ఇంకా ఆయన తన క్లాసులో విద్యార్థివలెనే భావిస్తున్నారేమిటి ఈయన, అనుకున్నాను. అయినా, ఆయన మాట కాదన లేక రామకృష్ణమాచారి గారి ఇంటికె వెళ్ళాను. మనకి లభించే ఆతిథ్యం పలు రకాలు. కొన్ని లాంఛన ప్రధానంగా ఉంటాయి. కొన్ని ఆదరపూరితంగా వుంటాయి. తన గురువుగారి కుమారుడనని నన్ను ప్రత్యేకంగా చూడలేదు రామకృష్ణమాచారి గారు, నన్ను తన తమ్ముని వలె ఆదరించారు. రామకృష్ణమాచారి గారి నైజం క్షుణ్ణంగా తెలుసుకనుకనే నన్ను ఆయన ఇంటికి వెళ్ళమని ఏ సంకోచమూ లేకుండా చెప్పారు మా నాన్నగారని గ్రహించాను.

ఉద్యోగరీత్యా నేను ఆంధ్రేతర ప్రాంతాలలోనే చాలా సంవత్సరాలు గడిపాను. 1987లో హైదరబాదుకి బదిలీ అయి వచ్చాను. ఆ మరుసటి సంవత్సరమే ఉద్యోగం నుంచి రిటైర్ అయ్యాను. ఇక్కడికి వచ్చిన తరువాత మా నాన్నగారి శిష్యులెవరెవరున్నారో తెలిసుకొని మళ్ళీ వాళ్లను కలుసుకున్నాను. వారిలో రామకృష్ణమాచారిగారొకరు. పత్రికల్లో పుస్తకాల గురించి వ్రాయటమంటే మక్కువ నాకు. రామకృష్ణమాచారి గారి "ధర్మచక్ర"మనే నాటకం గురించి నేను రాసిన వ్యాసాన్ని ఒక వారపత్రికలో ప్రచురించారు. దానిని చూసి రామకృష్ణమాచారి గారు మెచ్చుకున్నారు. ఆ తరువాత నేను "గాంధీతత్వ"మనే అనువాద గ్రంథం రాశాను. దానిని కూడ అభిమానించి నన్ను ప్రోత్సహించారు రామకృష్ణమాచారి గారు. మా నాన్నగారి శతజయంతి సందర్భంగా ఒక వ్యాస సంకలనాన్ని ప్రచురించటానికి నేను పూనుకొని, ఆ సంకలనానికి సహ సంపాదకుడిగా ఉండమని ఆయన్ని కోరాను. ఆయన అంగీకరించారు. ఆ సంకలనం పేరు "రసజ్ఞశిల్పి". నా కన్నా అన్ని విధాలా పెద్దవారు రామకృష్ణమాచారి గారు. కాని ఏ గర్వమూ లేకుండా మా ఇంటికి వస్తూంటారు, అప్పుడప్పుడు ఉత్తరాలు రాస్తూంటారు.

కవిత్వం పద్యరూపంలో ఉంటే సొగసూ, ఠీవీ ఇతర రూపాలలో ముఖ్యంగా వచన కవితలో ఉండదేమోననిపిస్తుంది. ఈ రోజులలో పద్యాన్ని రాసేవారు అరుదైపోయారు. కవితని పద్యంగా రాయటమే కాక, పద్య శిల్పుల గురించి ఒక ఉద్గ్రంథాన్ని కూడా ప్రచురించారు రామకృష్ణమాచారి గారు. ఇది ఎంతో శ్లాఘనీయం. ఈ వ్యాసంగాన్ని వారు ఇంకా చాలాకాలం కొనసాగించటానికి వీలుగా వారికి చిరాయు రారోగ్యాలు శ్రీమన్నారాయణుడు అనుగ్రహించాలని వేడుకుంటున్నాను.

# ఆటవెలది లాస్యమాడుగాత!

- భాస్కర

"లాస్యమాడు గాత లయ తప్పకుండగా
తెలుగునోట-ఆటవెలది-ఇంక,
మెరయుగాత-భావసరణి విద్యుల్లతల్
పలుకుబడుల అలలు పులకరింప."

నారాముడన్నయ్యకు,
నమస్కారములు

ఒదగటానికీ, ఎదగటానికీ మధ్య జరుగుతున్న నిరంతర ఘర్షణలో దప్పిగొన్న హృదయానికి ఒక చలివేంద్ర ప్రత్యక్షమయినట్లు,

వ్యాపార వ్యాపకాలతో, చీకాకుల చిట్టడివిలో మార్గం మరచిన

భావానికి ఒక జ్ఞానదీపం దొరికినట్లు,

నిద్ర మరచి, అనుభవముద్రల్లో అడుగులేస్తూ, మధురస్వప్నం కోసం మండుటెండల్లో తిరుగుతూ అలసిపోయిన బాటసారిని ఒక శీతల తరుచ్ఛాయ పరిష్వంగించినట్లు-

నీవు ప్రేమగా పంపిన 'ఆలోచనము'

మనిద్దరం చాలాసార్లు ముచ్చటించుకున్నాం- తెలుగు పద్యం మనకు వరప్రసాదం. కవిగా, నీ పాటవాన్ని తెలపటానికి చాలా పుస్తకాలున్నాయి. ఒక కవితా ప్రభాన, ఒక తారా తోరణం, ఒక విక్రమోర్వశీయం, ఓ జ్యోత్స్నాభిసారిక, ఒక గోదావరి ఇలా ఎన్నో.. పండితుడిగా చెప్పటానికి ఒక భారత విమర్శ, ఒక పద్య శిల్పం ఇలా..

నీ మానవతా ధృక్పధాన్నీ, మహనీయతనూ 'అక్షరం' చేసింది 'ఆలోచనం' ఈ ఉత్తరంలో ప్రతి అక్షరమూ నీ ప్రతిభావ్యుత్పత్తులకు శిరసువంచి పాదాభివందనం చేస్తుంది. నీ తమ్ముడి హృదయం అభినందనలందుకొమ్మంటుంది.

'కంజమందు కవిత కింజల్క సదృశమ్ము
జీవితము మరో సరోవరమ్ము
సౌరభాన్వితమ్ము, స్వర్ణ కల్హారమ్ము
వేయి దళములగును విద్యలెల్ల'

వదినమ్మను గురించి ('నా భార్య' 253 పేజీ)

పసిడి పసితనపు ఛాయల్లోంచి నడుస్తూనే - పరమార్థయోగంతో ముగిసిన పద్యాలు నీ ప్రణవతకు నిదర్శనాలు - నీ పారదర్శకత్వానికి ప్రతీకలు. మీ అన్యోన్య దాంపత్య జీవితానికి ప్రతిబింబాలు.

వదినమ్మకు నా నమస్కారములు,

కొన్ని అదృష్టాలతో పాటు ప్రతి మనిషి జీవితంలోనూ కొన్ని కొరతలు కూడా ఉంటాయనుకుంటాను. మాలో మహనీయులయిన ఇరువురు నీవూ, జగ్గయ్య బాబయ్య - మీరిద్దరూ ఉపాధ్యాయులుగా ఉన్నప్పుడు విద్యార్థిని కాకపోవటం నాకొక కొరత(వింటున్నావా సంపత్తన్నయ్యా, భగవంతుడు ఒక్కోసారి కొందర్ని లేటుగా పుట్టిస్తా దేమో?) ఎంత బ్రతిమిలాడినా, కొన్ని సార్లు పోట్లాడినా కూడా బాబయ్య రాసిన గొప్ప పద్యాలు (శిల్పి, జీర్ణహంపి వగైరా) ప్రచురించడు రాముడన్నయ్య చెపితే చేస్తాడేమో-

కవులకంటె తుహిన కర్పూర నిభకీర్తి
తెచ్చిరెవరు నీకు తెలుగు తల్లి
సాహితీ తరంగ సంగీత రసధుని
దేశ భాషలందు తెలుగు లెస్స

అంతటి మోకాళ్ళ నొప్పులతో నీవు శ్రమ తీసుకుని అనురాగంతో 'ఆలోచనము' పంపావు. పది కాలాల పాటు ప్రజలు పదిలపరచుకునే పద్యాల్ని నడపావు.

నీ కలం నుండి మరొక మహత్తర కావ్యం రావాలని, నీకు నిండు నూరేళ్ళూ ఆయురారోగ్యాలు ప్రసాదించాలనీ వాగ్దేవిని కోరుతూ, ప్రార్థిస్తూ..

ఓం శాంతి ! పర్యావరణ పరిరక్షణయే - మన సంరక్షణ !! ధరణీ రక్షతి రక్షితః !!!

**GODAVARI PRADUSHANA PARIHARANA PARYAVARANA PARIRAKSHANA GAVAKSHAMU**

గోదావరి ప్రదూషణ పరిహారణ

A STREAM OF **GPPPPG** RAMAGUNDAM Regn. No. 3382/2K

పర్యావరణ పరిరక్షణ గవాక్షము

**A FORUM FOR POLLUTION CONTROL AND ENVIRONMENTAL PROTECTION**

**AWARENESS PARK OF ENVIRONMENT (APE)**

Room No. 9, Singareni Ramalaya Shopping Complex, Opp: Area Hospital, Godavarikhani - 505 209, Dist. Karimnagar - A.P., India.

☎ : 08728-42666(APE-GDK), 040-3816492 (ACE-HYD), 040-08729-59044 (RES-MNT)

పూజ్యులు **శ్రీ నండూరి రామకృష్ణమాచార్యుల వారి** అశీతి (ఎనభయ్యవ జన్మదినోత్సవం) తేది **29-04-2001** సు సందర్భంగా మానవ సమాజం గురించే కాక చెట్లు, పుట్టలు, గుట్టలు, గాలి, నీరు మొదలైన పర్యావరణ భాగస్వాముల పట్ల స్పందించి, స్ఫూర్తినొందించే అనేక కవితా ఖండికలను వెలువరించి నందుకు వారు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సమాజ సేవా రంగంలో ముందుకు సాగి పోవాలని ఆకాంక్షిస్తూ అభినందిస్తున్నాము.

పర్యావరణ పరివారం పక్షాన
గీట్ల జనార్ధన రెడ్డి
అధ్యక్షుడు

దండకారణ్య కారుణ్య గోదావరీ మాతను కాలుష్యాల నుంచి కాపాడుకుందాం !

---

**ఆధునిక ఆంధ్రసాహితీ లహరికి**

**డా॥ నండూరి రామకృష్ణమాచార్య, ఒక రమ్యోదయం !**

# వారి అశీతి సందర్భంగా ఇదే నా ఆనంద హేల !

సభా సమ్రాట్

**శ్రీ కె.వి. భాస్కరరావు**

హైదరాబాదు

10-04-2001

# శిష్య సందేశం

శుభంభూయాత్
**గానుగపెంట హనుమంతరావు**

**క**విలోక పూజ్యులు, గురువరేణ్యులు డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్యుల వారికి అశీతి జన్మదినోత్సవములు జరుగుతున్నాయని తెలిసి మహదానంద భరితుడనయ్యాను. వైదుష్యానికి మహాభాష్యంగా భాసిల్లు చున్న నండూరి వారు ఒక సాహితీ విరాట్ స్వరూపం. వారి సాహితీ జీవితంలో శిష్యునిగా నేను ప్రవేశించడం నా పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నాను.

డా॥ రామకృష్ణమాచార్య గురుదేవులు తెలుగు వెలుగుకు ఒక ప్రతీక. సాహితీ తపస్సు ఆయన జీవితం. వారి కవిత్వం పరిణామ రమణీయం. ఆయనకు శిష్యులు–ప్రశిష్యులు కోకొల్లలు. నిత్య చైతన్య దీప్తియైన ఆయన కవిత్వానికి ఆంధ్రదేశం నీరాజనాలు పడుతుంది. సరోవర రమణీయ గంభీరమైన ఆయన కవిత్వంలో చిక్కని చక్కని పలుకులు పొదగబడి వుంటాయి. నిత్య విద్యార్థి, నిరంతర అధ్యయన శీలియైన నండూరి రామకృష్ణమాచార్య ఆధునిక సాహితీ ప్రపంచ వినీలాకాశంలో ధ్రువతారగా వెలుగొందుచున్నారు. కవిత్రయం వారిలో ఆవహించి యున్నారు. ప్రజలలో సాహితీ చైతన్యానికి నిరంతర సాధన చేస్తు, పద్యానికి పట్టాభిషేకం చేస్తున్న సుకవి దిగ్గజం నండూరి వారు. ఎన్నెన్నో సాహితీ సమరములందు ఆరితేరిన వృద్ధ సాహితీ మూర్తి. నండూరి పద్యాలు మాలాంటి వారికెందరికో కంఠస్థం. ఆయన కవిత్వం జనాదరణ పొంది వేలాది మంది పాఠకుల మన్ననలను అందుకొంది.

ఆయన సహస్ర చంద్ర దర్శనం చేయాలని, ఇంకా ఎన్నో బృహత్కావ్యాలు వారి కలం నుంచి జాలువారాలని ఆకాంక్షిస్తున్నాను.

---

# అభివందనం

**– డా॥ జంధ్యాల జయకృష్ణ బాపూజీ**

**మా** జనకులు కరుణశ్రీ గారికి, రామకృష్ణమాచార్యులు గారికి ఉన్న సంబంధం కవికీ, సహృదయుడికీ ఉన్న సంబంధం, కవిత్వానికి, విమర్శకీ ఉన్న సంబంధం, పరిమళానికీ మలయ మారుతానికీ ఉన్న సంబంధం

"ప్రఫుల్ల సౌగంధికం" అన్న పేరుతో ఉదయశ్రీ కావ్యానికి, "సంగీతి" అన్న పేరుతో కరుణశ్రీ కావ్యానికి ఆచార్యుల వారు వ్రాసిన పీఠికలు వెలలేని తులలేని ముత్యాల పలుకుల పేటికలు. "పీఠికా చక్రవర్తి"గా నాన్నగారి స్నేహ పరిష్వంగాన్ని అందుకున్న సాహిత్య సత్యవ్రతులు ఆయన. వారిద్దరి అర్ధ శతాబ్దపు మైత్రీ మాధుర్యం రమణీయం–స్మరణీయం.

కవిగా, పండితుడుగా, పరిశోధకుడుగా, భావకుడుగా, అధ్యాపకుడుగా, శాఖాధిపతిగా, కళాశాలా ప్రాచార్యుడుగా, అధికార భాషా సంఘాధ్యక్షుడుగా ఆయన ప్రకటించిన శేముషీ వైభవం బహుధా శ్లాఘనీయం. ఆయనకు పదవి అలంకారం కాదు. పదవికే ఆయన అలంకారం. అటువంటి ఆచార్యవర్యుల అశీతి వర్ష హర్షోత్కర్షపు శుభ తరుణంలో వారికి నా అభివందనం– అభినందనం.

చూచిన చూపుతో సునిశితమ్ముగనుండు
సాహిత్య భావాలు సందడింప
పలికిన పలుకులో పరమోన్నతములైన
పాండితీ ప్రతిభలే పరిమళింప
నవ్విన నవ్వులో నవ మార్గమును దెల్పు
ఆదర్శ సూత్రాలు అలలు సాగ
చేసిన చేతలో క్షేమదాయకమైన
చెలుముల కలుములే చెంగలింప
"ప్రగతి గీతా"ను వచియించు పరిణతుండు
పాపయార్యున కిష్టుడౌ ప్రాణసఖుడు
ఎనుబదేడులు నిండిన ఋషిసముండు
రామకృష్ణమాచార్యుండు రమ్యగుణుడు

శ్రీ ఆచార్యుల వారూ
అందుకోండి అభివందనాలు
మీరు గుంటూరుకు వ్రాసిన లేఖ చేరింది.

చిరంజీవి వెంకటరమణకు నల్గొండ జిల్లా చలకుర్తిలోని నవోదయ విద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేట్ టీచరుగా ఉద్యోగం ఇస్తూ ఆర్డరు పంపించారు. రేపు వెళ్ళి జాయిన్ అవుతాడు. ఈ విషయం మా అందరికీ ఎంతో సంతోషం కలిగించింది. ఇదంతా మీ ఆశీర్వాదఫలం.

మీ వాడు
కరుణశ్రీ

**అమృత హృదయులు ఆత్మీయులు**
ప్రగతి గీతా ప్రవక్తలు

శ్రీ నండూరి రామకృష్ణమాచార్య మహోదయులకు మీ మిత్రుడు కరుణశ్రీ అనేక నమస్కారాలు చేసి చేసికొను విన్నపము. ఇక్కడ మేము అందరం క్షేమం. చి॥ రమణ చలకుర్తి నవోదయలో చేరి పనిచేస్తున్నాడు. బాపూజీ దంపతులు విజయశ్రీ దంపతులు చిరంజీవులు అందరు కుశలము. అక్కడ మీరు అందరూ క్షేమమని భావిస్తాను.

ఆచార్యుల వారూ ! ఇప్పటికి "కరుణశ్రీ" సంపూర్ణ కావ్యంగా వెలువడింది. ఇదంతా ఏడుకొండల వాని అనుగ్రహమూ మీ శుభాశంసనమూ,

**మీ పీఠిక లేనిదే 'కరుణశ్రీ'కి సమగ్రత రాదనే సంగతి నాకూ తెలుసు, మీకూ తెలుసు, లోకానికీ తెలుసు.**

అవిరామంగా మిమ్మల్ని అభ్యర్థిస్తూనే ఉన్నాను. ఇదిగో 'అదిగో' అని మీరు చెబుతూనే వున్నారు. అచ్చు మొదలు పెట్టండి అందిస్తామన్నారు. ఇక మీదే ఆలస్యం. వారం రోజుల్లో మీరు పీఠిక పంపకపోతే ప్రెస్సు వాళ్ళు ఎంత పేచీ పెడతారో మీకు తెలియనిది కాదు. వాళ్ళను ఆపటం చాలా కష్టం.

"పునరాహ్వానం" కాక 42 శీర్షికలతో 512 పద్యాలతో కావ్యం పూర్తయింది. ఇప్పటికే 140 పుటలు అయింది. ఇంకా పీఠిక వగైరాలు అన్ని కలిసి 24 పుటలకు తక్కువ కావు, కనుక మీరు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వారం రోజులలో పంపండి, తప్పనిసరి. ఇది **కరుణశ్రీ విన్నపము, విజ్ఞప్తి, అభ్యర్థన.**

ఆరోగ్యం యధాపూర్వకంగానే ఉన్నది. నిత్యమూ మందులు సేవిస్తూనే ఉన్నాను. శ్రీ కొండమాచార్యులు వారు ప్రతి ఉత్తరంలో మీమాట వ్రాస్తూ ఉంటారు. మీరంటే ఆయనకు ఎనలేని గౌరవం. ఆత్మీయత. మరల ఎప్పుడో మీటింగుకు రమ్మని లేఖ వస్తుంది. వెళ్లిరావాలి, అప్పుడు రోజంతా మీ ముచ్చట్లు చెప్పుకుంటాము.

ప్రస్తుతం మీరు ఏం చేస్తున్నారు ? ఏం వ్రాస్తున్నారు ?

సౌభాగ్యవతి పున్నెం - పుటిల్లాలు మీ శ్రీమతి సుభద్రమ్మ గారికి శుభాకాంక్షలు అందించండి. చిరంజీవులందరికి శుభాశీస్సులు.

మీరు దయతో "ప్రఫుల్ల సౌగంధికం" వెంటనే అందించండి. సంగ్రహంగానైనా సరే. వెంటనే పంపండి. బాపూజీ వేంకటరమణలు మీకు నమస్కారాలు చెబుతున్నారు. ఈ రోజే 'కరుణశ్రీ' చదవటం ప్రారంభించండి.

మీ వాడు
కరుణశ్రీ

## ఆచార్యులు నరాకృ ఆచార్యజీ

నమస్కారం, మిమ్ము చూసి ఎంతో కాలం అయింది. మీ రచనలు చదివి కూడ అంతే, అయినా, జ్ఞాపకం అనే మానస సత్తా స్థలాన్ని కాలాన్ని లెక్కచేయదు. జ్ఞాపకానికి సంబంధించిన విషయాలు సుదూర భూతానికి చెందినా వాటిని సదావర్తమానంలోనే మేల్కొల్పి ఉంచుతుంది జ్ఞాపకం అనే మహాశక్తి !

సరే, మీరు ప్రేమతో పంపిన మీ "కవితా ప్రభాస" అందుకొని చదివి ఆనందించాను. పంపినందుకు ధన్యవాదాలు, అటువంటి రసరచన చేసినందుకు అభినందనలు, వాటిని చదువుతున్నంత సేపు మాత్రమే కాక చదవటం ముగించిన తరువాత కూడా అవి చెవిలో మ్రోగుతూనే వున్నాయి. చేతనలో రసస్పందనను కలిగిస్తూనే ఉన్నాయి.

నేను కవులను గురించి ఇంగ్లీషులో చెప్పేటప్పుడు సాధారణంగా అంటుంటాను "The poet is not a poet at all unless he is a verse maker, but he is not above the average poet unless more than a verse maker" అని మీరూ నిపుణ Versifier సందేహం లేదు, కాని మీ కవిత Versification తో మాత్రమే సీమితమై ఆగనందున మీది మాటలను దాటిన కవిత్వమయ కవిత అయింది. కొందరి కవితలు చెవిని మాత్రమే ఆనందపరుస్తాయి కాని మానసోల్లాసాన్ని అంతగా కలిగించవు. ఇంకొందరివి రెండో పనిని చేస్తాయి కాని మొదటిదాన్ని చేయలేవు. మరి మీవి రెంటినీ నెరవేరుస్తాయి దక్షతతో. కనుకనే మీ "కవితా ప్రభాస" ఆనంద దీపమై భాసిస్తుంది. హితబోధ కాంతిగా ప్రభాసిస్తుంది.

మీ కవిత విషయంలో ఎందుకోసం కవిత అనే ప్రశ్నయేలేదు. కవిత కోసం కవిత, జీవితం కోసం కవి, సామాజిక శ్రేయం కోసం కవిత, ఇంకెన్నిటి శ్రేయాల, ప్రేయాల కోసమో కవిత, కవితకు సీమలు లేవు. ఇది అసీమం. ఈ సత్యం మీ కవితల్లో యత్ర తత్ర సర్వత్ర ప్రత్యక్షమవుతుందనేది అతిశయోక్తి కాదు, పూర్తిగా స్వభావోక్తి.

మనం తెలుగు అకాడమీలో కలుసుకున్న తరువాత హైదరాబాద్ మరొకసారి మాత్రమే వచ్చాను, ఒక్కరోజు మాత్రమే ఉన్నాను. ఇప్పుడు ఏమి చేస్తున్నానని అడుగుతున్నారా ? ఏమి చేస్తున్నానంటే మీకే ఉత్తరం వ్రాస్తున్నాను, ఉంటాను మరి.

మీ
సంజీవదేవ్

## సందేశము

ఆచార్య నందూరి రామకృష్ణమాచార్య గారి ఎనుబదవ జన్మదిన మహోత్సవ సందర్భములో వారికి నా హార్దిక అభినందనలు తెలుపుతున్నాను. వారు వయసున పెద్దవారు, కాని కవితా కుతూహలములో ఇంకను తమ "ఆటవెలది"ని వెంటాడుతూనే వున్నారు. "ఆటవెలదికి' సారస్వత రంగంలో ఉన్న స్థానం నిరూపించిన కవులలో వీరొక ఆధునిక ప్రముఖులు. ఆంధ్ర కవితా సదస్సుకు వీరు అధ్యక్షులుగా ఉండటం తెలుగులో పద్యం యొక్క పునరుద్ధరణకు దోహద ప్రాయమని భావిస్తున్నారు. బహుముఖానుభవజ్ఞులైన శ్రీ రామకృష్ణమాచార్యులకు సకల శుభములు భగవంతుడు కూర్చుగాక అని ప్రార్థిస్తున్నాను.

– వేమూరి వెంకట రామనాథం
హైదరాబాదు

## శతమానం భవతి

అధ్యాపకులు–ఆచార్యులు
ప్రాచార్యులు–అధికార భాషా సంఘాధ్యక్షులు
కవి–మహాకవి
నాటకకర్త–మహానాటక కర్త
శోధకుడు–పరిశోధకుడు
వ్యాసకర్త–ఉద్గ్రంధకర్త
వక్త–అధివక్త
మనిషి–మనీషి
సహృదయుడు–సహృదయ సత్తముడు
ప్రేమమూర్తి–విశ్వప్రేమ కీర్తి
పద్య కవితా సదస్యుడు–కవితా పట్టాభిషిక్తుడు
నిత్య యువకుడు–అనీతి తరుణుడు

ఇలా ఇన్ని ద్వంద్వాల మధ్య నిర్ద్వంద్వ ప్రగతి సాధిస్తూ మూర్తి చిన్నదైనా మిన్నంచిన కీర్తితో ఎదుగుతున్న మా నందూరి ఆచార్యుల వారి పక్షాన అలమేలుమంగా హృదయాంత రంగుడైన ఏడు కొండల వాణ్ణి ఆశేషాంధ్ర సాహిత్యలోకం పక్షాన అర్థిస్తున్నాను.

స్వామీ మా అయ్యంగారికి ఇతోధిక నిరంతర సాహిత్య సేవా ప్రవణతకు గాను ఇంకో రెండు దశాబ్దాలు ఆయురారోగ్యైశ్వర్యాలతో కటాక్షించి శతోత్సవ సంచికకి ఇంకా పెద్ద సందేశం, ప్రేమ సందేశం పంపే అవకాశం ఈ దాసుడికి కలిగించు – అని

భువిమానవులూ దివిదేవతలూ తథాస్తు అన్నారు.

– డా॥ ధారా రామనాథశాస్త్రి

# డా॥ నండూరి రామకృష్ణమాచార్య కవిత్వం-నా అనుభూతి

- అయ్యగారి వెంకట్రామయ్య

"రవిగాననిచో కవిగాంచు కదా" అన్నది లోక ప్రసిద్ధమైన నానుడి. అది రామకృష్ణమాచార్య గారి పట్ల పూర్తిగా అన్వయిస్తుంది. వివిధ సభా కార్యక్రమాలలో ఆయన పద్యాలలోని భావ సంపదను నేను తెలియజేసి నపుడు కలిగిన స్పందనను అక్షర రూపముగా మీ ముందు ఉంచుచున్నాను.

జీవిత వ్యవహారంలోని సర్వ సందర్భములకు భాషను విడదీసి పద్యరచన చేయడం సాధారణమైన విషయం కాదు. ఇంద్రియ ప్రీతి, ప్రకృతిరక్తి, దైవభక్తి మొదలైన హృదయ స్పందనతో కూడిన సమాజంలోని రాగద్వేషాలు, అధికార వాంఛ, సన్మానకాంక్ష, గుర్తించ గలిగిన కవి చేసే నీతి ప్రబోధము కలిగిన రామకృష్ణమాచార్యుల గారి కవిత్వంలో పెనవేసుకొని పోయిన నా హృదయాన్ని ఈ చిన్ని వ్యాసంలో చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

తూర్పు గోదావరి జిల్లా కోటనందూరు గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న నేను వృత్తి రీత్యా సైన్సు ఉపాధ్యాయుడను. అయితే నాకు కవిత్వం అంటే ఆసక్తి ఎక్కువ. పెద్దన గారి మాలికను, మా తాతగారు కీ॥శే॥ పులగుర్తి వెంకటరామారావు గారి మాలికలను సభలలో చదివి నా కవితాభిమానమునకు పలువురిలో గుర్తింపు తెచ్చుకున్నాను. ఆ సమయంలోనే రామకృష్ణమాచార్యుల గారిని అనకాపల్లి పద్య కవితా సదస్సులో చూడడం జరిగింది. ఆయన రచించిన మాలికతో పాటు, ఆయన కవిత్వంలోని నీతి సౌరభాన్ని వివిధ సందర్భాలలో నేను ఎన్నో మార్లు సభలలో చదివి వినిపించాను. పద్యాలనే ఆయన కవిత్వపు అద్దాలు సమాజం ఎలా ప్రతిబింబిస్తుందో నండూరి వారి పద్యాలను వివిధ సభలలో నేను ఉపయోగించుకున్న విధానమును మీ ముందు ఉంచుతాను. బొటన వ్రేలు లేని ఏకలవ్యుడిలా నండూరి వారి పద్య సరళిని నేను పుణికి పుచ్చుకొని ఆ కవితా వెన్నెలలో స్నానమాడించగలనని మాత్రం నిశ్చయముగా చెప్పగలను.

ఉపాధ్యాయుడిగా నాకున్న గౌరవ ప్రాభవాలు, కవితాశక్తి నన్ను వివిధ సభలలో ఉపన్యాసకుడిగా నిలబడడానికి అవకాశం ఇచ్చాయి. ఆ సమయంలో నా ఉపన్యాసమునకు సందర్భోచితంగా నండూరి వారి పద్యాలను నేను ఉపయోగించుకున్న తీరుకు పలువురిచేత మెప్పును పొందాను. అయితే ఆ మహాకవి పద్యాలలోని భావలహరి నా ఉపన్యాసములలో సాగిన వైనం మీ ముందు ఉంచగల అదృష్టం, నండూరి వారికి కృతజ్ఞతలు చెప్పు కోవడం అవుతుందని నేను భావిస్తున్నాను.

ఒక పర్యాయం పోలీస్ శాఖవారి ఆధ్వర్యంలో మైత్రీ సంఘం వారు ప్రజలతో సత్సంబంధాల కోసం ఒక సభావేదిక నిర్వహించారు. ఆ సభలో నేను "పోలీసులు ఒకళ్ళే దౌర్జన్యాన్ని అణచలేరు, అవివేకి రాయిని నీటిలోకి విసురుతాడు. అది నీటి అడుగునకు చేరుతుంది. ఆ రాయిని బయటకు ఎవరు తీస్తారు ? అని ప్రశ్నించే రాయిని విసరనీయకుండా చేసి ఉన్మాదిని పట్టుకొనే విషయంలో ప్రజలు కూడా సహకరించాలని చెబుతూ నండూరి వారి పద్యాన్ని ఉదహరించినపుడు జనం ఆ భావనకు స్పందించిన తీరు మాటలలో చెప్పలేను.

"ఎవడు విసిరె చూడ అవివేకి ఒక రాయి
కదలి నీటిలోన కలిసిపోవ
వేయి మంది గొప్ప విద్వాంసులును చేరి
వెలికి తీయగలరె ? వెదకి దాని ?"

అలాగే తుని శాఖా జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వాటి గొప్పతనాన్ని గురించి చెప్పిన నండూరి వారి పద్యాలు ఎవరికైనా ఆమోద యోగ్యమవుతాయి.

"యుగ యుగాంతరాల ఉత్తమ జ్ఞానమ్ము
మనిషి మరచిపోని అనుభవమ్ము
తరతరాల ప్రజలు దాచిపెట్టినదెల్ల
గ్రంథ నిలయమందు కాననగును"

కలిసి రైళ్ళలోన, కలసి పార్కులలోన
నరులు మసలవచ్చు మరచిపోయి
కలిసి ఉన్న యెడల గ్రంథాలయాలలో
కలుగు మరువలేని గాఢమైత్రి

మరియు

ప్రజలకేది నేడు ? బడియేది ? గుడి యేది ?
వేయునట్టిదేది ? వెలుగుబాట !
కట్టదగును నేడు గ్రంథాలయమ్ములే
పట్టణమ్ములందు, పల్లెలందు" అని ఆ పద్యాలు చదివి నా ఉపన్యాసం ముగించగానే అప్పటి శాసన సభా స్పీకరు, ప్రస్తుత ఆర్థిక శాఖా మంత్రి గౌ॥ శ్రీ యనమల రామకృష్ణుడు గారు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ సత్యనారాయణ రాజు గారు స్పందించి తుని గ్రంథాలయమునకు శాశ్వత భవన నిర్మాణము నిమిత్తం నిధులు మంజూరు చేశారు. అది నందూరి వారి పద్యాలలోని స్ఫూర్తిగాక మరేమి ?

నేను వృత్తి రీత్యా ఉపాధ్యాయుడను. ఈనాటి నా శిష్యులెందరో ఇంజనీర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు ఇలా ఎన్నో ఉన్నతమైన స్థానాల్లో వున్నారు. నాకు గర్వకారణమైన ఉపాధ్యాయవృత్తిని గూర్చి నందూరి వారు చెప్పిన పద్యము ఉదాహరిస్తాను. అది

"చెక్కవచ్చు సొగసు శిల్పి వరేణ్యుండు
పాలరాతిపైన పసిడిపైన
మనిషి మెదడు మీద మన ఉపాధ్యాయుండు
విలువ కట్టలేని విద్య చెక్కు" అని ఉపాధ్యాయుని ఒక గొప్ప శిల్పిగా వర్ణించి మరల ఈ విధంగా చెప్పాను.

పాలుపెరుగుగా మారుటకు కావలసినది చిన్న మజ్జిగ చుక్క మాత్రమే. అందుచేతనే ఉపాధ్యాయుడు "తోడుచుక్క" అనే మనోహర భావాన్ని నందూరి వారు పద్యంలో చెప్పారు.

"కాగి కాగి పాలు గడ్డ మీగడ కట్టు।
పిదప మారి పోయి పెరుగు అగును
చదివి చదివి పడయు జ్ఞానంబు విద్యార్థి
గురువు "తోడుచుక్క" పెరుగునందు.

నేను ఉపాధ్యాయుడిగా గర్వ కారణమైన శిష్యులను తయారు చేయగలిగినా నందూరి వారు అన్నట్లు

బోధ చేయుగురుడు పొగగొట్టమా ? కాదు
సుత్తి కాదు వాడి కత్తికాదు
రాపిడులకు వెలుగు రవ్వలీనెడు రాయి
జ్ఞాన బీజములకు వాన జల్లు.

ఈ గురుశిష్యుల బంధము మరువరానిది అవుతుంది. అయినా నాకింకా ఏదో అసంతృప్తి నా జీవితకాలంలో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన విద్యార్థులను తయారు చేయాలన్న నా ఆశకు జీవం పోసింది ఈ క్రింది పద్యము.

"బండ రాయినగుచు పడి ఉన్న నను తీసి
శిల్పదేవ నీవు చెక్కినావు
నాడు శిలను-నీడు ఉలిపోటుచే నేడు
రమ్యమైన గొప్ప ప్రతిమనైతి" అలా శిష్యునిచే అనిపించుకొనే గురువు ఎంత ధన్యుడో కదా !

నందూరి వారి కవిత్వంలో హాస్యము ఉన్నది.

ఉదాహరణకు

"నేను తరచు మార్చినాను ఉద్యోగముల్ !
ఊర్లు, కార్లు, ఇళ్ళు, కళ్ళజోళ్ళ
మార్చినాడనన్ని మా శ్రీమతినితప్ప !
మధుర కవిత మీద మమత తప్ప"

మన ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి రూపకల్పన "జన్మభూమి" ఆ కార్యక్రమము నకు వివిధ గ్రామాలలో, గ్రామ సభలలో నేను నందూరి వారి పద్యాలు చదివి ప్రభుత్వ లక్ష్యాలను, పథకాలను వివరించే అవకాశం తీసుకున్నాను. జిల్లా స్థాయి వక్తృత్వపు పోటీలలోని, రాష్ట్రస్థాయిలోను నేను బహుమతులు పొందాను. ఆ నందూరి వారి పద్యాలు నేను ఉపయోగించు కున్న చోట్లు, వివరిస్తే ఒక పెద్ద గ్రంథం అవుతుంది. అందుచేత ఒక చిన్న పద్యముతో ఈ వ్యాసాన్ని ముగిస్తా.

శ్రమకు కలిగిన విలువను వర్ధిస్తూ స్వర్ణాంధ్రప్రదేశ్ ఆశించిన మన ముఖ్యమంత్రి రూపొందించిన ఈ "జన్మభూమి" కార్యక్రమంలో నందూరి వారి పద్యాలతో పాటు ప్రయాణం చేస్తూ అనితర సాధ్యమైన గుర్తింపును పొందగలనని ఆశిస్తున్నా.

"ఉజ్వలోజ్వలమగు ఊహగానము గాక
నాకలోకమేది ? నరకమేది ?
చేయగలడు విశ్వసృష్టికే ప్రతి సృష్టి
కష్టపడెడి పూజ్య కార్మికుండు"

"కృషితో నాస్తి దుర్భిక్షం" అన్నట్లు ఆ కవి కృషీవలుడు పండించిన "భావ" పంటను దేశమంతా పంచగల శిష్యుడిగా మారగలనని ఆశ ఉన్న నాకు నందూరి వారి ఆశీస్సులు పుష్కలంగా లభించగలవని కోరుకుంటున్నాను.

నందూరి వారికి "80"వ జన్మదినోత్సవ సందర్భంగా సకల శుభములు భగవంతుడు ఇవ్వాలని కోరుతున్నాను.

**అయ్యగారి వెంకట్రామయ్య**
ప్రధానోపాధ్యాయుడు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
కోటనందూరు, తూ॥గోదావరి జిల్లా-533 401.

# RAMA KRISHNAMACHARYA

RAMAKRISHNAMACHARYA, NANDURI (Telugu: b.1921) was born at Agaraharam Gopavaram of what is now called West Godawari district of Andhra Pradesh, in a family of freedom fighters. He took his Honours degree from Andhra University and Ph.D. from Mysore University. He was a disciple of Viswanatha Satyanarayana and Pingali Lakshmikantham the well known scholar poets. He joined the State Education Service in 1945 and served the Department in many capacities, he is an eminent teacher of Telugu language and literature. He served the Andhra and the Osmania Universities as the U.G.C. Professor (1976-1978). Ramakrishnamacharya is a versatile author and wrote poems, plays, dance drams and treatises on many topics, His thesis on Tikkana, the author of most of the cantos of the Telugu Mahabharata, has become a standard reference work and is considered as one of the best critical works on the Mahabharata. As part from these Telugu works, he has written The Mahabharata and The Gandhian Era in English. He has also written the ancient South Indian history.

In 1995, he received an award from the Telugu Bhasha Samithi for his book Kavitrayam (The poet TRIO Nannaya, Tikkana and Errana, the authors of Telugu Mahabharata).

Krishnamacharya's poems are collected in Tara Toranam, Pragati Geeta and Kavitra Prabhasa. These poems are modern in content and neo-classicist in form.

Krishnamacharya's full-length plays Dharmachakram, Chhatrapati, Sri Krishnadevarayalu and his Ten one-act plays which include Tyagaraju, Veerabhishekam, Brahmanayani Swagatam became very popular. He wrote three dance dramas Jyotsnabhisarika, Godavari and Sramayeva Jayate (Labour alone triumphs). Sramayeva Jayate is based on a theme borrowed from the Mahabharata, concentrating on the dignity of labour, equality and fraternity.

Krishnamacharya's Amarajeevulu is a biographical work consisting of the life sketches of the Buddha, Christ and the Mahatma. He published Kavyalokam, a book on Indian poetics.

# FROM RAMAKRISHNA MATH ON 02-06 - 1984

Dear Dr. Krishnamacharya Garu,

My hearty greetings and best wishes to you. Namaskaram Om Namo Narayanaya, Namom. I thank you very much for your book the Mahabharata which you kindly presented me on the Rama Navami Day at the Balaji Bhavan after my discourse, while taking leave of you and all.

I write this, just to convey my great joy and hearty congratulations for your wonderful book. I had read the book from beginning to end and I was thrilled with your diction; language and style of your English work. Once I started reading it, I could not lay it down, though we are strangers and not so acquainted with each other, I hasten to write this out of my admiration for this 'Good book'.

Your English is superb and your scintillating language with appropriate idioms and phrases makes me feel that here is a good feast. If anybody asks me, I will recommend it as a must. I am sure if this book crosses the seas and reaches English-knowing land of East and West, it will make a mark better than any novel or fiction and draw the attention of learned, both young and old who seek wisdom and spiritual message.

Yours is splendid work comprising the whole Mahabharata without sacrificing the essence of the epic on the whole. Hence, this congratulatory letter from a stranger like me to you.

With hearty congratulations and best wishes once again.

Yours in the Lord,

Sd/-

(Swami Sriranganandá)

# SEERNAMEKHALA IN ENGLISH

Translated by Mr. Theodore

'Seernamekhala' is known to be a classic in Telugu literature. Dr. Krishnamacharya, as we all know, is its author. The poem has a limited circulation in the Telugu speaking people. In order to spread the message of greatness in friendship conveyed by the poem to non-Telugu speaking world, Mr. B. Theodore of Narsapur, West Godavari Dist., has rendered the poem in to English and Dr. Krishnamacharya published it in his book "Alochanamu". Mr. Theodore's translation is received with appreciation by one and all.

The author of the poem Dr. Krishnamacharya was so pleased with the translation done by Mr. Theodore that he honoured him on 30-1-2001 at Tadepalli Gudem with a shawl and new clothes in the meeting arranged to felicitate him as a prelude to his 80th birth day celebrations expected to take place on 29-4-2001. Dr. Krishnamacharya repaid the debt of gratitude to Mr. Theodore he woed him.

Mr. Theodore, a colossal of knowledge, an excellent translator from Telugu to English and English to Telugu has already earned the Titles "Anuvada Sudhakara" and "Vidya Bhaskara" He is also a "Best Teacher Awardee" of the State Government. He is a poet, both in English and Telugu. He is a Radio speaker. He wrote and published a book on phonetics long back. He is now compiling a dictionary on English Etymology. As an essayist, a poet and a critic, he is known to the world.

# Dr. Nanduri. V. Krishnamacharya - An Appreciation

by
Prof. V.L.S.Bhimasankaram, M.Sc., D.Sc.,FAEG.,FNA.
Formerly Professor & Head - Centre of Exploration Geophysics,
Dean - Faculty of Science, Osmania University, Hyderabad,
Chairman & Managing Director,
**AP State Mineral Development Corporation Limited**
Government of Andhra Pradesh.

## 1. Dr. Krishnamacharya as a poet:

Dr. Nanduri. V. Krishnamacharya is a versatile and veteran contemporary Telugu Literature. He is a live confluence of the old and the new, of tradition and innovation. He is poet of great eminence. Through his poetry, he has inspired many a budding Telugu Poet into fragrant blossoms.

An M.A. and Ph.D. in Telugu, he is not only a great Telugu and Sanskrit scholar, but he has equally mastered the English Language. This was amply demonstrated when as a young scholar, he stood first, competing with students of different disciplines in the B.A.(Hons) examination of the Andhra University and obtaining the coveted Sir George Stanley Prize in 1940. Later, he wrote the Maha Bharata in Telugu ( covering almost all the Upakyanas ) which is considered a monumental work, and helped many English speaking scholars in grasping not only the story but also the spirit of this ancient Indian Epic. That this book, The Maha Bharata, has become popular and is now being reprinted by the Tirumala Tirupathi Devastanam is a tribute to this scholarly work. His command on English helped him to master the western poetic thoughts and techniques, some of which are reflected in his Telugu Poetry.

When I, as a scientist by training and profession all my life, having visited, educated, and worked in several European, American and Australian countries, retired from service and chose to write 'Rasa Sruvu', a Prabandha Kavyam consisting of traditional Chandobaddha poetry with Alankaras, Bandha Kavitvam etc. had occasions to sit with him discussing the poetry I wrote, the inspiration provided to me by Sri Krishnamacharya, in writing further Prabandhas in Telugu, is a memory I cherish.

Sri Krishnamacharya successfully attempted all types of contemporary Telugu Vangmayam. For instance, he wrote many Lyrics, Dramas, Dance Ballets, Essays, Books in Prose and Poetry, Historical Accounts, Light Poetry and Poetry for the Scholars. Thus, he proved himself to be versatile and impressive, whatever be the media he chose to communicate his poetic ideas. Even after reaching the ripe age of eighty, he published three books of poetry in the recent two years.

**Contd..**

Sri Krishnamacharya has occupied many prestigious positions, first as a Lecturer and Head of the Department, then as the Principal for several Colleges and as the Chairman of Official Language Commission Govt of A.P. After his complete retirement from professional activities, he took upon himself the revival of prosody-bound traditional poetry with modern thoughts and the present day social problems. Recognising his contributions in this field, he has been duly elected as the President for the entire State of Andhra Pradesh Padya Kavita Sadassu. He is thus aptly called the Padya Kavita Pitamaha, The Grand Father of Telugu Poetry.

## 2. About the book *Aalochanam :*

This is a poetic work of more than 2,000 stanzas, written in traditional, but yet simple meter, called 'Aata Veladi', meaning the Dancing Maiden. In this book, Sri Krishnamacharya Chose more than 160 topics of contemporary relevence, touching upon ethics, values, religion, love, affection, humanity, service, education, progress, yoga, politics, governance, freedom, revolution, socialism etc. The greatness of this monumental work lies in the fact that he chose easily understandable words, ordinarily used by a common man. In a few days, the book has become popular as reflected by scores of people unknown to him coming to his house just to have a glimpse at him and if possible, to converse with him. In several of the Felicitation Meetings that followed the publication of this book, several people from the audience would come on to the dais and recite the poems of their choice from this book. That the book became a Peoples' Book is a tribute to the author.

Many of the traditional poets, as also the modern ones who choose to express their thoughts in Vachana, Geya etc styles, those who write poetry for the downtrodden, the minorities and women, and those who express their revolutionary ideas through the medium known as Vipalva Kavitvam, have conveyed their appreciation, either in person or in writing to Sri Krishnamacharya for his book - Aalochanam Journals and magazines of Telugu literature have published glorious reviews on this book. Verily, the book made the thinkers to buckle their belts and to 'think', for Aalochanam literally means 'thought'

## SRI. N.V.R.K.ACHARYA - HIS TELEOLOGY AND WORLD VIEW

(Dr.P.Raghurami Reddy-Professor of Psychiatry.-Retd..Principal, Osmania Medical College, Hyd)

Acharya's many and distinguished writings are broadly speaking about human nature and world view presented as "world of thought" - in "Alochanamu" and scientific aspects religions.

I sum it up as "Humane realisation" and "Human actualization ". I cannot venture to exhaustively deal with Acharya's findings and expositions, even if I can. I wish readers can look at what I was permitted to write in the "foreward" to his great book "alochanamu"

What I propose is to examine some highlights and their relevance. This is naturally from what I perceive with my interest in Human behaviour & psychotherapy.. His ideas are in tune with Mahatma Gandhi's ideas of " Self realisation" and "Truth as God". Approach of Realisation of Truth is more fruitful meaningful and relevant than concepts of God,,, which vary a lot with different sects and religions and, worse, with different interpretations thereof. As a thinker said "Why praise of God, because whatever you say of God is not true?." The same is reflected in Sakhya philosophy's "Neti-Neti"

More than his teachings his approach is appreciable and helpful. He has a unique open mindedness. He has nothing to hide or side

"What he seeks is not obedience
But a sensitive serious audience".

He does not care for mechanical obedience. Like, Orina Fallaci he feels that in certain contexts we need "splendid virtue called Disobedience" To him Hierarchy, Authority & Tradition (HAT) are an anathema, preventing clear perception & are major evils impeding human liberation. In his simplicity there is deep subtlity. He proposes words of wisdom filtered through, and evolved out of, lifelong experiences, observations and deligent inferences. He has a distinct "nonpersonal" outlook to human issues as universal matters, hence his objectivity. He admits himself to Skepticism regarding his propositions. This is essential to a scientific approach to any human issue. This was emphasised by the Nobel laureate Amrtya Sen, also while inaugurating 2001 Indian Science Congress.

"Acharya"s literature in every sector
Reflects his sublime character,
To the institution of spirituality a rector"

Meeting him on many occasions the impression, I got is he has "no rejection, no rejection". He lacks the capacity to blame others or to invite self-pity in adversities. He offers many wits of philosophical clarifications for healthy satisfying living; paving a way for a harmonious living.

"For life's many queer contradictions,
Acharya provides answers without deflections,
His way shows how they can be dissolved,
How, in insights, conflicts are resolved"

**Contd.**

His poems/insights help "inward self-demolition of the falsehood" which is present in the self of almost all individuals". This is a result of the social conditioning during childhood, which is responsible for the illusory individuality & the divisions among beings. This is what is to be transcended through understanding & self realisation.

Like Albert Einstein Acharya rejects two stages of conception of God. (1) Religion of fear-- & "God fearing" (2) God of Providence-who protects, disposes, rewards & punishes" etc. also, the anthropomorphic character of God. He is more with Einstein's III stage. -"Cosmic Religious Feeling" He is with Gandhi & Einstein, in the perception of the universe as a "single significant whole". He can be classified with the rare "heretics of every age" Democritus, Frames of Assissi & Spinose etc. who had the capacity for "inward rebellion" against the prevailing, system's motivated suppression of facts and truths. HE seems to have "the eyes of philosophical police" (to use the words of Einstein), in promoting clarity and so decisiveness.

Acharya's ideas borne out of pristine intelligence,
Are pregnant with distinct spiritual sense,
Offering vivid philosophical guidance,
Ensuring compassionate clear conscience"
Acharya's Alochanam" reflect certain creative intelligent vision; insightful Brainstorms & harmonising Heart balms.
I believe- "Acharya"s fight is against phycholcer corruption'
Commitment is for preventing social disruption;
For understanding to impede divisive individuality
And for resolving individuality in to human universality"
He has the literary art for apt and ------descriptions. His definitions of the into ------ giants, Swami Vivekananda, Jiddu Krishnamurti is "of Vivekananda is a flower, Krishnamurthy is fragrance" what he pereceives is that, if Vivekananda has given form & Colours to spirituality, J.K. has provided spiritual means, meaning to living, sans metaphar mentaphysic.
I propose a literary formula cum equation

$$\text{Dr. NVR Krishnamacharya} = \frac{\text{Vivekananda + J. Krishnamurti}}{2}$$

Few would believe, unless they know him personally, the profound knowledge he has in various and diverse fileds viz, Telugu & English literature, Mathematics, Astronomy, Astrology, History Philosophy, Spirituality and Religions (Hinduism and particularly Buddhism). It is probably for this reason he could draw from their essence and bring out wholeness and human harmony what I would call as " NVRK Acharya Teleology.

One can only hope and anticipate that Acharya will be blessed with a long more time and robust health at his disposal, so that he can write much more than he has written so far...

**- Dr. P. RAGHU RAMI REDDY**

Brihat Dwisahasravadhani - Brahmasri
*Dr. M. Nagaphani Sarma*
M.A.,Ph.D.
CHAIRMAN

Official Language Commission
Sampreethi ('L' Block) Building,
Secretariat, Hyderabad.

© Office : 3452339
3453207
Residence : 7567726

I have great pleasure to forward my proposal for the award to **Dr. NANDURI V. Ramakrishnama Charya** the poet of poets. (Kaveenam Kavihi)

He is a confluence- Live Triveni of Sanskrit, English and Telugu Literatures. With over half-a-century of rich experience in several capacities in the literary field, apart from authoring scores of valuable Books in the above three languages, he has the credit of inspiring and making several persono as poets and scholars.

He is a thiknker, par-excellence belonging to the International Galaxy of poets.

I feel that the presitge of Saraswathi Sanman will be enhanced, if Dr. Acharya gets it.

**(MADUGULA NAGAPHANI SARMA)**
Chairman
A.P. Official Language Commission,
Secretariat, Hyderabad.

---

**DR. C. JACOB,** B.A., B.L., Ph.D.,
District & Sessions Judge, (F.T.C),
Machilipatnam, Krishna Dt. (A.P.)

Machilipatnam,
20-04-2001

***Dear Dr. Krishnamacharya,***

My message to you on the occasion of your 80th Birth Day Celebration is as follows:

How mindless are men, you say, in spending crores of rupees on space-walking, moon-landing and travelling to distant star, or on military, war and mutual killing in the name of defence, when millions of people are crying for a morsel of food.

How long be this suffering, how long, alas ! these inequalities, you lament

You have envisioned world government, world parliament and world peace like Plato, Thomas Moore and Bertrand Russell long, long ago ; whether wisdom never dawns on mankind is your gravest doubt.

Yours sincerely
Sd/-
**(C. JACOB)**

# పద్యవిద్య

- గీట్ల జనార్దన రెడ్డి
మంథని, కరీంనగర్ జిల్లా

పద్యపాదాలు శారద పాదములన, పద్య పఠనము వాణినైవేద్యమనగ
పద్యమే హృద్యమై జనపదములందు, గుండె లోతుల స్పర్శించ గోరుకొందు,

పద్యకవితలు దండిగా ప్రభవమొంది, పద్యగానాలు దశదిశల్ పల్లవింప
పద్యకావ్య వైభవదీప్తి వ్యాప్తి జెంది, ఆకసము నిండగలదని యాశ పడెద.

శుద్ధమగు పద్య విద్యను శ్రోతగాను, పాఠకుడుగను, కవియునై పలు విధాల
సొంపు గుల్క సేవించుట లింపుగొల్పు, పద్యమే నాకు ప్రాణమై పరిఢవిల్ల

నాటికలు, నాటకాలును, నవ్యభవ్య, రీతులను వ్రాతు వ్యాసాలు, నీతి కథలు
గద్య సౌ[illegible]తీ సీమను గారవింతు, పద్యకవితామతల్లికి ప్రణతులిడుదు

పద్యము నాకు ప్రాణమ[illegible] చల్కెదు మాట నిజమ్మెకాని, నే
గద్యవిభాగమందు రసగంగలు జిమ్మెద, పాఠకోత్తముల్
హృద్యములై సుబోధకము లింపగు శీర్షిక లెన్నొ మెచ్చ నై
వేద్యములై స్ఫురించు పలు విద్యలు నేర్చిన సవ్య సాచినై.

భాగ్యనగరులోన "పద్యాల పోటీ"లో
పాల్గొని పొందితి బహుమతులను ;
తునిలోన "స్పర్థ" లోతుల జూచి "నందూరి"
శాలువా గప్పి నన్ సత్కరించె ;
వచనగేయాలను వచనమౌరీతిలో
గంభీరముగ వ్రాయగలను నేను ;
గేయమాలికలను హాయిగా చెప్పి, సం
భావింతు శ్రోతల పలువిధాల
వృథలు నేద్పులు నూర్పులు వసుధ రీతి
భేదమే లేదు ప్రక్రియ[illegible]యయిన
వ్రాయగలవాడ చకచక వందలాది
సంఖ్యలో నాల్గు భాషల సరసకృతుల

నా తెలంగాణ గడ్డపై నలుదెసలును
విప్లవాగ్నిఛటచ్ఛటల్, వెలయ నృత్య
హేలలాకలిమంటలు, హింసరూపు
పద్య విద్యకాధారమై బలము గూర్చ
పిడుగులే పిల్లలనుబెట్ట, ప్రిదులశిలలు
తరులు గిరులూగునట్లుగ తాండవింతు
తాండవింతును తరియింతు ధరణిలోన
ప్రకృతి మాతను పూజింతు పద్యవిద్య.

# అంజలి

పురుషోత్తమ పుత్ర భార్గవ
- పి.యస్.ఆర్. ఆంజనేయ ప్రసాద్

శ్రీమాతా! మమతారూపా! శ్రీమత్ కారుణ్యవర్షిణీ,
అనసూయా! మహామాతా! ప్రపాలయతు పండితమ్

తారా తోరణ పద్యఖండ కృతి విద్యాభ్యాసకాలాన సం
చారమ్మున్ పొనరింప పంపితిరి శాస్త్రాచార సంపన్నులౌ
రౌరా! యంచు తలంచి మెచ్చగను మీ ఔదార్య గార్హస్థ్యమున్
చేరంగల్గిన పండితావళియె మెచ్చెన్ సాదరాతిథ్యముల్

'కవితా కిరీటి' గృహమే
కవులకు కవితా 'ప్రభాస' కాగల్గెనులే
భువిలోన సుభద్రముగ
చవిచూపెను మిత్రతతికి సాహిత్యముతో

గొప్పగురువులకు శిష్యుడు
గొప్పగు శిష్యులకు గురువు గురులకు గురువై
గొప్పతనమునకు గొప్పను
కొప్పరమున నిల్పినట్టి కోవిదుడాలే

'శీర్షమేఖల' రసశ్రీదృశ్యకావ్యము
తిలకించు హృదయాలు పులకరించె
'అజ్ఞాత కౌంతేయ' విజ్ఞాన విభవము
చూపరులకు మనశ్శోభకూర్చె
'ఛత్రపతి శివాజి' సమర సందేశము
దేశ జనాళికు దీప్తినిచ్చె
'ధర్మ చక్ర' ప్రభ దశదిశల్ వ్యాపించి
సంప్రదాయాసక్తి శక్తి పెంచె

'కృష్ణదేవరాయల' దగుకీర్తి మూర్తి
వెలిగి వెలుగొందె రాయల సీమలోన
తెలుగు ప్రహసనముల మేలి వెలుగు చూపె
తెలుగు గడ్డను మీదగు 'తెలుగుగడ్డ'

ఎనుబదేండ్లలోన నెదనెగసిపడినట్టి
భావజాలములను పట్టి పట్టి
అసలు సిసలు తేల్చి 'ఆలోచనము' చేసి
'పద్యశిల్ప' మిడితి ఉద్యమించి

ఆటవెలది చేత ఆడించినారలు
నీతి రీతి గతుల నృత్యలీల
విశ్వవీక్షలోని వివిధానుభూతులు
చేత మతుకునట్లు చెప్పినారు

మీ వైమర్శిక సార్వభౌమతకు మీ మీ భావనా శక్తికిన్
తీవల్ సాగె 'కవిత్రయమ్ము'నను మీధీశక్తి సందీప్తి వి
ద్యా వైశద్యము పూలు పూచినది 'కావ్యాలోక'
మందంతటన్
తావుల్ చిమ్మెను కావ్య పీఠికల సత్తాలోన చిత్తంబులన్

కరుణశ్రీ కావ్యాలకు
నిరుపమ పీఠికలు వ్రాసి నిండు మనసుతో
సురభిళతను చేకూర్చిన
సరసునిగా మిమ్ము తలమసాగిరి జనముల్

ఆంధ్రపద్య విద్య నాదరించెడివారు
తగిన వారలని సదస్సు గూర్చి
అధివసింపజేసి అధ్యక్ష పీఠాన
గౌరవించినారు కరము ప్రీతి

పదవికి భూషణులని మిము
వదలక వలచె 'అధికార భాషా సంఘ'
మ్మది అధ్యక్షునిగ – ప్రభుత
ముదమారగ నిలచినారు మూర్ధన్యులునై

ఎనుబది యేండ్లు వచ్చెనట ఈ మహనీయున
కప్పుడే! యశో
ఘనులగు వారు శాశ్వతులు –
కాలము వారి యశశ్శరీరమున్
చెనకగలేదు – చేసెడి అశీతి మహోత్సవమున్
కనుంగొనన్
తెనుగున రామకృష్ణ గురుదేవుడొనర్చిన సేవ కర్చనల్

జగమెరిగిన బ్రాహ్మణునకు
యుగ కవిత నెఱింగినట్టి యోగీంద్రునకున్
'ప్రగతికి గీత' రచించిన
అగణితునకు రామకృష్ణమాచార్యునకున్

పండితునకు కావ్యకళా
మండితునకు స్నేహమధుర మంజుల సుగుణో
ద్దండునకు – రసహృదయునకు
నండురి శ్రీరామకృష్ణ నవగురువునకున్

మమతా మానవతా శ్రీ
సుమియించిన కల్పి భూజశోభితునకునున్
'శ్రమయేవ జయతు' సూత్రపు
రమణీయత నెరిగినట్టి ప్రాచార్యునకున్

'అభినవవేమన' యశునకు
త్రిభువనములు దద్దరిల్లు తీయని కవితల్
ప్రభవించు సుకవిరాజుకు
శుభమార్గము శిష్యతతికి చూపు గురునకున్

'కవితా సంహిత' నిచ్చిన
కవిసింహున కాంధ్రపద్యకల్హారునకున్
నవలోక 'ప్రజాకవి'కిన్
శివసుందర సత్యదీప్తి శ్రీ విలసునకున్

నండూరి రామకృష్ణున
కండై రూపెత్తినట్టి ఆభారతికిన్
కండగల తెలుగు పద్యము
పండించిన యట్టి సుకవి బ్రాహ్మణ్యునకున్

అంజలి చేసెద కవితా
మంజుగుణుడు స్నేహమధుర మాధుర్యకళా
రంజన కీర్తి ధ్వజమ్ము
త్యుంజయునకు సంస్కృతాంధ్ర ధూర్వహునకునున్

## కవితా కల్హార మాలిక

– నండూర్యాచార్య

క్రొన్నన తావి - తెమ్మెరలకున్ గిలిగింతలు పెట్టినట్లు; లే
వెన్నెల నింగి గంగ పృథివిన్ పడినట్టులు; యుద్ధభూమిలో
వెన్నుని గీత బోధ - వినిపించిన యట్టులు; గండు కోకిలల్
గున్న రసాల మెక్కి కుహూకూ రవలుల్ పచరించి నట్లు; పూ
గిన్నెల తేనె సోన - పులకించిన తుమ్మెద - గ్రోలినట్లుగన్
చిన్న గులాబి లేవలపు చెక్కిలి - బాల మరీచి మాలి కన్
నన్నల రక్తితో - తొలి ఉషస్సుల స్వాగత మిచ్చినట్లు; ప్రా
పన్నుడు భక్తితో పరమ భాగవతోత్తము డానినట్లుగన్;
ప్రన్నని సన్న సామెత ప్రపంచ ప్రదక్షిణ చేసి, పేర్మి మై
అన్నువ గుండె లందసుధవాక్సృతి తాల్చిన యట్లు; ప్రేయసీ-
సన్నిధి - గుండె - తాండవము సల్పిన యట్టులు; జాజి మొగ్గ వాల్
గన్నుల సిగ్గు దొంతరలు క్రాలి - సుగంధము చిమ్మినట్లుగన్;
పున్నమ రేయి చందురుడు పొంగులు వారెడు పాలవెల్లిపై
వెన్నెల ఆరబోసినటు; వేణు రవమ్ము స్రవంచినట్లుగన్;
ఉన్నత మానసాంబు చలదూర్ముల హంసలు ఈదినట్లుగన్
పన్నగ భామినీ మణులు కింపురుషుల్ - హిమవన్నగంబుపై
మిన్నులు వక్ష చోటులు గమించి - విహారము సల్పినట్లు; తా
కన్న కుమారు - తల్లి - బిగి కౌగిలికిన్ కయిసేసి - ప్రేమతో
చన్నులు చేప నట్టులు; ప్రసన్న జగత్ ప్రతిబింబ దర్శినీ
సన్నిభ దర్పణంబుల సాహితి పెంపెసలార; అభ్ర వి
ద్యున్నిభ భావ వీచికలతో - రుచిరంబుగ పొర్లి - నాల్క పై
వెన్న కరంగు నట్టుల - కవిత్వము చెప్ప - మనోహరంబుగన్.

# విన్నపము

– లొల్లా సుబ్బరామయ్య

ఉ॥ ఆర్య! కవీంద్ర సంస్తుత మవాద్భుతమాధురార్ధ భావ సౌం
దర్య కళా కవిత్వనిధి ! నందురి వేంకట రామకృష్ణ మా
చార్య! మహా కవీంద్ర ! బహుసజ్జన వందిత కీర్తి సాంద్ర ఔ
దార్య గుణాబ్ధిచంద్ర ! లలిత ప్రసవాభినుతిన్ గ్రహింపుమా !

ఆ.వె॥ ఎనుబదేండ్ల వాడ – నెన్నియో కష్టముల్
పడ్డవాడ – బాగుపడ్డ వాడ
పరమశివుని పాద పద్మసంసేవనా
మధురపాన ముదిత మధుపమైతి

ఉ॥ నినుసనామకుండనని నినే మదినెంచుచునుందు, నైన నా
మానసమందు భక్తిరసమానిత భావములొప్పె, కైతయున్
గానము నాకు నచ్చినవి, నాదు పురాకృతపుణ్యకర్మలన్
నేను నుతింపగల్గితిని నీశుని, భక్తి కవిత్వ మొప్పగన్

మ॥ హనుమద్వేంకట రామలింగనరసింహధ్యాన సద్యోగ సం
జనితానర్గళ దివ్యభక్తి కవితా సంపన్న సంభావ్యుడన్
ఘనలొల్లాన్వయ సంప్రవర్ధనుడనంగా సుబ్బరామాఖ్యుడన్
దెనుగుంజేసితి భక్తి మీర భగవద్గీతా మహా శాస్త్రముల్

ఆ.వె॥ మింటికెగసి నట్టి మేరు పర్వత మీవు
ప్రక్కనున్న చిన్న పర్వతమును
కవులయందు మేటి కవిరాజ రాజువు
నేన నామకుండ – నీదు సరస

★★★★

## ఆరాధన

– నందూర్యాచార్య

1. పూర్వాంభోనిధి కాళహస్తి నగరీ - శ్రీ మన్మహేంద్రా చల :
శ్రీ శైల ప్రముఖ త్రిలింగ శిఖర ప్రాతర్నహోష స్వినీ
కృష్ణా కంకణ కింకిణీ ఝుణ ఝుణద్ గోదావరీ కాంచికా
ద్రాక్షాపేశల వ్యాయా ! విజయుతాం ! త్రైలింగ పృథ్వీ స్థలీ !

2. జయతు వింధ్యాచల కిరీటా - జయతు స్వర్ణముఖీ నదీ మం
జీర శింజిత మంజు మంజుల చరణ కంజితా

3. ధర్మ శూర సుత ప్రసూతే - దేశ భాషాతి శయ కవితా
రస నిభృత నిర్ఘర సమేతా - జయతు ప్రియతమా

4. ఖడ్గ వీరాః కార్య శూరా : - సాహితీరణ సార్వభౌమాః
బోధి సత్వాః తవప్రియ సుతాః - పూజ్య మాతృధరే.

5. జౌర్ణహా రసార్ద్ర హృదయం - దాక్షిణాత్య విదగ్ధ మేధా
తవ శుభగ తరళ మంగళ - సూత్రయుగళ దళే

6. యత్ర భాషణ కరణ శుద్ధిః - యత్ర కరుణార్ద్రానుభూతిః
తత్ర కృపయా సర్వదాస్మిన్ - గమయ ప్రియమాతః

7. యత్ర దాస్యం నాస్తి భావే - యత్ర విశ్వ హితైకదీక్షా
కార్యరూప నిరంతరా స్యాత్ - తత్ర గమయ సదా

8. హృద్విధేయా యత్ర ధిషణా - యత్ర హేతుః సంప్రదాయ సు
వర్ణ నిగళక బంధ ముక్తః - తత్ర గమయ సదా !

9. సంగీతార్ద్ర మధు రసధునీ కావ్యలావణ్య పూర్ణా
శ్రీమన్నాగార్జున నగ కళా శిల్ప సాహిత్య ధాత్రీ
త్యాగ బ్రహ్మ ప్రగదిత మహాగాన సామ్రాజ్య రాజ్ఞీ
విశ్వాదర్శా విజయతు విశాలాంధ్ర పృథ్వీమతల్లీ !

## రామకృష్ణమాచార్య ! నమో !!

– తుమ్మ చంద్రమౌళి

నందూరి వంశమండన !
పండిత మండల ప్రచండ భాండీరద్రుమా !
నిండగు విద్యానిధి ! బ్ర
హ్మాండసమా ! రామకృష్ణమాచార్య ! నమో

స్తుతమతి గాంధిమహాత్మున
కతి చేరువ కార్యదర్శివగు భాగ్యము స
మ్మతముగ నీకే దక్కెను
అతులిత ధీశాలి వనుట కదియే బుజువై

అంతర్జాతీయ యశో
వంతుడవైనావు పద్యపాండిత్యమునం
దెంతని కీర్తించెదమని
శాంతము-సద్గురుడ వీవెధారుణియందున్

లక్షణబద్ధ కవిత్వమె
అక్షయమై నిలుచు బహుశతాబ్దమ్ములకున్
దక్షుడవు పద్యకవితా
ధ్యక్షుడ వైతీవు కృష్ణమాచార్య ధరన్

## సరసమతి

– డాక్టరు మేడసాని మోహన్

**త**న చూపులోని స్నిగ్ధత శిష్యహృత్ కంజ వాత్సల్య సూర్యబింబమ్ము గాగ,
తనపల్కులోని మార్దవము వాఙ్మయ గంగ జనియించు నీహార మనగ పొలుప
తన దరహాస ముద్ర – కవిత్వ గగన రాకాచంద్ర సాంద్ర విక్రాంతి గాగ,
తనకీర్తి – శరదంబర నితాంత కుంద ముక్తాహార విదిత సంక్రాంతి గాగ ;

అలరు విద్యార్థి కల్పకంబగు మహర్షి
భూరి కరుణాస్పదుండు నందూరి బుధుడు;
సంస్కృతాంధ్రాంగ్ల నందనాంచద్విహార
సరసమతి రామకృష్ణమాచార్య సుకవి.

## మహా మనీషికి సుహృదభినందనములు

- మాదాసు పిచ్చయ్య

"ఎవడు స్వచ్ఛమైన కవి ? జీవితమ్ములో
పద్యరచన చేయువాడు కాదు
బ్రతుకునెల్ల కప్పురంపు హారతి చేయు
త్యాగయోగ భోగ ధన్యజీవి"

"నిండు ప్రేమగలదు గుండెలో కవులపై
అమృతమయుడు పిచ్చయ కవి వరుడు
ఎచట దొరకు వెదుక-ఏకాంబరుడు తప్ప
అతని సాటి యావదాంధ్రమందు"

ఈ రెండు పద్యాలు నామీద వ్రాసినారు
శ్రీ నండూరి వారు.

1. పదులెనిమిది నిండె వాడని నండూరి
పండిపోయిన తల నిండు తలపు
తెల్లనైన రంగు చల్లనైన మనసు
మాయలేని మనిషి మంచిచింత

2. రచన సేయగలరు రంజింపనూజేయు
ఆటవెలదులన్న అమిత ప్రీతి
పద్యకవిత కొరకు ప్రాణంబులన్ బెట్టు
పిన్నగానె మసలు పెద్దయయ్యు

3. పెట్టి పుట్టెనితడు పెన్నిధుల్ పుట్టించె
శిష్యకోటి చేత సేవలందె
పండితుండెగాక పండితులను పెంచె
మేధమేతవేయు మేటి గురువు

4. ఆటవెలదిలోని ఆటపట్టులెరుగు
పద్యకవితలోన పరువమెరుగు
అందచందమెరుగు ఛందస్సులోపల
ప్రాణమాతనికిని పద్యకవిత

## అక్షర సుమం

- రాయప్రోలు సీతారామ శర్మ

ఆలోచనాలోలగా లోక లీలల
నలరించె నెవ్వాడు ఆటవెలది
ప్రగతి గీతగతి ప్రవర్ధకరీతుల
తేలించెనెవ్వాడు తీపినుడుల,

పద్యశిల్ప ప్రాభవమయ లాస్యమ్ముల
ప్రవచించెనెవ్వాడు రమ్యసరణి,
ధీర తారాతోరణా రణ సుమమాల
చిత్రించె నెవ్వాడు స్నేహబలము,

భారత పరిశోధన మహాభారధరుడు
పద్య కవిత కభ్యుదయ సంపాదకుండ
తండెనుబది యేడుల బాలకుందనన్న
ప్రజ్ఞ వెల్గొందు నండూరి వంశశశియె.

---

## మహాకవీ ! శ్రీ రామకృష్ణమాచార్య !

- యస్. రాజన్న కవి

ఆశీఃపురస్సరముగ పంపిన తమ 'కవితా ప్రభాస'
గ్రంథం అందింది. ఆనందం.

నందన వసంతంలో-హరి
చందన వసంతంలో
సాహిత్య నవగంధం తమ గ్రంథం !
సంగీత మకరందం తమ గ్రంథం !
పద్యాల్లోని తమ భావాలు
సాహిత్య నవవసంత వీధుల్లో
రవళించే మంజీర రావాలు!!
సాహిత్యం ఒక తపస్సుగా
సాధించిన యశస్విని- ఆ
స్వాదించిన మనస్విని -మీకు
నా అక్షరహారం సమర్పిస్తున్నాను

# నా గురుదేవులు నందూరి

- మంతెన వేంకట సూర్యనారాయణ రాజు

కం॥ వ్రాసిరి ఆలోచనమును
వ్రాసిరిగా "ప్రగతి గీత" పన్నె గడించెన్
వ్రాసిరి "కవితా సంహిత"
వ్రాసిరి "ముత్యాల గొడుగు" వాసిని గాంచెన్

ఆ.వె॥ ఆటవెలది మీది అతిలోక సుందరి
గజ్జెగట్టి తాను గంతులేయు
విశ్వకవిగ మీకు విఖ్యాతి లభియించె
సాటి కవులలోన మేటియగుట

మ॥ అలసన్నయ్యకు లేదు తిక్కనకు లేదంచెంతు నీ పాటి, భో
గలతాసౌరభ చంద్రికాద్యుతుల సాక్షాత్కార సౌభాగ్యముల్
కల, మీ ఛాత్రులవంటి సత్కవులు ఆకాలంబునన్ సత్కవీ
కలరా ? వారికి తెల్గునేల భళి! లోకారాధ్య, తేజోనిధీ !

ఆ.వె. కలరు శిష్య గణము నలుమూల లందున
ఆంధ్రదేశమందు అన్ని దిశల
ప్రౌఢ కవులెగాదు పండిత సత్కవుల్
ధన్యజీవి మీరు, ధరణిలోన

చం॥ ఎనుబది యేండ్లు నిండినను ఇంపుగ చక్కని రోగ రాహితీ
తనువున సాగుచున్, తగు విధంబున పద్యములల్లి తెల్గునా
డున తమ కీర్తి చంద్రికలు ఉజ్జ్వల తారక హార పంక్తులై
కనబడి ఎల్లవారలకు, కన్నుల కాంతులనీనె సత్కవీ

శా॥ వార్ధక్యంబుజయించినారు సుకవీ! వందేండ్లు ఈతీరుగన్
సార్థక్యంబగు జీవితంబు నిటులే సాగించి, పద్యాలు, లో
కార్థంబై తనరారునట్లు కవిపై కావ్యాలు సృష్టింప, స
ద్వార్థంబుల్ సమకూరుగాక ! తమకున్ త్రైలోక్యవాచస్పతీ

సీ॥ "శీర్ణమేఖల" గాంచి చిత్తైరి కవులెల్ల
గుర్తెరింగుచు మీదు గొప్పతనము
'ఆలోచనా' గ్రంధ మరసిన కవులెల్ల
ఆశ్చర్యగరిమతో నలరినారు
ప్రగతి గీతను గాంచి పండిత కవులెల్ల
మేటి కవిత యంచు మెచ్చి నారు
కవితా ప్రభాసను కనులార వీక్షించి
మీ ప్రతిభను గాంచి మెచ్చినారు
ముత్యాల గొడుగులో సత్యాలు గ్రహియించి
కవితలో మీ నేర్పుగాంచినారు
కవిత సంహితలోని కవనంపు మెలుకువల్
కాంచి మెచ్చిరి గదా కవులు గూడ

ఆ.వె. ఆంధ్ర మందెగాదు, ఆంగ్లంబునందున
వ్రాసి భారతంబు పన్నెగాంచి
ఉభయభాషలందు నిభకీర్తి వెలయించు
మేటి కవులు, మీకు సాటిగలరె

ఆ.వె. చుక్కలందు మీరు చక్కని చంద్రుండు
తారలందున ధ్రువతార మీరు
పద్యసృష్టి జేయు పరమాత్మయే మీరు
సత్కవిత్వమందు సవ్యసాచి

ఆ.వె. ఆంధ్రదేశమందు అన్ని జిల్లాలలో
కలరు మీకు ఛాత్ర గణము మిగులు
జరుపగలరు మీకు జన్మదినము వేడ్క
నచ్చునట్లు, మీరు మెచ్చునట్లు

ఆ.వె. అనతికాలమందె ఆరాధ్య దైవమై
నిలిచినారు నాదు నెమ్మనమున
శిష్య కోటిలోన శ్రేష్ఠునిగా నన్ను
తీర్చిదిద్దినారు తెలివి తోడ

తేగీ రాజకవివంచు, మరి కవిరాజు వంచు
గొప్ప బిరుదుల నొసగిన గురవరేణ్య !
శిష్య వరు నన్ను సత్కవిజేసినారు
జీవితాంతంబు మీ సేవ జేతునింక !!

## మనుష్య గంధర్వుడు

- ప్రసాదరాయ కులపతి

చూచుచుండగానె సూరి నండూరికి
ఎనుబదేండ్ల ప్రాయమిపుడు వచ్చె ;
విబుధలోకమునకు పెద్దదిక్కుచును
తలతురెల్లవారు తలి మతిని

ఎన్ని నాళ్ళు బ్రదికె నెన్నేండ్లు బ్రదికెను
వయసు లెక్క పెద్ద ప్రశ్న కాదు
కవిగనాతడెన్ని క్షణములు జీవించె
అది గణింపుదదియె అసలు లెక్క

రామకృష్ణమార్య రమ్యజీవిత కార్య
మందునట్టి క్షణము లలరు నెన్నొ
కదలు నతడు సతము కవిత ఊపిరిగాగ
గుండె గుడిని దేవి కొలువుదీర

కమ్మసంపెగలును కప్రంపుతావులు
చిమ్ము పద్యములను చేసెనతడు
చిత్రకారుడయ్యె శిల్పియు నయ్యెను
పద్యకవిత క్రొత్త బ్రహ్మయయ్యె

## శతమానం భవతి

- మేజర్ ఎస్.టి.పి. రాధాకృష్ణమాచార్య

చం॥ అరుదగు గొప్ప సంబరము! అబ్బురమయ్యెను! ఎంచి చూడ నీ
పరువము లేశమేని పసివాడని లేతగులాబి పోలికన్
నిరతము కొత్తతావి ఎదనిండుగ పండుగ సల్పుచుండె! ఏ
వరమును పొందినావు ? సుధపానము చేసితివా ?
మహాత్మమే!

ఉ॥ అన్నము పెట్టి ఎందరకో, ఆశ్రయమిచ్చి మరెంత మందికో
ఎన్నడు లోభభావమది ఇంతయు చెంతకు చేరకుండగన్
చిన్నల పెద్దవారి సమచిత్తముతోడ సమాదరించి మీ
రున్నత దానశీలతకు ఉత్తమ ఇంటగ వాసిగాంచరే !

ఉ॥ కూడికలైన సంపదలు క్రొంజివురాకులు పూలు కాయ లై
వాడని పండ్లు నైసుకవి వర్గము గ్రోలెడు తేనె బావులై
పోడిమినూత్న హర్షములు మూసలు పోసిన మంగళంబు
యోడికనై భవ శ్రుతిభ నొప్పను గాత దిగంతరంబులన్

## ప్రశంసా ప్రసూనాంజలి !!

- వేముగంటి నరసింహాచార్యులు

క॥ శ్రీ నండూర్యన్వయ చం
ద్రా ! నిష్ఠిత రామకృష్ణమాచార్య కవీం
ద్రా ! నిత్యకవన రచనా
ధీన మనీషాచతుర ! సుధీనుత చరితా !

క॥ మేలగు బోధనమున శి
ష్యాళిని కడు తీర్చిదిద్ది ఖ్యాతి గని కళా
శాలా ధ్యాపక పదవిని
లీలగ సాగించితివి ఫలిత సత్కార్యా !

శా॥ పాండిత్యమ్మును, సత్కవిత్వరచనా ప్రాగల్భ్యమున్, సుస్థిరా
ఖండ ప్రజ్ఞము కల్గు తావక యశః కర్పూర సౌరభ్యముల్
నిండెన్ నాలుగు దిక్కులందున లసన్నిష్ఠా గరిష్ఠాత్మకా !
నండూర్యన్వయ రామకృష్ణ కవిచంద్రా ! కోవిద గ్రామణీ !

గీ॥ కడగి ఆంధ్రపద్య కవితా సదస్సు కా
ధ్యక్షమును వహించి దీక్షత మెయి
నిర్వహించుచున్న నిను రామకృష్ణమా
చార్య ! కవిజనమ్ము సన్నుతించు

శా॥ నీ యాలోచన లోచనమ్ము, సువిధా
నీతమ్ము, సామాజిక
శ్రేయోదాయక కారణమ్మగుచు
వాసిన్ గాంచె, పీయూష పా
థేయమ్మై, వరలున్ జనాళికి సుధా
దేయమ్మగున్ పద్యవి
ద్యాయుక్తస్థిత ! రామకృష్ణ సుకవీంద్రా !
నీకు దీర్ఘాయువౌ!

## డా॥ నండూరి రామకృష్ణమాచార్య ప్రశంస

కనకాభిషేక, గజారోహణ, హస్తకంకణ, కవి
గండ పెండేర సత్కార శాలి, 'అవధాని పితామహ'

**డా॥సి.వి. సుబ్బన్న శతావధాని**

ఎం.ఎ., పి.హెచ్.డి., డి.లిట్.

అరయ వెన్నకన్న దిరిసెన విరికన్న
వెన్నెల పొరకన్న సున్నితమ్ము,
నలువయెట్లు చేసినాఁడొ, మా నండూరి
రామకృష్ణు హృత్సరసిజమపుర !

నండూరి వారి పద్యము
వండిన క్రొమ్మావి పండు, బాలునకయినన్
బండితున కయిన, స్త్రీకయి
నం డర్కున నాస్వదించి నందింపనగున్

హర్యభిమాన వైష్ణవమతాంకితుఁడయ్యును రామకృష్ణమా
చార్యుఁడు స్వాంతమూలమున స్మార్తుల లక్షణ మొప్పవాడు శ్రీ
ధుర్యుఁడు, శిష్యవత్సలుఁడు తొంబది తొమ్మిది పాళ్ళ తెల్గువాఁ
డర్కుల సత్కృతిన్ గొనఁగ నర్హుఁడు మాటలు వేయి నేటికిన్

మా నండూరి కులాంబురాశి శశి, దోమా వేంకటస్వామి స
న్మానమ్మున్ గ్రహియించు వేళఁ బ్రణుతింపన్ భాగధేయమ్ము నా
కీనాఁడబ్బెను గందనోలుపురి భూస్వర్గక్షత్రవేదిన్ సమీ
చీనప్రార్థనురాత్త మత్పుకృత దాక్షిణ్యమ్ము సామాన్యమే ?

\- బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ

నండూరి రామకృష్ణమాచార్యులకు
కవితా కర్పూర నీరాజనము

శ్రీగురుం కవితాన్న శ్రీదాయకమ్ రామకృష్ణకమ్
ఆచార్య పురుషం వందే నమ శ్శిరసా ముదా ॥

## రామకృష్ణ సుకవిరాజు

\- చెప్యాల రామకృష్ణారావు

సృష్టిలోన మర్మమెల్ల నాలోచనా
గర్భితముగ క్రమ కవితలోన
జ్ఞాన చక్షువులను చదివించినాడవు
రామకృష్ణ సుకవిరాజ ! మమ్ము

ఋషి యొత్కృష్టనానృషిః కురుతే కావ్య
మనుట అభిజనోక్తి యట్టిదాని
నాత్మలోన జూచితాలోచనమునత్రి
లోచనుడవగుదుద్విలోచనముల

ఆటవెలదులైన అత్యంత గంభీర
భావమ్మృదుల మధుర భక్తితిలోడ
తేట తెనుగుబాస తేనెలూరించెదు
కవి విమర్శక రసిక విబుధులకు

విశ్వవీణపలుకు వివిధ రాగవితాన
మొక్కనాదమందె ఒదిగినట్లు
విశ్వసృష్టిలోని వివిధత్వమంతనా
లోచనమ్ములోనే గోచరించు

మనిషి వ్యష్టిమరి సమష్టి సమాజమ్ము
దేశమును ప్రపంచ దేశములును
సర్వమొక కుటుంబ సరణిదీపించును
నీ విశాల దృష్టి నిగిడినంత

రామకృష్ణమాచార్య మీ రామకృష్ణు
మేమె ఏమొ వ్రాయనిచ్చుగించు
కాని తమ గభీర కవితామలసుధాబ్ధి
యందు మునిగి వెడలినప్పుడు గద.

****

## అభినందనం

- డా॥ విద్వాన్ శివశ్రీ

క॥ శ్రీకరములు మీ వాక్కులు
ప్రాకటముగ సుకవివరుల పాలిట సొమ్మా !
మీ కవితా లత బ్రాకెను
నాకధునీ శీకరముల-నండూర్యార్యా !

చ॥ అనఘ ! భవద్విధానమహిమాన్విత వాక్కులు విన్ననెంతయో
మనమున భేష భేషనగ-మాటికి మాటికి జ్ఞప్తి వచ్చు, మీ
తన తర కావ్యశక్తి శివతాండవరీతుల రక్తి యొప్పగా
ఘనతర డాక్టరేట్ త్రయము-గాంచితిమయ్య వినూత్న
పద్ధతుల్

చ॥ ఎనుబది యైదు వర్షముల-నెంచగ మీ మృదువాక్సనాహముల్
వినగను గాంగ సైకతము-వీచెడి గంధవాహముల్ సజావుగా
మన మలరింపజేసి మృదు-మానస స్పందన జ్ఞానవాక్కు చే
మన తెలుగాంబ మెచ్చుకొనె-మానకమీ మహిమోపహారముల్

తేగీ॥ కవులకుపదేశమచ్చయా-కర్షణీయ
మైన యట్టి ముఖాముఖి-యనుభవముల
నేర్పు మీరంగ బోధించి-నిపుణతలరు
అలరుచురుగా తయావర-మాత్మదయను
ఆయురారోగ్య భోగసౌ-ఖ్యానుభూతి

శా॥ ఏవో కొన్ని తెలుంగు పత్రికల నాయా వ్యాసముల్ జూచి మి
ధ్యావాదంబులు నేర్చి కైతలను వ్రాయంబోక గుర్తిస్రిసే
వావైశద్యమతిన్ మహిష్ఠను కళా ప్రావీణ్యమున్ బూని ఎం
తో విజ్ఞాన పథింజరించితిరి నండూరిన్ కవీంద్రాఖ్యరో!

## నండూరికి కవితాంజలి

- తిరునగరి

ప్రముఖ కవివరుండు పండితుడును వాగ్మి
మాధ్యశులకు గురువు మాన్యుడతడు
నిండు మనిషియైన నండూరి వారికి
చేతులెత్తి నేడు జోతలిడుదు

రామకృష్ణమాచార్యుల రమ్యవాణి
వినని ఆంధ్రుడు లేడు ఈ తెనుగునేల
అతని వాత్సల్యమును పొందనట్టివారు
అసలు కన్పించరీ విశాలాంధ్రమందు

ఆధునికాంధ్ర శారద మహత్తును పెంచిన గొప్ప వ్యక్తిగా
ధీధర పేరుగాంచెను, మనీషి మహాత్ముడు రామకృష్ణు నా
రాధన చేయనట్టి కవి రాష్ట్రమునందున లేడు లేడు ఆ
మేధకు వందనంబిడుదు, మేదినిపై గురువన్న నాతడే

ఎనుబదేళ్ళ వయను ఏతెంచినను గూడ
భావ మందు నిత్యయౌవనుండు
చేరుకొనునుగాక నూరేళ్ళ గమ్యమ్ము
శ్రీనివాసునిదయ చేతనతడు

మంచి గ్రంథాలనెన్నో రచించినాడు
ఎన్నో కావ్యసవ్యాలు పండించినాడు
ఎంతో భక్తితో వాణినర్చించినాడు
ఆ సుధామూర్తికీ వేళ అంజలింతు

## నా గురువు

- మలయశ్రీ

కోరి చేరితి గురుని నండూరి రామ
కృష్ణమాచార్య నామునుత్కృష్ట గుణుని
అరువదేండ్లుగా పొందిన అనుభవాల
గొప్ప పాఠాలు చెప్ప సద్గోష్ఠి ప్రియుని.

అనుభవమ్ము కొంత, ఆలోచనము కొంత
నీతి కొంత, లోకరీతి కొంత,
సత్యదృష్టి కొంత, సామరస్యము కొంత
వెరసి రామకృష్ణ విబుధ వరుడు.

విద్య కలదు కాని వెరపించుటకు కాదు
ప్రతిభ కలదు చిక్కు పరుచ కాదు
అతిథి సేవ ఘనము అది ఆశతో కాదు
మాన్యవర్తనమున ధన్యుడతడు

కోర్కెలేవి తాను కోరలేదెనాడు
అతిథి మనసెరింగి ఆదరించు
ఛాత్రువృద్ధి చూసి సంతోషమొందును
మంచినెంచి మమత - మైత్రి చూపు

గురువులందు దొంగ గురువులధికమని
శిష్యులందు పెక్కు శిష్యులనియు
వింతగాను విషయ విశ్లేషణము చేసి
చేయగోరె తాను శిష్యపూజ

సంతు జాస్తి కావ్య సంతానమును జాస్తి
అందునిందు కొరత యెందులేదు
ఇంట బయట మెప్ప-రెంట కృతార్థుడు
కీర్తి శాలి రామకృష్ణ సుకవి !

# ఎదిగిన పద్యం

– రసరాజు

అటవెలదిలోని అత్మసౌందర్యమ్ము
చూవగలిగినట్టి సుకవులరుదు
అందు-రామకృష్ణమాచార్య నందూరి
శిరమునెత్తె మొదటి వరుసలోన

మందహాసమందు మాధుర్యమును తీసి
ప్రాణములను బోసి పద్యములకు
అటులకాని యెడల-అతడే పద్యమై
పద్యమాతడగుచు పలుకగలడె !

ఎక్కిన మెట్లుపై తలుకులీనెడి ముద్రను వేసి-వ్యక్తిగా
లెక్కలలోనికెక్కిన గరిష్ఠుడు-లౌకికమైన యెట్టి జి
మ్మిక్కులు లేనివాడు-శ్రుతిమించిన జీవన గీతికెన్నడున్
జిక్కని రామకృష్ణ కవి శేఖరునిన్-కవినై-నుతించెదన్ !

ఏ నైపుణ్యుడు భిక్షగా గొనిరో ! సాహిత్య ప్రపంచాన, "నీ
వా ! నేనా !" అని రాణకెక్కిన కవిస్స్వాముల్, మహో పండితుల్
శ్రీ నందూరికి శిష్యులౌచు గురు కీర్తింగాంచి, రింకేల ఓ
డ్డాణంబుల్ కవితా ప్రభాసకు-సద్యస్ఫూర్తంబన్న నిట్లుండునే !

ఎదిగిన పద్యమై-ఎనుబదేండ్లు వరించిన వాడతండు-తి
య్యదనము పద్దియంబులకు నద్దిన పాపయశాస్త్రి మిత్రుడై
హృదయ కవాటముల్ తెరచె ! ఇట్టి అశీతి మహోత్సవాన-పొ
డెదగలమెత్తి-అతడు గడించిన కీర్తికివే బహూకృతుల్ !

# గురు నమస్కారము

– డా॥ రాధశ్రీ

నందూరి వంశవర్ధన !
నిండగు గోదారి పోలె నిర్ఝర శైలిన్
దండిగ పద్యము నడిపే
పండితనుత! పరమపూజ్య ! ప్రణతులగొనుమా !

నందూరి సోమ! మీ హృ
ద్బృందారము చూచి మేను పరవశమొందన్
గుండెల నూపెడు ఘనులని
దండము లిడుచుంటిని రసతాదాత్మ్యములో

వేలాది శిష్యవరులకు
మేలగు పాఠాలు చెప్పి మేధానిధిగా
ఆలోచను ప్రభావము
కాలముకెదురొడ్డి చేయు కవితా మూర్తీ

శ్రీ రాజిల్లెడు కవితకు
తారాతోరణ మమర్చి తమదౌ రీతిన్
భారతమునకొక భాష్యము
తీరుగ వెలయించినట్టి తేజశ్శాలీ !!

ఆలోకనమను మీ కృతి
నాలోకన చేసి చూడ అమృతాధికమై
ఈ లోకములో వెలుగును
వేలాది ప్రశంసలంది విబుధులు మెచ్చన్

## నందూరి రామకృష్ణమాచార్య కవిగారికి తమ గ్రంథాలు అంకితమిచ్చిన కవులు

1. కీర్తిశేషులు శ్రీ బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు "ఓవరి" - పద్యకవిత - ఏలూరు
2. ఆశావాది ప్రకాశరావు గారు - మెరపు తీగెలు - పద్య కవితలు - అనంతపురం
3. డా॥ నందుల గోపాలక్రిష్ణమూర్తి - ఋతుసంహిత - విమర్శ - ఉండి, పశ్చిమ గోదావరి
4. డా॥ మలయశ్రీ - హృదయ స్పందన - పద్య కవిత - కరీంనగరం
5. శ్రీ నరహరి రాజు - స్నేహసుధ - పద్యకావ్యం - మహబూబ్‌నగరం
6. శ్రీ భాస్కర చౌదరి & జి. చెన్నయ్య - కృష్ణశాస్త్రి కవిత్వం - చిత్తూరు
7. నల్లాన్ చక్రవర్తుల శేషాచార్య కవి-కలువుమొక్కలు - పద్య కవితలు - హైదరాబాదు
8. రాగ హృదయం - ఉషశ్రీ కె. వీరభద్రాచారి - భీమవరం, పశ్చిమ గోదావరి
9. నన్నెచోడుని కుమార సంభవము - కృతి పరిశీలన - ఆచార్య శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తి

# ఆలోచనాంబుధి

వి.ఎల్.ఎస్. భీమశంకరం

శ్రీమాన్ నండూరి రామకృష్ణమాచార్యుల వారి 'ఆలోచన' గ్రంథ ఆవిష్కరణ, గురువందన సభ 31వ జనవరి, 1999 నాడు చదివిన పద్యములు.

కం. నాలో, మీలో, మనలో
లోలో వెలిగెడి నిగూఢ లోచనమందున్
కాలోచిత విజ్ఞానమె
ఆలోచన గ్రంథమందు నాలోకితమౌ

శార్దూల మాలిక :
మందాక్రాంతలు, స్రగ్ధరల్, శిఖరిణుల్, మత్తేభ విక్రీడితల్,
ఛందోబంధిత బంధురమ్ములగు వాక్చాతుర్య పద్యంబులన్
పందల్ వేలుగ నల్ల వచ్చు, ప్రతిభా పాండిత్యముల్ చాటగన్-
నాందీభాంకృతి కుంచె సంస్కృతములోసన్ ముంచి జృంభించుచున్
స్పందింపన్ పదకల్పనా గరిమ, శబ్ద స్ఫూర్తి నిష్పన్నతన్
సందర్భంబులు కూర్చి, స్యందన గజా జానేయ రింఖాధ్వనుల్
సందర్భ ప్రియ నీలమేఘ సుషమా సౌదామినీ కాంతులన్
మందార స్తబక ప్రియంగువులతో మంజీర నాదంబుతో
అందం బొప్పగ కర్ణపేయముగ శబ్దాలంకృత ప్రౌఢితో
ఎందుంగానని భవ్య కల్పనలతో నేపారు చందంబునన్
విందుల్ సేయుచు పండితోత్తముల కువ్విళ్లూరు సంవిత్తితో
అందించంగల రెందరో -- అవియు ఘోరారణ్య నిర్హ్రాదముల్
ఎందేనిన్ అవి ఎండమావులు, క్రియాహీన ప్రహస్తంబులున్,
కుందేల్ కొమ్ములు, అంతరిక్ష సుమముల్, కూపస్థ నిక్షిప్తమై
పొందంబోవవి నేటి కాలమున సమ్మోదంబు నామోదమున్,
మ్రందున్ మానవ వాహినీ ప్రగతిలో ప్రస్థాన నిర్లక్ష్యతన్.

ఆ.వె. అటులగాక అతుల పటిమతో పద్యముల్
రామకృష్ణ సుకవి రచన చేసె
అలతి పదము లల్లి అమృతంబు పండించె
బ్రదుకు నందు - ప్రగతి పథమునందు

ఆ.వె. ఆటవెలది తోడ నాటలాడించెను
తేట తెనుగు పూలతోట లందు
నిత్య సత్య సూక్తి నేపథ్యముల యందు
తత్త్వమందు - మానవత్వమందు

ఆ.వె. ఆటవెలదు లందు ఆచార్యు సరిరారు
పద్యగమన మందు -- భణితి యందు,
మానవత్వమందు -- మమతల పొదయందు,
పుడమి యుందు దాక పూజలందు.

# అభినందన చందనము

'పురుషోత్తమ పుత్రభార్గవ'

**- పి.ఎస్.ఆర్. ఆంజనేయ ప్రసాద్**

తీయని కైతలల్ల గల తేకువ గల్గిన వాడవయ్యు ఆ
ప్యాయత తోడ కావ్య రసపానము చేసెడి వాడవయ్యు సు
శ్రీయుత రామకృష్ణ కృతి ప్రీతిని అచ్చొనరించు సూర్యనా
రాయణ రాజ! నీదు గుణరాజ నుతింతును సంతసించుచున్

పద్య కవితా సదస్సున, ఉద్యమించె
ధీరుడధ్యక్షుడైన నండూరి కులుడు
'అపర వేమన' సారస్వతార్చకుండు
ఒక ప్రజాకవి' గురువయ్యె ఉత్తముండు

ఆర్యులు మెచ్చు సత్కవిత నల్లెడి వీరుడు పద్య విద్య శౌం
డీర్యుడు మంచివాడు బిరుదీగిరిడీల నెరుంగబోడు ధీ
వర్యుడు స్నేహపాత్రుడు శుభమ్మని నందురి రామకృష్ణమా
చార్యుడు గ్రంధమిచ్చెను ప్రశస్తివహింతువు దిగ్దిగంతముల్

నన్నయ్య భారతమెన్నికై నిల్చుట రాజ నరేంద్రుడు రాణకెక్కె
తిక్కన్న కవితలో తీయందనమువల్ల మనమసిద్ధి తలంచు మాటవచ్చె
శ్రీనాధ కవి వచశ్రీ నైషధమ్ముచే మామిడి సింగన మంత్రి నిలచె
పెద్దనార్యుని కృతి పెద్దరికమ్ముచే కృష్ణరాయడురమ్య కీర్తి గాంచె

నందురి కవీంద్ర చంద్రుని నవ్యకవిత
కోరి సు'కవితా సంహిత' కొనుట వలన
భోజుడైన నారాయణ రాజు గారు
యుగయుగమ్ములు నిల్చుత జగమునందు

జయోస్తు నారాయణరాజ సూర్యః । జయోస్తు నందూరికులాబ్ధి చంద్రః ।
జయోస్తు జయోస్తు రు భౌకవీంద్రః ॥ నమోస్తు కవీంద్ర శ్రీ పోష కేంద్రః ॥

# కవి విరించి

- భారతం శ్రీమన్నారాయణ

శిష్యవత్సలతా లతా శ్లిష్ట పుష్ట
మలయజామరతరువు-నిర్మలత చెఱువు
ఎరువు నెయ్యింపుఁ బంటకుఁ - బరువు నుడుల
చరువు శ్రీరామకృష్ణ మాచార్య గురువు

చెప్పెదు గొప్ప నీతులను జేతల జూపెదు చోట నోటముల్
చొప్పడు వారి నెందఱినిఁ జూడము ? నండురి పండితుండు దా
జెప్పడు గొప్ప వేమియును, జేఁతలఁజూపు, నెదేనిఁ జెప్పెనా,
ముప్పిరిగొన్న స్నేహరసముల్ గలఁబోసి ఘటించుఁ గార్యముల్.

వీరేశలింగము వెలఁదుల యెదలలో నింపిన వెలుఁగుల యింపితంబు
గురజాడ గురుజాడఁ గుహక సంస్కృతినిఁ దూర్పారఁబోసిన కృషి ఫలరసంబు
పానుగంటి కవీంద్రు పదునైన పలుకుల చుఱుకత్తిపోటుల చుఱుకుదనము
జాషువా కులభేద దోష భేషజముగాఁ గరభూషగా, గొన్న కలము ఘోష
యొక్క కవిలోనె కనఁగోర్కె నిక్కనేని
ఆంధ్రసోదర రమ్ము భాగ్యనగరమ్ము
కూరిమిని స్వాగతించు నండూరి రామ
కృష్ణమాచార్య గురుని దర్శించుకొమ్ము

అద్యతనాంధ్ర సత్కవివరాధ్యమునందునఁ బాలపండితుల్
పద్య వధూటికై పఱచి పండిన వెన్నెల వంటి కైత నై
వేద్యమొసంగి భద్రపదవిన్ నిలఁబెట్టిన దిట్టవీవు, నీ
యుద్యమ కేళి నిత్య విజయోత్సవ వైభవమందె సత్కవీ !

భానుజుడున్ సుయోధనుని భామినియున్ జదరంగ మేకమం
చాన జిగీష నాడుకొను సందడి సందునఁ జొచ్చి యడ్డమై
నానని నొచ్చిరాజె యదనన్ తన సమ్మతిఁ దెల్పి నట్టి మై
త్రీ నవగాథతో 'కవి విరించి' వె యైతివి 'శీర్ణమేఖలన్ !

oooo

# అభినందన మందారం

- పి. చింతప్పుడు
టీచర్, చీపురుపల్లి, కొత్తగవిడి వీధి

1. వేయి పున్నమ చంద్రుల సోయగాలు
తనిసి చూచెడి శుభవేళ తారసిలుట
మంచి మనసును దాన ధర్మాలు తెలిసి
సలుపు సత్కార్యముల కీర్తి చలువగాదె!

2. నిండు జాబిల్లి పండు వెన్నెలల మురిసి
పొంగు లెత్తిన కడలిలా పొంగిపోతి
తీయనైనట్టి వార్త అందిన క్షణాన
జయము ! శ్రీరామకృష్ణ మాచార్య మీకు !

3. ఎందరు లేరహో! భువికవీంద్రులు ! పేరు గడించు వారు,వా
రందరి కబ్బనే మధురమౌ సుతి మెత్తని కైత నీవలెన్
ముందరి జన్మచేసి కొను పుణ్యమొ! దైవకృపా విశేషమో!
పొందిరి కీరితిన్ మురిసిపోయిరి నందురి వంశచంద్రముల్!!

4. మంచికి మారుపేరు! అసమానతలెంచని వీరు! మాటలే
కొంచెము దాటబోరు! తమ కోసము వచ్చిన ఆశ్రితాళికిన్
కొంచెము చేయబోరు! అనుకున్నది చేయకనూరకుండరీ
సంచిత పుణ్యులైన విలసత్కుల నందురి వంశ చంద్రముల్!!

5. "నాటి వేమ" సాటి మాటల ముత్యాలు చిందు నెవ్వాని ముం జేతి చిలుక !
"నాటి నాళము" సాటి మాటల రతనాలు చిందు నెవ్వాని ముంజేతి చిలుక !
"నాటి మొల్లమ" సాటి మాటల పూబాల లెవ్వాని చేతిలో నివ్వటిల్లు !
"నాటి జంధ్యాలను" మాట మాటకు జ్ఞప్తి తెచ్చు నెవ్వని తేనె తీపికై త!

అందరెరిగిన "నండూరి చందమామ"!
అతడే "రామకృష్ణుండు" అమృతమూర్తి!
ప్రజల హృదయాల నండూరి వారటన్న
పొంగు ప్రేమ తరంగాల భంగిమములు !
గంగ యమున సరస్వతి సంగమములు !!

6. మరొక వేయి చందమామల దర్శించు
భాగ్యమబ్బుగాత! పరిమళించు
కైత సాగు గాక! కన్నయ్యకృపజూచు
"రామకృష్ణమార్య!" ప్రేమ మీర!!

## పద్య సుమములు

– డా॥ మందపూడి వేంకటేశ్వర్లు

క॥ నండూరి వంశమండన !
మెండుగ మీరచనలెన్నొ మేదినిలోనన్
దండిగ వ్యాప్తిని పొందెను
ఉండగలదు మీదు కీర్తి ఉర్విని స్థిరమై

తే.గీ. మీదుమహిమను వర్ణింప మేమెకాదు,
వేయితలలున్న శేషుడే వెనుకబడును !
వాణియే మీదు రూపాన వసుధలోన
అవతరించిన దనియెంతు నాత్మలోన !

తే.గీ. అట్లు కాకున్న జగతిలో నిట్లు మీరు
రచనలను చేయగలరయ్య రమ్యముగను !
పూర్వ కవులకు దీటుగా పుష్కలముగ
ఒప్పుచున్నవి యెంతయో మెప్పుగలగ !

తే.గీ. పద్య కవితకు అధ్యక్ష పదవి నుండి
పద్య ప్రాశస్త్యమును బహు హృద్యముగను
వివిధ రీతుల తెలుపుచు విశ్వమందు
ఉన్నతంబైన పథమున నుంచినారు !!

తే.గీ. పురుషరూప సరస్వతీ! పుణ్యమూర్తి !
పొండితీమండితుండ వైపరగుమిమ్ము
ఆయురారోగ్యములనిచ్చి పాయకెపుడు
రామకృష్ణులు మిమ్ముల రక్షసేయు !!

## డా॥ నండూరి రామకృష్ణమాచార్య

కవిశేఖర భారతీ ప్రసన్న
– కొండెపూడి సుబ్బారావు

లలిత శబ్ద విలాస లావణ్యములరారు
కవితకు చైతన్యగరిమవలయు,
లావణ్య చైతన్య కవితమౌరచనమ్ము
సరస మనోజ్ఞమై వరల గలదు
మానోజ్ఞ్య లక్షణ మర్యాద లెఱిగిన
కవిత సుందరమయి గ్రాలు చుండు,
సుందర కవితకు ఛందో రహస్య వి
జ్ఞాన మౌదాత్త్యమ్ము సంతరించు,

కవితలకు పరమోత్తమ క్రమములిట్లు
నిర్వచింపగల్గిన మహనీయగుణుడు
పుణ్య నండూరి వంశాబ్ధి పూర్ణబింబ
చంద్రముడు రామకృష్ణమాచార్యమధుడు

అతనిది సాంప్రదాయక మహేంద్ర కవిత్వముతత్వ వేదస
మ్మతమగు సాహితీ హృదయమాతనిసుందర
భాషణమ్ములం
దతులిత మాధురుల్ తొణకులాడును పూర్వ నవీన
సత్క వి
ప్రతిభుల స్వాదు వాక్యరసముల్ కవితామకరం
దసారముల్

**BOOKS OF Dr. N.V. RAMAKRISHNAMACHARYA**

| | |
|---|---|
| Dharma Chakram | 1945 |
| Tara Thoranam | 1942 |
| BUDDHA-JESUS-GANDHI | 1949 |
| CHATRAPATHI SIVAJI | 1950 |
| KAVYA LOKAM | 1955 |
| Tales of Gengi, Japanese Novel translated at the behest of Central Sahitya Akademy New Delhi | 1958 |
| Sri Krishna Devarayalu | 1958 |
| Early South Indian History | 1966 |
| Godavari | 1976 |
| Pragati Geeta | 1976 |
| Tha Mahabharatha | 1983 |
| Kavita Prabhasa | 1992 |
| The Gandhian Era | 1992 |
| Sramayeva Jayate | 1993 |
| Tikkana Bharatha Darshanam | 1969 & 1977 |
| Alochanam | 1999 |
| Kavitha Samhita | 1999 |
| Mutyala Goduru | 1999 |

## డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్య జీకే

# మరణ మంగళా శాసన్

1. మరణ సమయమందు - మధుర గానము చాలు;
వద్దు - మందు లేవి వాడ వద్దు;
ఏగతించి నప్పడేడ్వరా దెవరేని;
ఏడ్వ అనిన - నాకు - ఏవగింపు.

2. మైల పట్టవద్దు - మంత్ర తంత్రము వద్దు;
స్నాన శౌచ నిరతి చాలు చాలు;
జరుప వచ్చు - సుకవి సత్కార మొకనాడు
దుఃఖ లవము సుంత దొరల కుండ.

3. జరుపవద్దు - నాకు - శ్రాద్ధ కర్మల నేవి;
వద్దు - పెట్టవద్దు - తద్దినాలు;
బాల బాలికలకు - బహుమానములు తీర్చి
ఏ దినమున నైన - ఇవ్వవచ్చు.

4. ఏది పూర్వజన్మ మెట పునర్జన్మమ్ము!
వసుధ - మనిషి - నీరు వంటి వాడు!
మంచుగడ్డ - నీరు - మరి ఆవిరియు వేరు !
ఒరుగు నట్టి దేమి ? ఒకటి యైన!!

5. భార్య ప్రుగ్గరాదు వసువు - కుంకుమ వీడి
పదవ నాటి తంతు వద్దు వద్దు;
భర్త చావు బాధ - భార్య ఓర్చుట చాలు;
వికట కర్మ కాండ వేధ వద్దు.

6. నేను - నాస్తి కుడను గాను - జీవితములో
మంచితనము మీద - మమత గలదు;
మతము మీద గాక - మానవత్వము పైన,
కలదు గొప్ప నమ్మకమ్ము నాకు.

7. క్రొత్త పాతలకును - గుండె లోపల - కోరి
కూడలి గుడి కట్టు కొంటి నేను;
హేతువాద సహిత సేతువై - జీవించి,
సాహితీ తపస్సు - సలుప గలను.

8. అంతము చెందు ఈ భువి సమస్తము - సృష్టియె దిగ్దిగంత వి
శ్రాంత మశాశ్వతమ్ము రవిచంద్రుల తోడ - మనుష్యుచావు - ఓ
వింత ఉదంతమా ? వికట వేదన లెందుకు ? సర్వతాప ని
ష్క్రాంత మవశ్యమంగళము - చావొక సృష్టి వర ప్రసాదమే.

---

## తెలుగుసే హిందీ అనువాద్ డా॥ మలయశ్రీ

1. మేరే మరణ్ సమయ్‌మే-మధుర్ గాన్ సునానా !
న చింతా, న దవా దేనా -కోయీ భీ న రోనా !

2. ఛోడ్ అఛూత్ భావనాకో-మంత్ర కాండ్ భీ నకో !
స్నాన్-శౌచ్ బస్, మనానా-సత్కవి సన్మాన్ కో!!

3. శ్రాద్ధ్ నకో, న కారోరే-సారే మృత కర్మ్ కో!
కిసీ ఏక్ దిన్ మిఠాయీ-బాంట్‌నా బచ్చోంకో!!

4. కహా పిఛ్‌లే జనమ్ ఔర్-కహా పునర్జన్మ్ హై !
నర్, నీర్ హిమ్ భాప్ తరహ, ఏక్‌హై, తో క్యాహై !!

5. సింధూర్ నహీ ఉతార్‌నా-పత్నీ పతి మౌత్ సే !
దస్‌వా దిన్ తంత్ర్ నకరో-బాధా బస్ వియోగ్ సే!!

6. మై నాస్తిక్ తో నహీ హూఁ - జీనేమే ప్యార్ హై !
మజహబ్ న, మానవతా మే - పూరా విశ్వాస్ హై!!

7. నవ్య-పూర్వ్ విచారోంకా-మందిర్ మేరా హృదయ్ !
హేతువాద్ సే కవితా కీ-తపస్యా హై నిర్ణయ్ !!

8. యహ్ విశ్వ్ సమాప్త్ హోగా-సూరజ్ చందా సహిత్ !
కర్మ కాండ్ బేకార్, వహ్-మృత్యు నహీ లోకహిత్ !!

---

**నండూరి రామకృష్ణమాచార్య రచనలపై పరిశోధనలు చేసి పి.హెచ్.డి. పట్టం పొందిన వారు**

1. డా॥ మునిరత్నం పిళ్ళై - శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ
2. డా॥ ఏంజమూరి లక్ష్మి - ఆంధ్రయూనివర్సిటీ
3. శ్రీమతి నాగలక్ష్మి - (ఎం.ఫిల్)

# నా స్మృతి పథంలో

- సందూరి రామకృష్ణమాచార్య

కొన్ని కొన్ని ముఖ్య సన్నివేశమ్ములే
జ్ఞాపకమ్ము రావు; సమయమునకు
బ్రతుకు గడుచుకొలది ప్రాథమ్యములు కూడ
ఉండు చెదర కుండ గుండె కొన్ని.

ఇప్పుడు నావయస్సు 81 సంవత్సరాలు. నా జీవితంలో ఎన్నో విషయములు మరచి పోయాను. కొన్ని చెదురు మదురుగా జ్ఞాపకం ఉన్నాయి లీలగా.

ఒకసారి అమలాపురంలో అష్టావధానం చేసేటప్పుడు నన్ను పృచ్ఛకుడు వేసిన ప్రశ్న.

"అవధానిగారూ! మీ స్మృతి పథాన తొలి సన్నివేశం గుర్తుకు తెచ్చుకోగలరా? ప్రయత్నించండి"

అది గడ్డుప్రశ్న; అది అవధాన సభ. కోరుకుంది నేను అప్పుడు చెప్పిన పద్యం.

**"పాటలు పాడి నన్ను పసిబాబును ఊయలలోన ఊచుచున్**
**ఆటలు నేర్పు దాదిని రహస్యముగా పొదరింటిలోనికిన్**
**పైట చెరంగుపట్టి పెరవాడెవడో తరలించు దృశ్యమున్**
**మాటలు వచ్చినంతటనె మాతకు చెప్ప దలంచినాడనే"**

ఆ పృచ్ఛకుడు అన్నాడు "అవధానిగారూ మీ కొంటె సమాధానం నేను కూడా మెచ్చుకుంటున్నాను. నేను కోరేది అతిశయోక్తి లేని అచ్చమయిన సత్యం. ఈ సారి చెప్పండి అట్టి ఉత్పలమాలతో 'ఆ'టకార' ప్రాసంతో. అప్పుడు నేను ఆశువుగా చెప్పిన పద్యం.

**స్ఫోటక బాధచే ఒడలు సోలి పరుంటిని తల్లి ప్రక్కలో**
**మాటికి మాటికిన్ మరల మంచముపై కెగ్రబాకు-తేలు-నన్**
**వ్రేటును వేయకుండ తన వ్రేళులతో విదలించి - యెన్నియో**
**కాటులు తిన్న తల్లి కృప-కారణ జన్ముడనై తరించెదన్**

ఆసత్యం సభను మిక్కిలి ఆకర్షించింది. తల ఊపుతూ ఒక సదస్యుడు లేచి తన చేతి ఉంగరం నా చేతికి తొడిగాడు. హర్షధ్వానాలమధ్య -

**అమ్మ**

మా అమ్మగారి ప్రేమ నాకు అనుభవామ్రేడితం

యావత్ ప్రపంచ చరిత్రను ఉత్పాత లూపిన అర్థశాస్త్రమే మానవజీవితమునకు పునాది అనే సందేశం అందించి "మార్క్స్" మాతృహృదయాన్ని విస్మరించాడు. మార్క్స్ మనీషి సిద్ధాంతం మాతృప్రేమకు వర్తించదు. తథా - శ్రీ శంకరాచార్యుల వారు అన్న

"జగన్మిథ్యా' సిద్ధాంతం కూడ తల్లిప్రేమకు వర్తించదు. నన్ను - చుట్టుప్రక్కలవారు - "అమ్మగత ప్రాణం" అనే వారు. తల్లి ప్రేమకు నేను చిరకాలం నోచుకోలేదు. నా పదునారవ ఏట తల్లి మరణించింది. నాజీవితంలో ప్రాతః స్మరణీయులు నా మేనమామ **ఆత్మకూరి గోవిందాచార్యులుగారు.** నన్ను చేరదీసి విద్యాబుద్ధులు గరిపి కాపాడినారు. ఆయనకు పిల్లలు లేరు. ఆయన తల్లి నా అమ్మమ్మ సుభద్రమ్మగారు. నన్ను తల్లి లేని లోటు లేకుండ పెంచి పెద్దవాడిని చేసింది. ఆ విధంగా నేను మా తండ్రిగారు శ్రీ శోభనాద్ర్యాచార్యుల వారికి దూరమైనాను. ఒకే ఊరు ఏలూరులో ఉన్నా నేను మేనమామగారి ఇంటిలో ఉండేవాడను. మానాన్నగారికి వీర రసం అంటే ఇష్టం. నెపోలియన్‌సప్తాహం నిర్వహించారు. విస్సన్నపేటలో ఆయన ఠాణాదారుగ ఉద్యోగంచేసినప్పుడు. 1936లో మానాన్నగారికి నేను వ్రాసిన నాటకం **ఛత్రపతి శివాజీ** అంకితం చేశాను. ఆయన అవసానకాలంలో సర్వ సేవలు చేశాను 1970లో.

నా కుటుంబం అంటే 1939 నుండి నా మేనమామ ఆత్మకూరి గోవిందాచార్యులగారి ఇల్లే. ఆయన స్వాతంత్ర్యయోధుడు. గాంధీమహాత్ముని అనుచరుడు. **"సత్యాగ్రహి"** పత్రికా సంపాదకుడు. సంపన్నుల ప్రతినిధిగా 1940లో శాసన మండలి సభ్యుడుగా ఎన్నికైనారు. పశ్చిమగోదావరినుండి గోవిందాచార్యుల వారికి నేను

వ్రాసిన కావ్యం. **తారా తోరణం** అంకితంచేశాను. ఆయన నన్ను పుత్ర నిర్విశేషునిగా చూశారు. ఆయన చాలయేండ్లు అఖిల భారత కాంగ్రెసు సభ్యుడు. అందుచే భారతదేశంలో కాంగ్రెసు అగ్రనాయకులు పలువురితో గాంధీ, పటేలు, నెహ్రూ, కృపలాని, పట్టాభి, ప్రకాశం, నేతాజీ ప్రభృతులతో నాకూ ప్రత్యక్ష్య పరిచయ భాగ్యం లభించింది. చెన్నపురి సందర్శించినపుడు 1946 జనవరి 21వ తేదీన గాంధీమహాత్మునకు **'అర్ఘ్యాంజలి'** సమర్పించాను. నా పద్యాలు ఆంధ్రపత్రిక ముఖపత్రంలో ప్రచురింపబడ్డాయి. నేను 1921లో పుట్టాను. మా అమ్మనాకు పట్టుగోచీ పెట్టి ఉయ్యాలలో పడుకోబెడితే చెరసాలనుండి వచ్చిన మామేనమామగారు అది తీసేసి ఖద్దరు గోచీ పెట్టారట. నాకు పరిశుద్ధ ఖద్దరు ధారిగా పేరు ప్రతిష్ట పెరిగింది. గాంధీ యుగంలో దేశభక్తి వాతావరణంలో ఉన్న అందరూ ప్రధానంగా దేశభక్తునిగా కవిగా గౌరవంగా చూచేవారు. నా ఆ పరివేషం నేడు పొడిపొడి మాటలతో చెప్పరానిది. నేను నివసించింది ఆ 'మరోప్రపంచంలో'

"ఎందరో మహానుభావులు

అందరకును వందనములు" అన్నాడు మహానుభావుడు త్యాగరాజు. నా దృష్టిలో మహాత్ముడు గాంధీ ఒక్కడే. ఆమహాత్ముని శిష్యుడను నేను.

ఆనాటి నా గర్వం తలచుకుంటే నేడు నేను సిగ్గుతో తలవంచుకొనుచున్నాను. నేను దేశభక్తుడను. కవిని అని మనసారా నాడు నమ్మినాను. ఉన్మాదప్రాయమైన నామానసిక భ్రాంతిని తొలగించుటకు ఎవరూ ప్రయత్నించలేదు ఒక్క బెజవాడ గోపాలరెడ్డిగారు తప్ప. నాకు గర్వభంగం చేయటానికి ఆయన ప్రయత్నించి విఫలుడు అయ్యారు. నేను ఎదిరించి నాకు జానెడు ఉంటే ఆయనకు మూరెడు గర్వం ఉందని అధిక్షేపించాను. ఆవిధంగా చాలా కాలం బలవద్విరోధం తెచ్చిపెట్టుకున్నాను.

## నెల్లూరులో తిక్కన పురస్కారం

నేను తిక్కనపైౖ డాక్టరేటు పట్టం పొందిన ప్రథముడను. ఆపురస్కారం నాకు ఇవ్వమని పలువురు బెజవాడ గోపాలరెడ్డిగారికి సూచించారు. శ్రీ ముదివర్తి కొండమాచార్యులుగారు ఆసూచన చేసినపుడు బెజవాడ గోపాలరెడ్డిగారు కన్నులు చేతులతో మూసుకొని మౌనంగా ఉండిపోయారని కొండమాచార్యులువారు ఆశ్చర్యంతో నాకు చెప్పారు. శ్రీబెజవాడ గోపాలరెడ్డిగారు బ్రతికి ఉండగా నాకు ఆ పురస్కారం రాదని అనుకున్నాను. అయితే ఆయన కొన్నినాళ్ళకు పెద్దమనస్సు చేసుకొని ఎట్టకేలకు తిక్కన పురస్కారం నాకు ఇచ్చారు. శ్రీబెజవాడ గోపారెడ్డిగారే విశాల హృదయుడు అని ఋజువైంది. 1984లో అనుకుంటాను.

నా గర్వాగ్నికి ఆజ్యం పోసిన మొదటి వ్యక్తి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు. వారు 1939లో బెజవాడ యస్.ఆర్.ఆర్.కళాశాలలో నాకు తెలుగులో ప్రత్యక్ష గురువు. నేను పద్యాలపోటీలో వ్రాసిన పద్యం.

**"గోదావరికి కల్కి కుల్కుల నాట్యవి**<br>
**న్యాసములు నేర్పె నన్నయ కవి;**<br>
**తెలుగు దనము వాల్ గనుల అంచుల నింప**<br>
**తెలుగు వాణికి నేర్పె తిక్కన కవి**<br>
**మందార మకరంద మాధుర్యముల తెల్గు**<br>
**పొలముల పండించె పోతనకవి;**<br>
**స్వర్గ లోకమునుండి పారిజాతము దింపి**<br>
**తెలుగు సాహితి నాటె తిమ్మన కవి;**<br>
**మువ్వ గోపాలు చిన్నారి మురళితో**<br>
**తాండవింపగ చేసె క్షేత్రయ్య గీతి;**<br>
**తెలుగు హృదయాల తంబురా తీగె మీటి**<br>
**అమృత రస తరంగిణి చేసె త్యాగరాజు."**

సభలో చదివి వినిపించి "మూడుగంటల వ్యవధి చిరంజీవి ఆచార్యులు ఈ పద్యం వ్రాశాడు. మూడునెలల వ్యవధి ఇచ్చినా నేను ఇంతటి మృదుమధుర పద్యం వ్రాయలేను." అన్నారు.

అది విశ్వనాథ వారి ఔదార్య హృదయం అయితే ఆదేశికోత్తమ స్వామి చేసిన ప్రశంస నిజమని నేను భ్రమించినాను.

1939లో తెలుగు ఆనర్సులో చేరాను. 1940లో నాకు ఆంగ్లంలో Sir George Stanlee Prize సర్‌జార్జి స్టాన్‌లీ

బహుమతి వచ్చింది విశ్వవిద్యాలయంలో ఆంగ్లంలో ప్రప్రథముడుగా వచ్చినందుకు. ఆపరీక్షలో గణితం, ఆర్థికశాస్త్రం, భౌతికరసాయన శాస్త్ర విద్యార్థులు అందరూ ఉన్నారు.

నా గర్వం ఇనుమడించటానికి అది మరొక కారణం. 1942లో ఎం.ఏ పట్టం పొందగానే నాకు ఆంధ్ర క్రైస్తవ కళాశాల (గుంటూరులో) తెలుగుశాఖలో ఉద్యోగం వచ్చింది. బహుశా నాకు ఆంగ్లంలో వచ్చిన బహుమతి కారణం.

తదుపరి చెన్నపురి విశ్వవిద్యాలయంలో శ్రీకోరాడ రామకృష్ణయ్యగారి పర్యవేక్షణ క్రింద తిక్కనపై పరిశోధన చేశాను.

**1945 భీమవరం కళాశాలలో** ప్రాచ్యశాఖాధిపతిగా ఉన్నత పదవి నాకు లభించింది. అప్పుడు నావయస్సు 24 సంవత్సరాలు. హెచ్చుజీతం. కాలం కలిసివచ్చి మొట్టమొదటి సారిగా ఏలూరు భీమవరం కళాశాలలలో హెచ్చు శాతము 1945లో ప్రవేశపెట్టినారు. అందులో నా ప్రతిభ సామర్థ్యం ఏమీ లేకపోయినా అనుబంధ కళాశాలల ఉపన్యాసకులలో ఆవిశేషగౌరవం లభించింది. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆంధ్రవిశ్వకళాపరిషత్తు నేత నా కావ్యం **తారాతోరణము**నకు శీర్షిక వ్రాశాను. అది ఒక ఘనత నేను వ్రాసిన ధర్మచక్రం నాటకం కృష్ణాపత్రికలో వారంవారం ప్రచురింపబడింది. కళాప్రపూర్ణ డాక్టరు పొన్నపల్లి సుబ్రహ్మణ్యంగారు నా నాటకాలు పలుచోట్ల ప్రదర్శించారు. నన్ను ఒక 'కవీశ్వరుని'గా మన్నించేవారు. వారు నాకు తల పెట్టిన సన్మాన సభకు అధ్యక్షుడు పింగళి లక్ష్మికాంతంగారు. సరిగా ఆనాడే చెళ్లపిళ్లవెంకట శాస్త్రిగారు దివంగతులైనారు. ఆ సభలో పింగళి వారన్న మాట 'ఇంతవరకు నేను చెళ్లపిళ్లవారి శుష్యుడనుగా బ్రతికినాను. మా గురుదేవులు అస్తమించారు. ఇక మీద నేను శ్రీనండూరి రామకృష్ణమాచార్యుని గురువునని చెప్పుకోగలను'. అప్పుడు భీమవరంలో కవి అంటే నేనే నని నేను అనుకునేవాడిని. బహుశా కొందరు ప్రజలు ఆ భ్రమలో పడేవారు. భీమవరంలో 1945 నుండి 1955 వరకు ఉన్నాను.

భీమవరంలో నేను వ్రాసిన గ్రంథం **కవిత్రయము**కు తెలుగు భాషా సమితివారి పురస్కారం 1954లో లభించింది.

**1945-46లో శ్రీ పోణంగి శ్రీరామ అప్పారావుగారు** (తదుపరి తెలుగు అకాడమీ అధినేత) భీమవరం కళాశాలలో తెలుగు శాఖలో ట్యూటరు. ఆయనకు ప్రభుత్వంలో ఉద్యోగం వచ్చింది.ఆయనను నేను అడిగాను 'మీవంటి సమర్థుని ఎవరినైనా మీపదవికి సూచించండి' అని. శ్రీఅప్పారావుగారు శ్రీదిగుమర్తి సీతారామ స్వామిగారి పేరు సూచించారు. నేను శ్రీస్వామికి ఉద్యోగంఇచ్చాను. శ్రీఅప్పారావు గారి మంచితనమునకు అది ఒక నిదర్శనం.

ఒకసారి నన్ను ఒక మిత్రుడు ప్రశ్నించాడు. "అంత పెద్ద ఉద్యోగం అధికార భాషాసంఘం అధ్యక్షపదవి మీకు ఎట్లా లభించింది?" నిజానికి ఆ ప్రశ్నకు సమాధానం నాకు తెలియదు. నేను చెప్పిన సమాధానం...'శ్రీ దిగుమర్తి సీతారామస్వామికి నేను యోగ్యత గుర్తించి ఉద్యోగం ఇచ్చి సాయం చేశాను. నేను చేసిన ఆ పుణ్యం గుర్తించి భగవంతుడు నాకు సాయం చేశాడు'.

అట్లాగే పలువురికి యోగ్యులకు నేను ఉద్యోగాలు ఇచ్చాను. సిమ్మట

**రాయల సీమ**

అనంతపురం ప్రభుత్వ కళాశాలలో తొమ్మిది సంవత్సరాలు. 1955-1964 వరకు తెలుగు శాఖాధిపతిగా గెజిటెడ్ ఉపన్యాసకపదవి నిర్వహించాను. అప్పుడు నా దగ్గర పనిచేసిన జి.యస్.రెడ్డి గారు. తదుపరి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాధినేత అయ్యారు. రాయలసీమలో పలుప్రాంతాలవారు నన్ను సాహితీ సభలకు ఆహ్వానించేవారు. అనంతపురం నివాసం నా వ్యక్తిత్వాన్ని సానపెట్టింది. ఆ విధముగా శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారితో ప్రగాఢ పరిచయం ఏర్పడింది. అనంతపురం రావడంలో మాయింటికి మూడవ ఇంటిలో పక్కనే రాళ్లపల్లి గోపాలకృష్ణమా చార్యులవారు శ్రీ అనంతకృష్ణశర్మగారి అన్నగారు. ఆయన కొడుకు ఉండేవాడు.

అన్నగారు పాండిత్యంలో ప్రతిభలో, తమ్ముడు తీసిపోడు. 'వసుచరిత్ర' గూర్చి ఆయన ప్రామాణిక ప్రసంగాలు చేసేవారు. వారితో నన్ను తరచు పెనుకొండ తీసుకొనివెళ్ళేవారు. ఒక విశేషం- పెనుకొండలో నాకు శ్రీపుట్టపర్తి శ్రీనివాసాచార్యులు- సరస్వతీపుత్ర పుట్టపర్తి నారాయణాచార్యులు తండ్రి గారితో పరిచయం ఏర్పడింది. పుట్టపర్తి నారాయణాచార్యులుగారు సుగృహీత నామధేయుడు. అయితే ఆయన తండ్రిగారికి రావలసిన కీర్తి రాలేదు. ఆయన వ్రాసిన చాటువులు వేల సంఖ్య. అయితే అవి అచ్చుకాకపోవటం ఆంధ్రుల దురదృష్టమే. ఆయన నోట విన్న ఒక చాటువు నాకు కంఠస్థంగా నిలిచింది.

బొబ్బిలి రాజట! ఎవరో
దబ్బర నా కొడుకు! వాడి తస్సా దియ్యా;
అబ్బుడి సొమ్మేమిచ్చెను
సెబ్బరగా గవర్నమెంటు స్కేలొనరించన్.

పెనుకొండ సబ్‌కలెక్టర్ ఆర్వెల్ దొరఫై ఆయనను పద్యాలు రాయమన్నారు. ఆయన చేసిన చమత్కారం. ఉత్తర రామచరిత్ర పీఠికలో కంకంటి పాపరాజు కవి ఆర్వేల నియోగులను ప్రశంసిస్తూ గొప్ప సీస పద్యాలు వ్రాశారు. 'ఆర్వేల వారు' అని. దానిని హార్వేలు వారు అవి మార్చి చదివారు శ్రోతల హర్షధ్వానాల మధ్య. నాకు స్వప్నంలో అయినా శ్రీనాథుని చూడాలని శ్రీనాథునితో మాటాడవలెనని కోరిక ఉండేది. శ్రీపుట్టపర్తి శ్రీనివాసాచార్యుల వారిని చూచి వారితో మాటాడిన పిమ్మట ఇక శ్రీనాథుని చూడలేకపోయానన్న విషాదం అంతరించింది. వారి పుత్రరత్నం నారాయణాచార్యుల వారిని తరచు కలుసుకున్నాను. ఆయనను చూచినపుడు నాకు ఆనంద తన్మయత్వం కలిగింది. ఆయన తండ్రి శ్రీపుట్టపర్తి శ్రీనివాసాచార్యులవారిని చూచినప్పుడు ఆశ్చర్య చకితత్వం కలిగింది. విశ్వనాథ సత్యనారాయణగారికి పుట్టపర్తి నారాయణాచార్యుల వారికి మధ్య కొన్ని పోలికలు వున్నాయి. ఇరువురు గర్విష్ఠులుగా ప్రసిద్ధి కెక్కారు. ఆ అభిప్రాయం స్థూల దృష్టికి కొంత నిజం కావచ్చు; సూక్ష్మదృష్టితో చూస్తే ఇరువురు ఆంతర్యంలో వినయ విద్యాధురంధరులు.

శ్రీరాళ్లపల్లి అన్నదమ్ములను చూడ ముచ్చటగా ఉండేది. శ్రీరాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు తిరుపతిలో ఉండేవారు. నేను తరచు తిరుపతి వెళ్లేవాడిని. వారి ఆతిథ్యం నాకు అనుభవామ్రేడితం, గోధుమ రొట్టెలు అరటి చక్కర పచ్చడి వారికి ఇష్టం. ఆ రుచి నేనుకూడ మరిగినాను. శ్రీరాళ్లపల్లి వారి 'శతజయంతి'. అనంతపురంలో జరిగినప్పుడు నన్నే ఆ సభలకు అధ్యక్షునిగా పెట్టారు.

రాయలసీమలో నాకు పలువురు శిష్య ప్రముఖులు ఏర్పడ్డారు. వారిలో ఒక ఏకలవ్య శిష్యుడు 'కలుగోట్ల విజయాత్రేయ కవి'. అతని పద్యకవితలో జలపాత సదృశమైన దూకుడు ఉంది. అతను ఎన్నో పద్యకావ్యాలు వ్రాశాడు. ప్రతికావ్యంలో 'గురుస్తుతి'గా నామీద కొన్ని పద్యాలు వ్రాశాడు. నేను పుట్టి పెరిగింది కృష్ణాగోదావరి మధ్య సీమ. కర్నూలు జిల్లాగని యెక్కడ? విజయాత్రేయ కవి నన్ను గురువుగా అభివర్ణించడం నాలో ఆత్మ ప్రత్యయం కలిగించింది.

రాయలసీమ సగటు పౌరునిలో సహృదయత హెచ్చు. చిత్తశుద్ధి హెచ్చు. నాగరికత కొంత తక్కువ. సాగరతీరంలో ఆంధ్రసీమలో నాకరికత హెచ్చు. తెలుగుదనం రాయలసీమలో హెచ్చు. తెలుగు నుడికారపు వంపు సొంపులు రాయలసీమ వ్యవహారభాషలో తామర తంపరలు. నా రాయలసీమ నివాసంలో పాత తెలుగు పలుకుబడంత స్వారస్యం గ్రహించగలిగినాను పెద్దన్న వర్ణించిన

**'ప్రత్యూష పవనాంకురాలు'** రాయలసీమవారికి అనుభవామ్రేడితములు. సాగరతీరముల చెమట ఎక్కువ. రాయల సీమ వాసయోగ్యమైనది. రాయలసీమ పౌరులు గుండెలలో నేటికి కూడా అదృశ్యంగా అష్టదిగ్గజ కవులు వర్ధిల్లిన భువన విజయం దాగి ఉన్నట్లు అనిపిస్తుంది. అనంతపురంలో కల్లూరి సుబ్బారావుగారితో నాకు ప్రగాఢ పరిచయం ఏర్పడింది. కల్లూరి వారి శిరము చుట్టు

అదృశ్యంగా శ్రీకృష్ణదేవరాయ కిరీట పరివేషాలు క్రమ్ముకొని ఉండేవి. శ్రీపప్పూరి రామాచార్యులుగారు పరిహాస రసికుడు.

**ఆంధ్రజాతీయగీతం** అన దగిన మా తెలుగు తల్లికీ మల్లెపూదండ. పాట వ్రాసిన శ్రీశంకరంబాడి సుందరాచార్యులుగారితో నేను చిత్తూరులో ఉన్నప్పుడు 1965-66లో పరిచయం ఏర్పడింది. హైదరాబాదులో ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలు జరిగినప్పుడు నేను విశాఖపట్నం ప్రభుత్వ కళాశాలకు అధినేతను. నన్ను ఆహ్వానించారు. 'మాతెలుగు తల్లి ' పాట పాడేందుకు టంగుటూరి సూర్యకుమారిని లండను నుండి రమ్మని ఆహ్వానించారు. ఆపాట వ్రాసిన కవి సుందరాచారిని ఆహ్వానించలేదు. అయితే కవిగారు అభ్యాగతుడుగా సికింద్రాబాదు మాఇంటికి వచ్చారు. ఆయనను నాకారులో ప్రపంచ తెలుగుమహాసభలకు వెంట పెట్టుకొని తీసుకొని వెళ్ళి విద్యామంత్రి శ్రీమండలి వెంకట కృష్ణరావుగారికి పరిచయం చేసి నాజన్మ ధన్యమైనట్లు సంతోషించాను. పలువురు 'మాతెలుగు తల్లి' పాటను ఘాటుగా అధిక్షేపించారు. శ్రీసుందరాచారి గారు నాతో అంతరంగికంగా అన్నమాట. 'ఆపాట సినిమాకోసం వ్రాశాను ఆ దర్శకుడు తిరస్కరించాడు. అంతకంటె మంచిపాట మీరు వ్రాయగలరని నాఅభిప్రాయం. మీరు వ్రాయాలి, ఒకటి రెండు సార్లు ఆయన మీరు పాట వ్రాశారా? అని ప్రశ్నించారు.

నా సమాధానం "నేను పలుసారులు తెలుగు తల్లిపై మంచి పాట వ్రాయాలని ప్రయత్నించాను గాని 'మాతెలుగు తల్లికి మంగళారతులు' అనే పాటను మించలేకపోయాను." ఆయన నామాటలకు ఎంతో సంతోషించి నా సహృదయతను పొగడినారు. 1998లో నేను తెలుగు తల్లిపై పాట వ్రాశాను గాని శ్రీసుందరాచారి గారు అప్పటికే దివంగతులైనారు. నా 'తెలుగుతల్లి' పాటకు భవ్యకవితావేశం కల్పించిన కవి శ్రీ శంకరంబాడి సుందరాచారిగారిని కృతజ్ఞతతో ఇపుడు స్మరించుచున్నాను.

నాకు ఇష్టమైన కావ్యనిర్వచనం 'వాక్యం రసాత్మకం కావ్యం' నేను వ్రాసిన శ్లోకము

**'వాక్యం రసాత్మకం కావ్యం**
**తథా శబ్దో రసస్రువుః**
**ఏకాక్షరం రసస్నిగ్ధం**
**కావ్యం భవతే న సం శయః'**

నారచనకు

మా తెలుగు తల్లికి పాట ఆధారం.

చిత్తూరులో ప్రభుత్వ సాంస్కృతిక శాఖ శ్రీసుందరాచారి గారికి సన్మానం చేశారు. ఆనాడు ఆ సభాపతిగా ఉండే అవకాశం అధికారిగా పి.యస్.ఆర్. అప్పారావుగారు నాకు అనుగ్రహించారు.

తిరుపతి తిరుమల దేవస్థానం వారు నేను ఆంగ్లంలో వ్రాసిన Maha Bharata ప్రచురించారు. ఆ సమయంలో నాకు ప్రత్యక్ష శిష్యుడుగా అంతేవాసిగ ఉన్నవాడు (1984లో) శ్రీ మాడుగుల నాగఫణిశర్మ- రాయలసీమ తాడిపత్రి వాస్తవ్యుడు. రాయలసీమపై అనుభవ పూర్వకంగా నేను రాసిన పద్యం.

## క్షామము దాపురించి...

క్షామము దాపురించి పలుసారుల చచ్చెను, జంతు సంతతుల్
వేమ్మరు చచ్చినారు ప్రజ వేనకువేలు చరిత్ర చాటునన్
క్షామము లెన్ని వచ్చిన రసజ్ఞత ఇంచుక చావలేదు జ్ఞా
నామృత దృష్టికిన్ కొరత నందని రాయలసీమలోపలన్

**1976లో** నేను కాకినాడ పీఠికాపురాధీశ్వర కళాశాల అధినేతగా ఉద్యోగం విరమణ చేసి సికింద్రాబాదు స్వగృహం చేరుకున్నాను.

**గో.రా.శాస్త్రిగారు** ఆనాటి ఆంధ్రభూమి సంపాదకులు గోరాశాస్త్రిగారి ప్రోత్సాహంతో ఆంధ్రభూమిలో **పన్నీటి జల్లు** శీర్షికతో వ్యాస పరంపర వ్రాశాను. అంతకుముందు గో.రా.శాస్త్రిగారు తెలుగు స్వతంత్ర సంపాదకుడుగా ఉన్నప్పుడు నేను వ్రాసిన ప్రహసనం.

**తెలుగు గడ్డ** ఆపత్రికలో వేశారు. నా హెచ్చరిక "ఈప్రహసనంలోని హాస్య వాక్యాల వెనుక, నాకన్నీటిబిందువులు మారు వేషములో దాగివున్నాయని నా విన్నపం."

ఆ ప్రహసనం యావదాంధ్రంలో మారుమూల పల్లెల్లో కూడా వందలు వేల సార్లు ప్రదర్శింపబడినది. తెలుగు స్వతంత్రవార్షిక సాహిత్య సమీక్షలో 'తెలుగు గడ్డ' ఉత్తమ రచనగా శ్రీవాత్సవగారు ఎన్నిక చేశారు. శ్రీకూర్మావేణుగోపాలనాయుడుగారు ఆంధ్రనాటిక అకాడమీ అధ్యక్షులు తెలుగుగడ్డ + (ఆలీముఠా- శ్రీకొప్పరపు సుబ్బారావుగారి రచన) ఉత్తమ నాటకములు అని ప్రశంసించారు.

**ఆంధ్రభూమిలో** శ్రీగోరా శాస్త్రిగారు ప్రచురించన నాప్రహసనం అభినవ కురుక్షేత్రం పలుచోట్ల ప్రదర్శింపబడింది. శ్రీరావిరంగారావుగారు ఆనాటికను ప్రశంసించారు. మహబూబ్‌నగరంలో దోకూరి రాజేశ్వరరావుగారు ఆనాటకం ప్రదర్శించినారు. సన్మానం చేశారు. నేను జన్మించిన కృష్ణాగోదావరి సీమ ఎక్కడ? మహబూబ్ నగర్ ఎక్కడ? ఆ నాటక సంగీత దర్శకుడు నరహరి రాజుగారు ఒక కావ్యం నాకు అంకితం చేశారు.

## శ్రీ పొన్నపల్లి సుబ్రహ్మణ్యంగారి జన్మదినోత్సవం

డాక్టరు పొన్నపల్లి సుబ్రహ్మణ్యం గారి 55వ జన్మదినోత్సవం 1965లో నరసాపురంలో జరిగింది. ఆయన ఆనాడు నరసాపురం పురపాలక సంఘాధ్యక్షుడు. ఆ సందర్భంగా **భువన విజయం** జరిగింది. అందులో శ్రీ దివాకర్ల వెంకటావధాని - దాశరధి - కరుణశ్రీ - డాక్టర్ వివియల్ నరసింహారావు - శ్రీవావిలాల సోమయాజులు- జంధ్యాల నారాయణ శాస్త్రి ప్రభృతులు పాల్గొన్నారు. నటిగా శ్రీమతి కోటేశ్వరి పాల్గొన్నారు.

ఆనాడు నేను (నండూరి రామకృష్ణమాచార్య) వ్రాసిన నృత్య నాటికలు

1. జ్యోత్స్నాభిసారిక 2. గోదావరి

ప్రదర్శింపబడ్డాయి. అభినేత్రి సావిత్రి గోదావరిగా వేసింది. సభాభవనం క్రిక్కిరిసి పోయింది.

ఆ భువన విజయం "సభూతో భవిష్యతి" - అని ఆస్థానకవి శ్రీ దాశరధి - హైదరాబాద్‌లో రవీంద్ర భారతిలో ఒక ఉగాది నాడు జరిగిన కవి సమ్మేళనంలో ఉద్ఘాటించారు. డాక్టర్ పొన్నపల్లి సుబ్రహ్మణ్యం గారు. శ్రీ కృష్ణ దేవరాయల పాత్ర వేసి అష్టదిగ్గజ కవులను సన్మానించారు. సుప్రసిద్ధ చలన చిత్ర నటీమణి "అంజలి" ముఖ్య అతిథి.

## శ్రీ యస్.పి.వై. రెడ్డిగారు

నా శిష్యుడు - "కవి" - శ్రీ కలుగోట్ల విజయాత్రేయ శ్రీ యస్.పి.వై. రెడ్డిగారి ఆస్థానకవి ..... అతని వలన నాకు నంద్యాల నంది పైపుల దొర యస్. పి.వై. రెడ్డి గారితో పరిచయం ఏర్పడినది. శ్రీ రెడ్డి గారికి నా తెలుగు పద్య శిల్పం అంకితం చేశాను.

ఆయన **ఆంధ్ర కవితా సదస్సు**కు కూడా భూరివిరాళాలు ఇచ్చారు. ఆయన దానకర్ణుడు. ఆయనను నెఅదాతగా గుర్తించి చెన్నపురి ఆంధ్ర మహాసభవారు పురస్కారం అందించినారు.

## ఒక విచిత్ర స్వప్న గాధ

భీమవరం కళాశాలలో నేను తెలుగు శాఖకు అధినేతను. ఆశాఖలో పని చేసినవారు ఉద్దండ పండిత ప్రకాండులు. శ్రీ పోణంగి శ్రీరామ అప్పారావు, శ్రీ పోలాప్రెగ్గడ సత్యనారాయణమూర్తి, శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తి, శ్రీ నందుల గోపాల కృష్ణమూర్తి ప్రభృతులు.

శ్రీ దిగుమర్తి సీతారామ స్వామి, శ్రీ చిలుకూరి వీరభద్రశాస్త్రి, శ్రీ దర్భా సర్వేశ్వర శాస్త్రి ప్రభృతులు నాకంటే జ్ఞానవృద్ధులు. వయోవృద్ధులు కూడ. అయితే

వారు నా యెడ నిష్కళంక విధేయత చూపేవారు. కారణం బహుశః వారికి ఉద్యోగం ఇవ్వటంలో నేను ఏకైక నిమిత్తమాత్రుడను కావటమే. ఏతత్ శాఖాధిపత్యం నాకు ఒక విచిత్రమైన అనుభూతి. నాకంటే పెద్దలైన వారిపై పెత్తనం! అప్పుడప్పుడు నాకు అనుపించేది - **'రాజ్యాంతే నరకం ధ్రువం'** అన్నారు పెద్దలు. నేను ఏ నరకంలో పడిపోతానో!

ఒకనాడు ఒక విచిత్ర స్వప్నం వచ్చింది - చాలా రోజులు గడచిన పిమ్మట. నేను మరణించాను. సుఖనిద్రలోనే. నా ఆత్మకోసం - విష్ణు భటులు వచ్చారు. యమకింకరులూ వచ్చారు. నాకనుల ముందరనే యుద్ధం జరిగింది. విష్ణు భటులు ఓడిపోయి పారిపోయారు. గెలిచిన యమకింకరులు నా దగ్గరకు వచ్చి - నన్ను నరకలోకానికి రమ్మన్నారు. నేను వారితో వాదించాను. నా గొప్పతనం అభివర్ణించి వారికి చెప్పాను. యమకింకరులు అన్నారు.

"మేము సేవకులం. మీరు గొప్ప వారే కావచ్చు. మీ కోసం నరకలోకాధిపతి సమశీత విమానం పంపించారు. దయచేసి అక్కడకు వచ్చి మీ వాదం వినిపించండి."

నేను - సమశీత విమానం ఎక్కి నరకంలో దిగాను. అక్కడ ఉన్నవి ఆకాశం అంటు హర్మ్యములే. నేను యమకింకరులను అడిగాను. "ఇదేమిటి? నరకలోకం ఇంత అందచందాలలో ఉన్నదేమిటి? ఆహా ఏమి విమానాశ్రయం? ఏవీ సలసల కాగే తైల కుండలో? ఎక్కడున్నారు మీ యమధర్మరాజు?"

నరక భటులు చెప్పిన సమాధానం

**విశ్వ విప్లవ విజ్ఞాన వీర సమితి**
**నరకవాసులు స్థాపించినారు చేరి;**
**విప్లవమ్ము వర్ధిల్లె దిగ్విజయమే మేచు**
**ప్రాణముల్ వీడె యమధర్మరాజు గారు.**

**పాతాళమును అంటు లోతైన బురదలో**
**అగ్నిగోళాల్ వేసి ఆర్పినారు!**
**నదుల నాజ్ఞాపించి నడల మార్చి క్రొత్త**
**పొలములకు పురుడు పోసినారు!**
**స్వేదజలమ్మును సింహపీఠిని నిల్పి**
**పట్టాభిషేకమ్ము కట్టినారు!**
**విశ్వశాంతికి నవ్య విజ్ఞాన గరిమతో**
**పేనలొల్కగ పెండ్లి చేసినారు!**
**విశ్వవిప్లవ విజ్ఞాన వీరసమితి**
**విజయముల్ వాడి పోనట్టి విరుల వోలె**
**విశ్వచరిత మకుట మందు వెలుగు చుండు**
**దశదిశల్ పులకించు నెత్తావు లొలికి.**

పిమ్మట - నేను 'అభినవ' చిత్రగుప్తుని ముందు నిలువ వలసి వచ్చింది. ఆయన చివరకు అన్నమాట - "సరే - యమకింకరులు నిన్ను నరకమునకు తీసుకొని రావటం తప్పు అని వాదించుచున్నావు. మా చిట్టాలు అవర్జాలు అన్ని కాగితాలు విప్లవంలో దగ్ధమైపోయాయి. నీవు చేసిన ఘనకార్యాలు కొన్ని చెప్పు. నీవు ఎంత పుణ్యం ఆర్జించిందీ లెక్క కట్టగలను" నా సమాధానం మా సంభాషణ ఈ క్రింద పొందుపరచుచున్నారు.

"నేను గొప్పకవిని" - "గొప్పకవులు ఎందరో నరకానికి వచ్చారు.

నేను పండితుడనని - పరోపకార పరాయణుడను అనీ పెద్ద ఉద్యోగాలు చేశాననీ చెప్పాను. ఆయన నవ్వాడు తలపంకించి. చిట్టచివరకు అన్నాను - "మహానుభావుడు శ్రీ దిగుమర్తి సీతారామస్వామికి - పండితోత్తముడు శ్రీ చిలుకూరి వీరభద్రశాస్త్రి గారికి సూర్య రాయాంధ్ర నిఘంటు విద్వాంసుడు శ్రీ దర్భా సర్వేశ్వర శాస్త్రిగారికి ఉద్యోగాలు ఇచ్చాను" ఆ అభినవ చిత్రగుప్తుడు - తల పంకించి, - అన్నాడు నాతో "స్వామీ మహానుభావుడూ శ్రీ దిగుమర్తి సీతారామ స్వామికి ఉద్యోగం ఇచ్చావు. ఉపకారాలు ఏ పాపాలను అయినా భస్మీపటలం చేయటానికి. సరే ఇక వినయం అలవరచుకో. పో భూలోకానికి వినయం వల్ల నీకు స్వర్గం రావచ్చు"

నాకు మెలకువ వచ్చింది.

ముఖ్యమంత్రి శ్రీ రామారావుగారు అధికార భాషా కమిషన్ అధ్యక్షునిగా నియమించినప్పుడు శ్రీ సీతారామ

స్వామికి నేను ఇచ్చిన ఉద్యోగ పుణ్యమే ఫలించింది అని మనసులో భావించాను.

**శ్రీ నందమూరి తారక రామారావుగారు**

1987లో ముఖ్యమంత్రిగా నున్న ఎన్.టి.ఆర్.గారు నన్ను అధికార భాషా కమిషన్ అధ్యక్షునిగా నియమించారు. నేను శ్రీవారికి ముక్కు మొగం తెలియని అపరిచితుడను. అయితే రామారావుగారికి నేను వ్రాసిన **"శిల్పమేఖల"** మిక్కిలి ఇష్టమని తెలిసింది. శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు కమిషను సభ్యుడు నాతో అన్న మాట - "అన్న గారూ - మీమీద రామారావుగారికి గల గౌరవ భక్తి ప్రపత్తులకు నేను ప్రత్యేక సాక్షిని. మీరు నిలిచి ఉంటే ఆయన కూర్చునే వారు కాదు. ఆయన నాపై చూపిన 'నిర్హేతుక జాయమాన కరుణ' నేను సదా కృతజ్ఞతతో స్మరింపదగినది. శ్రీ రామారావుగారికి ఒక కావ్యం అంకితం ఇవ్వమని డా॥ నాగభైరవ నాకు సూచించారు ఆయన స్థాయికి తగిన ఉద్‌గ్రంథం - ఏదైనా మంచి. ఇంతలో రామారావుగారు స్వర్గస్థులయ్యారు.

పిమ్మట నాకు ఒక సదవకాశం లభించింది. శ్రీ ద్రోణవల్లి రామమోహన రావుగారు అయిదారు లక్షలు వెచ్చించి ఒక బృహద్‌గ్రంథం - **"దేశ భాషలందు తెలుగు లెస్స"** సంకలనం చేశారు. నా సాయం కూడ కోరారు. ఆ బృహద్ గ్రంథం - దేశ భాషలందు తెలుగు లెస్స" స్వర్గీయ రామారావు గారికి అంకితం చేశాము.

నేను వ్రాసిన ఆ అంకితం పద్యాలలో మచ్చునకు ఒకటి రెండు -

**ఆంధ్ర జాతి కెవడు ఆత్మ గౌరవ ముద్ర;**
**ఆనవాలు తెచ్చి నట్టి ఘనుడు?**
**మేటి నాయకుండు మేధావి - తేజస్వి**
**రామరావు తెలుగు సీమలోన.**

**యావదాంధ్రమునకు జీవత్ పతాకమై;**
**తెలుగు వెలుగు సర్వ దిశల నింపి,**
**పట వరుండు బ్రదికె పవ్యాంధ్ర భోజుండు;**
**రామరావు సార్వభౌముడగుచు**

**ఆంధ్ర పద్యకవితా సదస్సు**

తెలుగులో పద్యం పగిలిన అద్దం అనీ - పద్యం చచ్చి పోయిందనీ' ప్రచారం కొనసాగింది. " నా వచన కవితల దుడ్డుకఱ్ఱతో పద్యం నడుం విరుగ గొడతా"నని ఒక ప్రబుద్ధుడు ప్రతిజ్ఞ చేశాడు. అయితే ఆ దుడ్డు కఱ్ఱే విరిగింది. పద్యం నడుం బెణక లేదు. పద్యకవిత పునర్జీవించాలనే ధ్యేయంతో

**ఆంధ్రపద్య కవితా సదస్సు :**

అవతరించింది. తొలి అధ్యక్షుడు శ్రీ కొండేపూడి సుబ్బారావుగారు. విశాఖ పట్టణం. ప్రస్తుతం "ప్రసన్న భారతి" పత్రికా సంపాదకులు. కార్యదర్శి - శ్రీశిష్ట్లా వెంకటరావుగారు. ద్వితీయ సమావేశం విజయవాడలో జరిగింది.

నండూరి రామకృష్ణమాచార్య (నన్ను) అధ్యక్షుడుగా ఎన్నిక చేశారు. తరువాత సమావేశం జంటనగరాలలో జరిగింది. తరువాత తునిలో జరిగింది. తిరిగి నన్నే అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. తొలినాటి నుండి నేటి వరకు కార్యదర్శి శ్రీ శిష్ట్లా వారే.

రంగంలో దిగిన తరువాత నేను గ్రహించిన అంశాలు.

1. తెలుగు పద్యం చిరంజీవి.
2. పల్లెటూళ్ళలో గూడ నేటికి పద్యాలు వ్రాసే వారు - చక్కగా ఛందోబద్ధమైన శిల్పసౌష్ఠవంతో సమస్యలు పూరించే కవులు వేలకొలది ఉన్నారు.
3. ఇది వచన కవితా యుగం అని కొందరు నోరు గల వారు అంటున్నారు.
   సంఖ్యాబలంలో పద్యకవులే హెచ్చు. ఈ మధ్య వెలువడిన కావ్యాలలో సంఖ్యలో పద్య కవితలే హెచ్చు.
4. అవధానాలు చురుకుగా సాగుచున్నవి. శ్రీమాడుగుల ద్విసహస్రావధానంలో శ్రోతలు ఒకనాడు 40 వేల మంది సంఖ్య దాటింది.

డాక్టర్ మేడసాని మోహన్ అవధానాలు సహృదయులను ఆకర్షించుచున్నవి.

శ్రీ గరికపాటి నరసింహారావుగారు ఈ బహుళాంధ్రోక్తి మయ ప్రపంచమును ఉఱ్ఱూతలూగించుచున్నారు.

మచిలీ పట్నంలో శ్రీ **రాళ్లబండి కవితా ప్రసాదుగారి** శతావధానమునకు శ్రోతలు తండోపతండాలుగా వచ్చారు. పై అవధానులు తమ అవధానాలలో నండూరి రామకృష్ణమాచార్య వ్రాసిన చిరుచిరు ఆటవెలదులు చదివి వినిపించారు. శ్రీ అయ్యగారి వెంకట్రామయ్య తుని నండూరి వారి పద్యాలో సహస్రాధిక సంఖ్యలో పుస్తకాపేక్ష లేకుండా కంఠస్థం చేసి సభలలో చదివి వినిపించుచున్నారు. దూర శ్రవణంలో పద్యతోరణ విభాగం - సమస్యాపూరణ విభాగాలు ఏర్పడ్డాయి. పద్యం ప్రగతి పధంతో పరుగులెత్తుచున్నవి.

పద్య కవితా జిందాబాద్ !
కొండవీటిలో గాడిద
నీవు సుమంగ లివి కాదు కదా!

అను .... కవుల సంఖ్యాబలం గొలిపే చాటువు అవతరించింది. శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో భువనం విజయం - అష్ట దిగ్గజ కవులు నేడు రాయలు లేరుగాని అష్టదిగ్గజములను ఏరి కూర్చవచ్చు.

**రసరాజు** సార్థక నాముడు. మల్లవరపు జాన్ జాషువాను స్మరింప చేస్తారు. కవులలో

ఎందరో మహానుభావులు
అందరకును వందనములు

శ్రీ దుగ్గిరాల రామరావుగారి **అమృతకలశం** గొప్ప కావ్యం. అలాగే శ్రీ గాడేపల్లి సీతారామ శాస్త్రిగారి అశ్వత్థామ .... భీమశంకరం గారి **రసస్రువు** పేర్కొనదగినది.

వర్ధమాన కవులలో ఆచార్య ఫణీంద్ర ప్రభృతులు ఉన్నారు. సుప్రసిద్ధులు - శేషేంద్రశర్మ, ప్రసాదరాయ కులపతి, ఆచార్య తిరుమల, తిరుమల శ్రీనివాసాచార్యులు, వేము గంటి నరసింహాచార్యులు ప్రభృతులు పద్యకవులు ఉన్నారు. ఉదాహరణ ప్రాయంగా శ్రీ కృష్ణరాయ గ్రంథాలయం వారు నిర్వహించిన కవి సమ్మేళనం 4-9-2001పేర్కొనవచ్చు. అందులో పాల్గొన్న కవులు

1. నండూరి రామకృష్ణమాచార్య 2. మల్లెమాల 3 డాక్టర్ బాపురెడ్డి ప్రభృతులు.

## కవి సమ్మేళనములు

ఆంధ్రదేశంలో అవశ్య సాంస్కృతిక కార్యక్రమం కవిసమ్మేళనం. నేను పాల్గొనిన ప్రథమ కవిసమ్మేళనం ఏలూరులో హిందూ యువజన సంఘంవారు ఏర్పాటు చేసింది 1939లో వి.వి. గిరి గారి అధ్యక్షతలో. ఆనాటి నుండీ నేను నేటి వరకు సెప్టెంబరు 2001 వరకూ కవి సమ్మేళనాలలో పాల్గొనుచునే ఉన్నాను. విశ్వనాథ సత్యనారాయణగారు కాటూరి వెంకటేశ్వరరావు, శ్రీశ్రీ, ఆరుద్ర శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రి దేవులపల్లి కృష్ణ శాస్త్రి ఉత్పల సత్యనారాయణచార్యులు శేషేంద్రశర్మ వంటి పేరుకెక్కిన కవులతోపాటు 60 సంవత్సరాల పై బడి కవి సమ్మేళనాల అనుభవం. ఆకాశవాణిలో, రవీంద్రభారతిలో, రాష్ట్రస్థాయి సదస్సులలో పాల్గొన్నాను. 1957 అనుకుంటాను డా. పి.వి. నరసింహారావుగారి అధ్యక్షతన నిజామాబాదులో జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్నాను. ఆంధ్రదేశంలోని అన్ని జిల్లాలలో ప్రముఖ పట్టణాలు అన్నిటా జరిగిన కవి సదస్సులలో పాల్గొన్నాను. రవీంద్ర భారతిలో జరిగిన ఉగాది కవి సమ్మేళనాలలో నా శిష్యులు విజయాత్రేయ ఉన్నారే, మరోసారి శ్రీ శనగన నరసింహస్వామితో పాల్గొన్నాను. ఈ మధ్య 4-5-1921 కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో జరిగిన కవిసమ్మేళనములోన నన్ను ప్రారంభకులుగా పెట్టారు. అందరు పాల్గొన్న కవులలో అధిక సంఖ్యలో యువకులే.

ఇతర రాష్ట్రాలలో జరిపిన తెలుగు కవి సమ్మేళనాలలో మైసూరు, బెంగుళూరు, చెన్నై, కలకత్తా మున్నగు సదస్సులలో పాల్గొన్నాను. శ్రీ బోయి భీమన్న, ఆచార్య సినారె శ్రీ గోపి ప్రభృతులు ఆ కవుల గణం. ఆ పేరులన్నీ స్థలాభావంచేత వ్రాయడం లేదు.

## అనంతపురంలో నా జీవిత విశేషాలు

1943 -45 వరకు చెన్నపురి విశ్వవిద్యాలయంలో నేను తిక్కనపై పరిశోధన చేశాను గాని థీసిస్ సమర్పించుటకు వీలు కుదర లేదు. అయితే అనంతపురంలో ఉన్నప్పుడు నాకు మైసూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి శ్రీ కె. సుబ్బరామప్పగారి పరిచయం ఏర్పడింది. కేవలం శ్రీ

వారు నా మీద చూపిన దయవల్ల నా దగ్గర సంసిద్ధంగా ఉన్న దీసిస్ మైసూరు విశ్వవిద్యాలయంకు సమర్పించాను.

**నాకు పి.హెచ్.డి. పట్టం లభించింది**

ఒకసారి అలనాటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యగారికి నాకు కలిపి ఒకే ముద్రిత పత్రంపై అనంతపురం పురపాలక సంఘంవారు స్వాగత పత్రం సమర్పించారు. సంజీవయ్యగారికి ఆగ్రహం వచ్చింది. ఒకే స్వాగత పత్రం అంటే ముఖ్యమంత్రిగారి ప్రాముఖ్యం గుర్తించక పోవటమే అవుతుంది. అయితే అందులో నా తప్పు లేదుగాని నా మీద ఆనాటి నుండి ఆయన సుముఖుడు కాలేదు.

అనంతపురంలో ఉన్నప్పుడు నా థీసీసు కోసం సంస్కృత మహాభారతంలోని ఏక లక్ష శ్లోకాలూ క్షుణ్ణంగా అధ్యయనం చేశాను. వావిళ్ళవారు సంస్కృత లిపిలో వేసిన

**దాక్షిణాత్య ప్రతి సంస్కృత భారతం**

నా పరిశోధనకు ఎంతో ఉపకరించింది. నాకు అప్పుడు తోడ్పడిన మహానుభావుడు సంస్కృతోపన్యాసకుడు శ్రీ సూరంపూడి భాస్కరరావు ఆయన గొప్ప గాయకుడు. సరళ సుకుమార మనోహరములైన తెలుగు గేయాలు వ్రాశారు. శ్రీ దేవుల పల్లి కృష్ణశాస్త్రిగారు మా గృహంలో ఆతిథ్యం స్వీకరిస్తూ - పరోక్షంలో భాస్కరరావుగారి ప్రతిభను గేయ రచనలకు ప్రస్తుతించారు. నాకు ఆశ్చర్యం వేసింది. గేయ రచనలో ఏలూరు వాస్తవ్యుడు శ్రీ కొనకళ్ళ వెంకట రత్నంగారిని శ్రీ కృష్ణ శాస్త్రిగారు ప్రశంసించారు. "మొక్క జొన్న తోటలో" పాట తనకు ఇష్టం అని శాస్త్రిగారు నాతో నొక్కి వక్కాణించారు. అనంతపురం నుండి నాకు చిత్తూరు బదిలీ అయింది. చిత్తూరులో నన్ను ప్రజలు మిక్కిలి ఆదరించారు.

చిత్తూరు నుండి ప్రిన్సిపలుగా నాకు తాడేపల్లిగూడెం బదిలీ అయింది. నా పదవిలో డాక్టరు వి.వి.యల్. నరసింహారావుగారిని వేశారు. నేను + శిష్య పరివారంతో ఆయనకు రైలు స్టేషనులో స్వాగతం చెప్పాను. - కొందరు కన్యకలో విద్యార్థులు ఆయనకు స్వాగత హారతి ఇచ్చారు.

1966 నుండి 5 ఏండ్లు నేను తాడేపల్లి గూడెం ప్రభుత్వ కళాశాలకు ఆరంభ ప్రిన్సిపల్‌గా ఉన్నాను.

తాడేపల్లి గూడెంలో - పురపాలక సంఘాధ్యక్షుడు తదుపరి శాసన సభ్యుడు నాకు శిష్యప్రమాణువై ఈలి ఆంజనేయులు నన్ను గురుభక్తితో చూశారు. అది ఒక దివ్య మధురానుభూతి.

తదుపరి విశాఖపట్టణం తుదమ 1976లో కాకినాడ పీఠికాపురాధీశ్వర కళాశాల ప్రిన్సిపలుగా ఉద్యోగ విరమణ చేశాను.

కాకినాడలో ఉద్యోగ విరమణ సమయంలో నాకు చరిత్రాత్మకమైన వీడ్కోలు లభించింది.

విశాఖ పట్నంలో శౌంరి శ్రీమన్నారాయణ రసాయన శాఖాధినేత నాతో సహకరించారు. అనంతపురంలో నా జీవితంలో జరిగిన కథ

**"ఎవరు విజ్ఞుడు"**

అనే శీర్షికతో శౌంరి వారు ఆంధ్రప్రభలో అద్భుతమైన కథానిక వ్రాశారు 1975లో. అది నా జీవితంలో జరిగిన కథ అని శౌంరి వారు ఉదాహరించారు.

**ఉద్యోగవిరమణ చేసిన పిమ్మట** నాకు రోజుకు ఇరవై నాలుగు గంటలు సరిపోయేవి కావు

అప్పుడు తీరికగా వ్రాసిన గ్రంథాలు

1. **కవితాప్రభాస** - పద్య సంకలనం.

**... ఆంగ్ల మహాభారతం**

**.... ఆంగ్లంలో గాంధీయుగం**

.... ఆంగ్లంలో అంతర్జాతీయ సూక్తులు. తిరుపతి వెళ్లి తి.తి. దేవస్థానంలో గ్రంథ సంపాదకునిగా ఒకటిన్నర సంవత్సరాలు పనిచేసి ఆ పదవికి రాజీనామా చేసి సికింద్రాబాదు చేరుకున్నాను 1984లో. మరల తి.తి. దే. వారి కొలువులో బాలాజీ భవనంలో మూడేండ్లు పని చేశాను.

1987లో ముఖ్యమంత్రి రామారావుగారు నన్ను అధికార భాషాకమిషను అధ్యక్షునిగా నియమించారు. 1990లో ఆయన ఓటమి వరకు ఆ పదవిలో ఉన్నాను.

**ప్రగతి గీత**

విశాఖపట్నంలో కాకినాడలో ఉన్నప్పుడు తీరిక సమయంలో సుమారు 700 పద్యాలు వ్రాశాను. ఆ పద్య సంకలనమే "ప్రగతిగీత" అందులో ఆట వెలదుల సంఖ్య అధికం.

జస్టిస్ చెన్నకేశవ రెడ్డిగారికి
ప్రగతి గీతలోని పద్యాలు శతాధికం కంఠస్థం

**ప్రగతి గీతలోని పద్యాలు వల్లించి**
**పాద్యమిచ్చి పట్టుబట్ట కప్పి**
**నన్ను సత్కరించె చెన్నకేశవరెడ్డి**
**కాంస్యకలశభూష కాన్కచేసి.**

**వల్లమన్నాడులో నండూరి రామకృష్ణమాచార్యకు కనకాభిషేకం.**

5-8-2001 తేదీనాడు సుప్రసిద్ధకవి శ్రీ మాదను పిచ్చయ్యగారు వారి స్వగ్రామం కృష్ణాజిల్లా వల్లమన్నాడులో నాకు కనకాభిషేకం చేశారు. సభకు కవిరాజు రాజకవి శ్రీమంతెన వేంకట సూర్యనారాయణ రాజుగారు అధ్యక్షత వహించారు. సుమారు ఇరువది మంది ఉద్దండ పండితులు కవులు సభలో ప్రసంగించారు. కనకాభిషేక సన్మానంలో శ్రీ మాదాసు పిచ్చయ్యగారి సతీమణి పాల్గొన్నారు.

**మచిలీపట్న సత్కారం**

మరునాడు నండూరి రామకృష్ణమాచార్యులకు మచిలీ పట్నంలో సాహితీ మిత్ర మండలి సన్మానం చేశారు. వివిధ సంస్థలు పాల్గొన్నారు. శ్రీ నాంచారయ్యగారు సన్మానం చేశారు. డాక్టరు ధన్వంతరి ఆచార్యగారు అధ్యక్షత వహించి సత్కారం చేశారు. సభా సూత్రధారి శ్రీ రావి రంగారావు కవిగారు, "శతావధాని శ్రీరాళ్లబండి కవితా ప్రసాదు ప్రభృతులు అభినందించారు.

శ్రీ మాదాసు పిచ్చయ్యకవిగారికి డాక్టర్ సి. జాకబ్ కవి గారికి (జ్యాజడ్జి+శ్రీనండూరివారి పద్యాలు ఆంగ్లంలోకి అనువదించిన కవి) సన్మానములు వైభవోపేతంగా జరిగినది.

**చిరస్మరణీయ సన్నివేశం**

శ్రీ పి. ఆర్. రామచంద్రరావుగారు సుప్రీంకోర్టు అడ్వకేటు లలిత కళోపాసకుడు. లబ్ధ ప్రతిష్టుడు 93 సంవత్సరాల జ్ఞానవయోవృద్ధుడు 26-2-2002 సాయంత్రం. డా॥ నండూరి రామకృష్ణమాచార్యులు వారి ఇంటికి వచ్చి - వారు వ్రాసిన గ్రంథాలు - కేసట్టు 1112/- రూపాయల నగదుతో సత్కరించారు.

వారి కేసట్టు ఆంధ్ర కళా ... వికాసంలో నండూరి వారు వ్రాసిన కవితలు చేర్చారు. నండూరి వారి కవిత్వముకు లండను పారిసు నగరవాసులు మెచ్చి అభినందించినట్లు శ్రీ రావుగారు చెప్పారు. నండూరి రామకృష్ణమాచార్యుల వారు అన్నమాట .... "సంవత్సరాలుపై బడిన నా జీవితమునకు శ్రీ రామాచంద్రరావుగారు చేసిన "సత్కారం" మకుటాయామానంగా భావించుచున్నాను."

శ్రీ రామచంద్ర రావు గారిని వెంట బెట్టుకొని నండూరివారి ఇంటికి తీసుకొని వచ్చినది ఆ జి. చంద్ర శేఖర రెడ్డి కవిగారు.

విశ్వవిఖ్యాతిని ఆర్జించిన జ్ఞాన యోగి.

శ్రీ రామచంద్రరావుగారు పుంభావ సరస్వతి ప్రియదర్శకుడు నండూరి వారికి చేసిన సన్మానం ఆంధ్ర సారస్వత చరిత్రలో చిరస్మరణీయ సన్నివేశం "పూర్వాంభోనిది". కవితను పాడినది సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు మల్లాదివారు పాడారు క్యాసెట్‌లో.

**పూర్వాంభోనిధి కాళహస్తి నగరీ శ్రీ మహేంద్రాచలః శ్రీశైలల ప్రముఖ త్రిలింగ శిఖర ప్రాత ధ్వకోష్విసీ కృష్ణాకంకణ కింకిణ్ ఝణఝ్ఝళద్ గోదావరీ కాంబికా ద్రాక్షాపేశల వాఙ్మయీ విజతులాంధ్రైవింద పృథ్వీస్థలీ.**

**నాకోరిక**

ఒక ముఖ్య సూచన

"దేశ భాషలందు తెనుగు లెస్స" - అని మనం మురిసిపోవచ్చు. ఇంతవరకు "విశ్వసాహితీ బహుమతి'

' ఏ తెలుగుకావ్యానికీ లభించలేదు. ఇది కువిమర్శ కాదు గొప్ప కావ్యానికి నోబెల్ బహుమతి లభించకపోవచ్చు. కాని నోబెల్ బహుమతి లభించిన కావ్యం గొప్పది అని చెప్పక తప్పదు. ప్రతిసంవత్సరం ఏదో కావ్యానికి నోబెల్ బహుమతి లభించు చున్నది గదా. వివిధ భాషల కావ్యాలకూ లభించుచున్నది. ఇప్పటికి పెక్కుభాషలలో కావ్యాలకు నోబెల్ విశ్వసాహిత్యపురస్కారం లభించింది.

ఆయా కావ్యాల గూర్చి

ఆయా కవుల గూర్చి ఇంతవరకూ ఆంగ్లభాషలో కాని మరి యేభాషలోగాని సమగ్ర సమీక్షా గ్రంథం వెలువడలేదు. ఆంగ్లంలో పరిమిత సమీక్షలున్నా గ్రంథం - 18 సంపుటాలు వెలువడింది. అదీ అసమగ్రమే.

తెలుగులో సంక్షిప్త సమీక్ష యైన నోబెల్ బహుమతి సాహిత్యంపై వెడలలేదు.

విశ్వసాహిత్యంలో "కావ్యాలపై నోబెల్‌బహుమతి గ్రంథాలపై" ఒక సమగ్రమైన లేదా సంక్షిప్తమైన సమీక్షలు కొన్ని సంపుటాలు వెలువడాలని నా సూచన.

బహుశః నేను జీవించి యుండగా ప్రణాళిక పూర్తికాదేమో ప్రారంభమైనా సరే చూచి సంతోషించాలని ఉంది

# పద్యం - గేయం

## డా. నండూరిరామకృష్ణమాచార్యుల వారు ప్రసంగ వశాత్తు అలవోకగా చెప్పిన ఒక నిర్వచనం

ప్రాచీన పద్య కవిత్వం పట్టాల మీద ప్రాకుతూ నడిచే రైలు వంటిదైతే
నవీన గేయ కవిత్వం గాలిలో విహంగంలా ఎగిరే విమానం వంటిది.
మొదటి దానిలో ప్రామాణికత పదలాలిత్యం, భావగాంభీర్యముంటే
రెండవ దానిలో విహార సౌఖ్యం ప్రమోదంతోబాటు ప్రమాదమూ ఉంటాయంటారు

# నండూరి కవితకు మచ్చుతునకలు

## తెలుగు తల్లి

జయము జయము - తెలుగు తల్లి
ప్రియతమ ధాత్రీమ తల్లి ॥జయము॥

అరుణోదయ కిరణోజ్జ్వల
రాగ రచిత రంగవల్లి
పసిడి పలుకు - పాలవెల్లి!
లలిత కళా కల్పవల్లి! ॥జయము॥

కదలి ఈడు - కదుగును నీ
కాళ్ళను కెరటాల నీళ్ళ;
కళ్ళకద్దుకొను - నీ తల
గగనము - ఉల్లాసముతో ॥జయము॥

వంశధార - నాగావళి
వసంత సౌరభములతో
ధగధగలాడును - నీ నును
సిగ - మల్లెల మాలలుగా
గోదావరి పూదండగ;
క్రాలును - నీ గళ మందున
కృష్ణవేణి - కింకిణీక
మణిమేఖల - మార్ మ్రోగును;
పెన్నారును - స్వర్ణముఖీ
పెన్నలు - మంజీరములై; ॥జయము॥

నీలో భారతదేశపు
నాలుగు దిక్కులు - కలిసెను!
సమన్వయ సవిత్రి నీవు!
సహన నేత్రి నీవు సదా ॥జయము॥

ప్రాజ్య మగధ రాజ్యములో,
ఉజ్జయినీ గగనములో,
నీ విజయ ధ్వజ మెగిరెను!
నీ దుందుభి నినదించెను;
జరిపినారు - ఇక్ష్వాకులు
శతసహస్ర హాల దానము
మా జనయిత్రివి నీవే!
మధుర ధరిత్రివి నీవే!
అక్షయ పాత్రవు నీవే!
అమృత చరిత్రవు నీవే! ॥జయము॥

పుట్టినారు - నీ కడుపున
బోధి సత్వ మేధావులు,
సారస్వత - సమరాంగణ
సార్వభౌమ బిరుదాంకులు;
దయావీర దానవీర
ధర్మవీర ధన్యాత్ములు! ॥జయము॥

వాదాలకు వారధివై,
భేదాలకు స్వస్తి చెప్పి,
కొత్త పాతలకు - కూరిమి
కూడలివై -వర్ధిల్లుము;
కవితారస కల్యాణీ!
గానామృత మయవాణీ!
సస్య శ్యామల గృహిణీ!
సర్వ హితాభిలాషిణీ! ॥జయము॥

- డా॥ నండూరి రామకృష్ణమాచార్య

## తమ్ముడు

హార్దహార్ద హారి లక్ష్మణభ్రాతమ్మ
అనుభవింపజేసె - ఐహికమున;
నవకథకుడు - సత్యనారాయణుడు - మూర్తి
పోలప్రెగడ వంశ భూషణుండు

## ఉషశ్రీ గురించి

మునుపు - తెలుగు దేశమున ఉషశ్రీ పేర
సభల - సింహాసముడు - సంచరించె;
గురువటంచు నన్ను - దరిచేరి భక్తితో
కుక్క పిల్లవోలె - కూర్మి చూపె

## డా. నండూరి సూక్తులు

సత్యమెచట? శివము సౌందర్యమెట నుండు
పుడమి బ్రతుకు పీటముడుల యందు,
అడవి చెట్ల మధ్య ఆశ్రమంబుల దప్ప
స్వాగతమ్ము జ్ఞాన యోగులార!

చాలదూరముండు జాగ్రత్త జాగ్రత్త
దేవళమ్ములకును దేవునకును
గుడులు కట్టు బాట్లు సుడిగుండమున చిక్కి
చెందలేదు 'ముక్తి' జీవుడెవుడు.

సాధకాలు కావు సంతాన సంపదల్
సత్క్రియా చరణము - జ్ఞాన పటిమ!
త్యాగ యోగమొకట అమృత సిద్ధికి త్రోవ
సర్వ నిగమ సార సంగ్రహమ్ము.

వెదలినాను చేప నేటకై పడవలో
పడె తిమింగలమ్ము. వలనువిసర,
పడవ ఊగె, దాని బలము మిక్కుటమౌట
వలను విడవవలసి వచ్చె తుదకు.

ఉండకూడదెపుడు స్వోత్కర్ష పలుకులో
మొగము నెదుట నెవరి పొగడ దగదు,
ఎవరి దెగడ గూడదెన్న డైనను గాని
నిజము కూడ గోరు నిగ్రహమ్ము.

అన్ని సూత్రములకు అపవాదములు నుండు
గొంతు చించుకొనుట, కూడని పని
విలువనివ్వరాదు విధి నిషేధములకే
సంచరింపవలయు సమయమెంచి

వచ్చుగాక - వేగ - వసుధైక రాజ్యమ్ము,
జాతి మమత - మతము - చచ్చు గాత!
శాంతి తోడి స్పర్ధ - సహకార సంక్రాంతి,
వెల్లి విరయు గాక - విశ్వ మందు.

ఎట్లు వచ్చె సృష్టి? ఎపుడు వచ్చెనొ గాని?
అరయ నేల? కాల హరణ మేల?
బ్రదుక తగును - నరుడు - పరుల కెవ్వరి కైన,
చేయకుండ హాని - చేసి మేలు!

## గురువు

అహము కొంత లేక - ఆత్మ వంచన లేక
గొప్ప యెంత యున్న - గురువు కాదు;
శిష్యుడగుట సులువు - జిజ్ఞాస యున్నచో
వినయమున్న యెడల - వేత్తయైన

బోధ చేయు గురుడు - పొగ గొట్టమా? కాదు
సుత్తి కాదు - వాడి కత్తి కాదు;
రాపిడులకు రవ్వ లీనెడు రాయియే
జ్ఞానబీజములకు వాన జల్లు.

కాగి కాగి పాలు - గడ్డ మీగడ కట్టు
పిదప మారిపోయి - పెరుగు - అగును;
చదివి చదివి పడయు - జ్ఞానమ్ము - విద్యార్థి
గురువు - "తోడుచుక్క" - పెరుగునందు

## లలిత కళలు

జననమందె - కవిత - జగదుద్భవము ముందె
సృష్టి చేయనెంచు - స్రష్టమదిని;
శిల్పమవతరించె - సృష్టితో పాటుగా
కవలబిడ్డ యౌచు - అవని మీద;

వెలసె - చిత్ర విద్య - తొలియుషస్సులలోన
పూచినట్టి మొదటి పువ్వుతోడ;
రాగ తాళ లయల - బ్రహ్మాండ రుతితోడ
అవని మీద గాన మవతరించె.

నరులతోడ - స్రష్ట - ధరణియంతయు నింప
పుట్టి - గొప్ప నటన - చిట్టచివర;
ఇన్ని కళల వెరసి - ఈ జగన్నాటకం
బాది అంతులేని - అద్భుతమ్ము

# నదులు కలుపు

కరువు - నీటి కొరత - వరద బీభత్సమ్ము
నేకకాల మందె - ఎచట నుందు?
బుద్ధి హీను లేలు - పుడమిలోపల గాక
మార్పులేని దేది - మనిషియందు?

కదలిపోవుచుండ - గలగలా - గోదారి
పసిడిపంటలేని పండవెపుడు!
గంగనీరు తెచ్చి కావేటిలో కల్పు,
వరద బాధ తగ్గు - కరువు తీరు.

ప్రజలు దద్దరిల్ల - ప్రతి వర్షఋతువులో
బ్రహ్మపుత్ర వరద బాధలేల?
కలియుగాక వచ్చి - కన్యాకుమారిలో
పొంగి పారలి - బ్రహ్మపుత్ర కాల్వ

ప్రజల హృదులు కలియు - భవితవ్యమేకమై
సకల నదుల లోని జలము కలియ;
అభ్యుదయము కలుగు - ఐకమత్యము హెచ్చు,
భరత ఖండ మందు ప్రజల మధ్య

చెరువు లెల్ల నింపు - భరత దేశము నందు
ఊరు ఊర "త్రాగునీరు" చేర్చు;
పదుగు పేక పోలె - పంటకాల్వలు త్రవ్వి,
నదులు కలుపు - ప్రజల హృదులు కలుపు.

## జీవిత సూక్తము

ఆశ లెండమావు లటంచు - అనిన యెడల
భయములున్ - రజ్జు సర్పవిభ్రాంతి గావె?
మిథ్య గాదోయి జీవితోన్మేష మెల్ల;
పురుష కారమే యేకైక పరమపథము.

ముందు రాబోవు శుభదినములను గూర్చి
తియ్యని పగటి కలలు సృష్టించు కొనకు;
జరిగిపోయిన నాటి సంస్మరణ లేల?
తాల్చు మిప్పుడే - నేటి కర్తవ్య దీక్ష

బ్రదుకొక మాయదారి కలవంటి దటంచు తలంపకోయి కం
దుదలను క్రమ్ముచున్న తడిలో; తుది లక్ష్యము వల్లకాడు - మే
నిది ఒక మట్టిబొమ్మ; కడకియ్యది మట్టిని చేరునంచు గ
ద్గదికముతో నవింప నరిగాదది ఆత్మకు అన్వయించునా?

కావున శోకదైన్యములు క్రమ్మగ నీయకు, నేటికంటె ఈ
జీవనయాత్ర రేపటికి చేరును ముందుకు; సంకుల వ్యథా
జీవిత రమ్య యుద్ధమును చేయుము వీరుడవై జిగీషతో;
పోనకు గొఱ్ఱెపోతువలె బుఱ్ఱను వంచి - గతానుగామివై.

ఉత్తమ పూరుషావళి మహోజ్జ్వల జీవచరిత్రలెల్ల - లో
కోత్తర కార్యనిర్వహణ కూర్జిత శక్తి నొసంగుచున్ - మహో
దాత్త మొనర్చు జీవిత విధానము చూపును; వచ్చువారి కా
వృత్తులు చెప్పు, భూమి కనుపింపగ నిమ్ము భవత్పదాంకముల్

ఈ మహానంత కాల వాహినిని తేలు
భగ్ననౌకుడు సోదర పథికు డెవడొ!
అడుగు జాడల నొక్క నాదరసి నపుడు
పగిలిన హృదిని - దిద్దుకోవచ్చు - తిరిగి

## చాటువులు

### సమస్యాపూరణము:

చేరు చకచక మృదు చమ
త్కారము స్థిర శంప యోచు కాంతిచ్చుని మ
చ్చారిమ లోలుకు సమస్యా
పూరణములు తెల్గుబాస పొంపిరి వోవన్.

### ధన్యజీవి:

సంతత మందహాస విలసన్ముఖ మండల మందునన్ సదా
సంతసమున్ వెలార్చెడు ప్రశాంత మనస్కుడు - నిత్యతృప్తు డ
శ్రాంత జగద్ధిత క్రియలు సల్పెడువాడు - పరోపకార వే
దాంతి - అజాత శాత్రవుడు - ధన్యుడు - మానవ సంఘమందునన్

### రాజకీయనేత:

రాళ్ళు రువ్వినారు - రాజకీయునిపైన
నేలకొలది ప్రజలు వెక్కిరించి!
అత డిల్లు కట్టె - ఆ రాళ్ళనే పేర్చి!
రమ్య హాస లోల - రామకృష్ణ!

**అప్పు:**

అప్పు చేసి అతడు గొప్పగా వెలుగొందె!
రాజు హోలె - చివరి రోజు వరకు!
అసలు చెడిన దెవరు? అప్పు లిచ్చిన వారె!
రమ్య హాస లోల ! రామ కృష్ణ!

**ప్రగతి గీతమాల**

సరస కవిత యన్న - సంగీత కళయన్న
వ్యంగ్య మన్న - లలిత హాస్యమన్న
అవని విముఖు లున్న - అదియె వారికి శిక్ష;
వేరు శిక్ష ఇంక వేయ నేల?

మింటి చుక్క లదర - మిరుమిట్లతో వెల్గి
చివర తుస్సు మనును చిచ్చుబుడ్డి
ఆంధ్రు లెల్ల అట్టి ఆరంభ శూరులే!?
రమ్య హాస లోల! రామ కృష్ణ!

విషయ సంకలనము - విజ్ఞానమా? కాదు!
ఇటుక ఆము వేరు - ఇల్లు వేరు:
అస్థి పంజరమ్ము - అసలు దేహముకాదు
ప్రత్తి వేరు - నేత బట్ట వేరు.

మనుజు లెల్ల - రక్త మాంసాల ముద్దలే;
అంతరాత్మ భేద మరయు దగును;
వెదురు ముక్క చూడు - వేణువుం జూడరా;
రమ్య హాస లోల - రామ కృష్ణ!

సంస్కరింపనేల? సంఘ మంతయు నీవు -
సజ్జనుండ వగుము - స్వార్థ ముడిగి;
ఒక్క నీచు డవుడు - ఉర్విలోపెల తగ్గు;
రమ్య హాస లోల - రామ కృష్ణ!

ఆమె పేరు కవిత - అతిలోక సుందరి;
సవతి తల్లి జగతి చావగొట్టు;
కారు కంటి నీరు - మారు ముత్యాలుగా;
కోరి ఏరుకొనని వారలెవరు?

**జగదేక పార్లమెంటు**

తిండి లేక - వివిధ దేశ దేశాలలో
మాడు వారు - చాలమంది కలరు;
ఖర్చు లెందు కంత - గ్రహయానముల పైన?
ఉత్సవాల పైన - ఉర్విలోన?

చేయు గొప్ప వ్యయము - సేనా నిమిత్తమై
ధరణి నేలుచున్న దొరతనములు
దరిమి వేయవచ్చు - ధరణి దారిద్ర్యమ్ము;
సైనిక వ్యయమ్ము సమసిపోవ.

జరుగుచుండు - ధరణి - సైన్యాల కోసమై
గుండె దద్దరిల్లు గొప్ప వ్యయము;
గ్రాస వాస దైన్య రహిత మౌ ధర యెల్ల
సైనిక వ్యయమ్ము సమసినపుడు

ఈ ధరిత్రి మేటి మేధావు లెందరో
కరుణ యున్నవారు కలరు - నేడు;
తలపరేల? ఏక ధరణీ ప్రభుత్వమ్ము?
వసుధ కెల్ల - ఐక్య పార్లమెంటు? ?

మతము కులాది వర్గములు - మాపుమ దృష్టిని సంఘ మందు మం
చితనము మానవత్వము వశింపగ చేయును - సర్వదా జగ
ద్ధితమును కోరునట్టి నరుడే - నిజ మైన నరుండు - ధాత్రి - ధ
న్యత యన - మానవుండు వసుధైక కుటుంబిగ నిల్వ గల్గుటే.

కదన రంగములకు - కాలదోషము పట్టి;
పలుక దగును స్వస్తి - కలహములకు,
రాక్షసుండు కోరు - రక్తపాతము - హింస;
సర్వజనుల సుఖమె సాధు కాంక్ష !

సమత - స్వేచ్ఛ - సర్వ సౌభ్రాత్ర భావాలు!
సాధ్య మగునె? వివిధ జనులలోన?
వాస్తవమ్మె అగునె - వసుధైక రాజ్యమ్ము?
ఐక్య పార్లమెంటు నందు తప్పు?

## ఆనంద సూక్తము

ఆయువు గల్గు నాల్గు గడియల్ భువి మీద ప్రమోద హాస భా
వాయత నేత్ర దీధితుల ఆడుచు పాడుచు నవ్వుకొంచు - లో
కాయతనం బొనర్చు - జగ మంతయు ఈశ్వర చిద్విలాస తే
జోయుత తన్మయత్వమున సొంపులు నింపును పుష్పటీరమై.

ఆనందోల్లసనమ్మునన్ మధుర గీతాలాపనన్ సుందరో
ద్యానామోద వితర్ది చేయుము భువిన్; దౌర్జన్య దంష్ట్రోగ్ర హిం
సా నాట్యమ్ము నెదిర్చి నిల్పుము దయా శౌర్యమ్ముతో; ఈ పురా
క్షోణిన్ మానవ జన్మ గల్గెనని బొత్తుక్యాన గర్వింపుమా.

లీలానంద చిదార్ద్ర రాగరస లాలిత్యమ్ము నిండార - భూ
గోళమ్మున్ గ్రహ తారకా నివహమున్ గూర్చున్ జగత్ స్రష్టయే
కేళీతాండవమూర్తి; విశ్వమయ సంగీతామృతాంతర్ఝరీ
హేలాయోగ లయాప్తి నీ బ్రదుకు సంధింపన్ ప్రయత్నింపుమా.

ఈ మహి నింత సత్రమిట ఇంచుక సేపు వసించి పోవు వా
రీ మనుజుల్; వృథా వ్యథల నేల తపింప? ప్రమోద శీలివై
యే మమకారమున్ గొనక యీ యిహ నాటక రంగమందు నీ
భూమిక నిర్వహించుటకు పూనుము - నేర్పున మేలు బంతిగన్.

నీ సహజమ్ములన్ గలిసి నిర్మల సుందర మందహాస రే
ఖాసుకుమారతల్ విరియగా సుఖియింపు మనోజ్ఞ గాన వి
న్యాస తరంగితం బయిన నాట్య వినోదము నందు - మంగళా
శాసనమున్ ధ్వనించు నిముషంబుల దాక - రసజ్ఞ మూర్తివై.

### ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

### (- తారా తోరణము)

శాస్త్ర విజ్ఞాన మహనీయశక్తి చేత
సమయసీమల పంచభూతముల నెల్ల
కైవసమ్ము గావించుకో గలిగినట్టి
నవ్య నాగరికత కభినందనములు.

ఓ నవశాస్త్ర దారుణ మహోగ్ర కఠోర వికార ఘోర వి
జ్ఞాన వికాసమూర్తి ! విషవారిత రక్త రసప్లుత ప్రభా
లీన కటాక్ష మేల ప్రసరించెదవోయి ! సహస్రశీర్ష పం
చానన విశ్వరూప విలయాంతక భీకర గర్జనార్భటిన్

ఆకాశమ్మున పక్షి పోలిక విమానారూఢ శుంభ ద్విహా
రాకాంక్షాపరిపూర్తి; చేప వలె నీరాంతర్గతి ప్రాభవ
స్వీకారమ్మున విశ్వజేతవగుచున్ - జీవింపలేవేల? భూ
లోకంబందున మానుషత్వమున - చాలుంజాలు విజ్ఞానముల్.

'ఆటము బాంబు' - రెక్కల జలాంతరగాములు - కాలకూట దుష్
కీటక వాయుజృంభణము క్రిందులు మీదులు లేక - సంగరో
చ్చాటన సల్పుటన్ - బ్రదుకు చావుల, దుఃఖ సుఖాల క్లిష్ట శృం
గాటక మందు నిల్చిరి - జగచ్చరితంబున నేటి మానవుల్.

'ఈ పెనుమంటి దిబ్బ వసియించి రొకానొకనాడు మానవుల్!
పాపము! శేముషీ విభవ పారగులై ప్రకృతిన్ జయించి - వి
శ్వాపరసృష్టి సల్పి, ప్రళయాంతక బుద్ధిని గుండె లేక - ఆ
త్మోపహతిన్ వినాశనము నొందిరి అందరు జ్ఞానశూన్యులై''

అనుచు - హతశేషమై మన అవని మిగులు
ఏ పిపీలకలో రచియించుకొనును
కరుణ గీతులను తమ వాఙ్మయము లోన!
ఇయ్యది అవశ్య భవితవ్య మేమొ మనకు.

స్వాదు కవిత్వ సంభరిత శాంతి సుధారస గాన నిర్ఝరీ
నాదము నింపుమందు మొక నాదధికారికి ఈ జగద్ధితా
వేదన గుండె లోన ప్రభవింపకపోదు - నవీన సభ్యతో
న్మాద మహాజగత్తు - వినినన్ వినకున్నను చిన్నబోకుమా!

### పర్యావరణ శుద్ధి

గంగకూడ నేడు - కాలుష్య మయమయ్యె
నేల నింగి మంచి గాలి లేదు;
బ్రదుకు తీర్చిదిద్ద - పర్యావరణ శుద్ధి
ధ్యేయమగుత ప్రజకు ఇంక మీద

# గురు వందనము

నాకు తెలిసిన తెలుగు కవి ఒక రే -
విశ్వనాథ ఒకరే తెలుగు కవి అని అనుకున్నాను
తెలుగు కవిత - అంటే
విశ్వనాథ కవితే అనుకున్నాను.

పద్య రచయిత అంటే విశ్వనాథ మాత్రమే
అనుకున్నాను -
ఆంధ్ర దేశంలో మరొక కవి,
విశ్వనాథకు సాటి రారని - శిష్యునిగా
అభిమానిగా - చెప్పుకొంటిని -
అదియే నిజమని నమ్మియుంటిని.

విశ్వనాథ తెలుగు సాహితీ - పీఠానికి,
నాథుడని వాదించితిని
మిత్రులతో - తెలుగు సాహితీ -
అభిమానులతో - అందరితోనూ

విశ్వనాథుని మించిన
సమకాలీన తెలుగుకవి -
లేడని - ఉంటే - తెలుగు
భాషా సరస్వతి ఎంత
అదృష్టవంతురాలో!
అనుకుంటిని

పద్యకవిత, వచన రచన
భావ మాధుర్యం
పదలాలిత్యం - విషయ సంగ్రహం
విశ్వనాథ కవితకు -
మాత్రమే - అలంకారాలని నమ్మితిని

మాన్యులు -
మిత్రులు, జనార్దన రెడ్డి గారి
ప్రోద్బలంతో నండూరి వారి
దర్శనభాగ్యం కలిగింది;
అది ఒక మరుపు రాని సంఘటన!

నండూరి రచనలు -
పద్యకవితలు చదివితిని -
ఆలోచనము, తరచి, తరచి
నవీన యుగానికి, సందేశంగా -
గుర్తించితిని!

విశ్వనాథ తరువాత,
మాన్యగురువు లేని వాడనైతిని
నండూరి వారిని దైవ ప్రేరిత
గురువుగా కొలువ దలచితిని

విశ్వనాథను - తలపించే -
పద ప్రయోగం -
తెలుగు భాషకే ఒక,
అలంకారం -
పద్యకవితలు, పద లాలిత్యం -
యతి, ప్రాసల, రస ఝరి -
నండూరి వారికే చెల్లింది -

విశ్వనాథకు సాటి లేరని - మరెవరూ కారని
నేను అనుకొనుట -
నండూరి వారి సాహిత్యం -
చదువక ముందు మాట -

ఆలోచనా ప్రదాతా,
ఆధునిక తాత్విక స్ఫూర్తి కర్తా -
సమకాలీన పద్య కవితా గురువరేణ్యా -
మాన్య గురువర్యా - నండూరి రామకృష్ణమాచార్యా -
ఇవే నా సాష్టాంగ నమస్కృతులు!

- తాడేపర్తి ప్రభాకరరావు

# "గురుపూజామహోత్సవం"

## నండూరి రామ కృష్ణమాచార్య రచించిన "ఆలోచనము"
## గ్రంథావిష్కరణ సభా కార్యక్రమంపై - సమీక్ష

- ఆచార్య ఫణీంద్ర

ఆంధ్ర పద్య కవితా సదస్సు రాష్ట్ర స్థాయి అధ్యక్షులు డా.నండూరి రామకృష్ణమాచార్యులు గారు రచించిన బృహత్కావ్యం - "ఆలోచనము" గ్రంథావిష్కరణ సభ శ్రీవారి శిష్యాగ్రగణ్యులు బృహత్ ద్విసహస్రావధాని డా.మాడుగుల నాగ ఫణి శర్మగారి అధ్యక్షతన, రామ కృష్ణమాచార్యుల వారికి వారి శిష్యులు చేసిన గురుపూజా మహోత్సవ సభగా భాసిల్లినది. ఆనాడు 31.12.98 గురు పూర్ణిమ కూడ కావడం విశేషం. హైదరాబాదు లోని సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లే త్యాగరాయ గాన సభలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జ్ఞాన పీఠ పురస్కృత మహాకవి డా.సి.నారాయణరెడ్డిగారు గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఎన్నో ఆధునాతనాంశాలను ఆట వెలదులలో అత్యంత రమణీయంగా ప్రస్తావించిన ఆచార్యుల వారు అభినందనీయులని ప్రశంసించారు. "శీర్ణమేఖల" రామకృష్ణమాచార్యులుగా సుపరిచితులైన కవి కలంనుండి కల ఈ కావ్యం వెలువడిందంటే ఆశ్చర్యంగా ఉందన్నారు.

ఉండు - నిజము - దాగి - ఇంటి స్తంభము మేడ!
చేర ఏది కాని - దారి లేదు!
ఎగిరి వ్రాల - మెదడు హృదిని రెక్కలు చేసి;
కాలి అడుగు జాడ కాన రాదు.

వంటి పద్యాలను ఉదాహరిస్తూ ఆచార్యుల వారు వచన కవితలో కూడ సాధించలేని ఆధునికతను పద్యంలో సాధించారని కీర్తించారు.

సభాధ్యక్షులు డా.మాడుగుల నాగఫణి శర్మగారు మాట్లాడుతూ ఆచార్యుల వారు ఏనాడో లబ్ధప్రతిష్ఠులని, వారికి ఈ సభా కార్యక్రమం వలన క్రొత్తగా ఒనగూడేదేమి లేదని, అయితే తమ గురుదేవులను సత్కరించుకోవడానికి తమతో బాటు శిష్యు లందరికి ఇది ఒక సువర్ణావకాశంగా భావిస్తున్నామన్నారు. డా॥నాగఫణి శర్మగారు ఆచార్యుల వారిని, వారి సతీమణి శ్రీమతి సుభద్రగారిని స్వర్ణ కంకణంతో, పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఈ సభలో విశిష్ట అతిధిగా వాణిజ్య ప్రముఖులు శ్రీ గంజి రాజ మౌళి గుప్త గారు పాల్గొన్నారు.

కావ్య పరిచయం చేసిన సుప్రసిద్ధ కవి డా॥ ఆచార్య తిరుమల గారు "ఆలోచనము" పేర వెలసిన ఈ కావ్యంలో ప్రతి పద్యం ఎంతో ఆలోచింప చేసేదిగా లోకోక్తి ప్రాయంగా ఉందని అన్నారు.

ఏను తరము మార్చి నాను - ఉద్యోగముల్,
ఊళ్లు, ఇళ్ళు, కార్లు, కళ్ల జోళ్ళు;
మార్చి నాడ నన్ని - మా శ్రీమతిని తప్ప,
మధుర కవిత మీది మమత - తప్ప!

"లేడు దేవు డనెడు వాడెచ్చటను లేడు -"
అనుచు నొక్కి పలికె - నాస్తికుండు!
"లేడు ధరణి మీద - లేడుగా కంసాలి"
పసిడి ఉంగరమ్ము బదులు పలికె -

వంటి పదాల లోని హాస్య వ్యంగ్య చమత్కృతిని వివరించి సభను అలరించారు.

" చాల నాళ్ళ బ్రదుకు సమకూర్చెగా నాకు;
పెక్కు అనుభవాలు - విలువ గలవి!
జగతి కిచ్చినాడ - చక్ర వడ్డీ చేర్చి,
పద్య రూప మందు - భద్ర పరచి"

అని ఆచార్యుల వారు చెప్పినది అక్షర సత్యమని, ఆలోచనము' కావ్యం ఒక పరిపూర్ణ జీవితానుభవ సార మని కొనియాడారు.

సభలో ఆచార్యుల వారి శిష్యు లెందరో రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసి, ఆచార్యుల వారిని వస్త్రాలతో పుష్ప మాలలతో సత్కరించడమే కాక - పంచ రత్నాలతో, పద్య పుష్పాలతో అక్షరాంజలి ఘటించారు. డా॥ వి. యల్. ఎస్. భీమశంకరం గారు డా॥ మంతెన సూర్యనారాయణరాజు గారు డా॥ రఘురామ రెడ్డిగారు, శ్రీ ఏకాంబరాచార్యులగారు, డా॥ తేజేశ్వరరావుగా డా॥ రాధశ్రీ గారు తదితర ప్రముఖులంతా ఈ శిష్యగణంలో ఉన్నారు. ఈ సభకు శ్రీ వెనిగెళ్ళ రాంబాబు గారు ఆశు కవితా స్వాగతం పలికా... కార్యక్రమానికి ముందు ప్రముఖ గాయకుడు శ్రీ అమలాపురం కన్నారావు గారు **'ఆలోచనము'** గ్రంథం లోని కొన్ని పద్యములను పాటలను అత్యంత కమనీయంగా గానం చేసి అలరించారు.

ఆచార్యుల వారు 'ఆలోచనము' గ్రంథంలో వేమన పరిధి దాటి, ఎన్నో అధునాతనాంశాలను స్పృశించి, అత్యంత రమణీయ పద్య రచన కావించారు. 'ఆట వెలది"కి అందాన్ని ఔన్నత్యాన్ని సమకూర్చినది వేమన తరువాత ఆచార్యుల వారే అని చెప్పక తప్పదు. రాబోవు శతాబ్దిలో ఆచార్యుల వారి కవితలు విహంగాలుగా రెక్కలు విచ్చి ఎగురుతాయని నా నిశ్చితాభిప్రాయం. ఈ సభకు ఆచార్యుల వారి ప్రియ శిష్యుడనైన నేను సమావేశకర్తగా వ్యవహరించే భాగ్యం కలుగడం నా పూర్వ జన్మ సుకృత ఫలంగా భావిస్తాను.

# A Review

Random Thoughts; Dr. C.Jacob; Duggirala Publishers, 6-3-668/10/45, Durga Colony Panjagutta, Hyderabad - 82; Pages 60: Price Rs.30/

The book under review belongs to a different category. Inspired by the radical and revolutionary nature of the opinions on life. death, society religion, the scriptures, gods and umpteen other topics, material, moral and spititual expressed fearlessly and with an astonishing frankness by Dr. Nanduri Rama krishnamacharya, an eminents teacher, scholar, administrator and above all a poet par excellence, in his poems, Dr. Jacob took up the task of rendering into English poetry

Dr. Acharya's poems in respectful administration of his teacher's 'citizen of the world' outlook of life.

Dr. Jacob, an untiring judge by profession. took up the arduous task of rendering into English more than forty poems. long and short, mainly from Dr. Acharya's book "ALOCHANAMU" and other works with a religious fervour. He goes about his job with confidence and aplomb, be it a single stanza poem or a long poem, churning out words and expressions to suit the sentiment and the situaion. Aided by a maturity of thought and a deep and wide reading Dr. Jacob succeeds to a very large extent in his effort, now expanding. now explaining, choosing a simple and direct diction. using rhymes occasionally. Thimmarusu's Soliloquy, 'The Snapped Girdle', 'God', 'Progress', 'Moral' among other poems are worth mentioning in this context.

Random Thoughts. a literary Garland of gratitude by an old student to a "teacher preacher and prophet" was released on the occasion of the 80th birth day celebrations of Dr. Acharya at a largely attended public meeting graced by poets. novelists. critics and wirters on 29.4.01 in Hyderabad. The well-wishers and friends of Dr. Acharya and Dr. Jacob and lovers of literature in general will find the book of absorbing interest.

Fringe flash : That an ardent student should express his veneration to his teacher through an intellectual exercise and that another teacher of the same student should review his student's work is a happy coincidence.

**- D. Ranga Rao.**



### అశీతి ఆశీశ్శతి సదస్సులో

## బ్రహ్మశ్రీ నండూరి రామకృష్ణమాచార్యులకర్పించు

### పత్రం-సత్కార శత పత్రం

ప్రస్తుత ప్రస్తూయమాన ప్రత్యక్ష సభాసాక్షిగా,
విహంగ వీక్షగా, అందిన ద్రాక్షగా,
భావించి భావం వీక్షించి,
దూరం లక్షించి – తీరం నిరీక్షించి,
సారం పరీక్షించి,
భక్ష్యం అపేక్షించి – నిర్లక్ష్య ముపేక్షించి - వచింప రచించిన ఈ సూక్ష్మ సమీక్ష నాది–మీది
ఆదిగా–అనాదిగా, పునాదిగా–పూర్వాదిగా
శ్రీ రామకృష్ణ హర్యక్షం–రక్షించిన నిక్షేపం–కవితా నిక్షేపం–పై చేసిన సాపేక్షాపక్షం నా ఈ సమీక్ష–వీక్ష్యం నా ఈ సా క్ష్య
గౌరవభువులు–కవులు–కవితాభారవులు,
వక్తలు–ప్రవక్తలు–అధివక్తలు,
ఆర్షకులు–దార్శనికులు–విమర్శకులు,
అధికారులు–అనధికారులు–సభాధికారులు,
గాతలు–దాతలు–సభా సంధాతలు,
స్వీకర్తలు–అవిష్కర్తలు–, వ్యవహర్తలు.
ఎందరో – అందరు ఇందరు అవధరింపుడు – అనుగ్రహింపుడు.
ఇది శ్రీరామకృష్ణుల అశీతి, ఆశీశ్శతి సదస్సు. అలభ్యవాల్లభ్యలభ్యధ్వజా
భ్యుదయోల్లాసికసభ్యసదస్సు. రజస్సుకు–తమస్సుకు అకాల ఉషస్సు. భవతు.
ఓ జను లా ! జీవనములు వర్షింపుడు.
ఓ లా మౌనములు వికర్షింపుడు.
ఓ శ్రోతలూ–ఓ గ్రహీతలు–ఆశీఃప్రశంసలు వర్షింపుడు.

**"వ్యాసతుసతు గౌతమతు–యస్యనాస్తి సాహిత్యం**
**తంప్రతి సంప్రతి కంప్రతి మమ తు తిరశ్చన పురశ్చన"**

పండిత జగన్నాథరాయలుగారన్నట్లు–ఇది నిజం–సాహిత్యజగం, శంకరపశంకరులు శంకరున్నట్లు
జగం–మిథ్య–అతథ్య. సత్యం సాహిత్యమ్–సత్యం సాహిత్యమ్. "సత్యమేవ జయతే–తత్సదైవజయతే"
"సత్యం పరం ధీమహి" వ్యాసోవాచ–కవితా కాశోవాచ.

**"ఉదయంబస్తనగంబు సేతుహిమాద్ర్యాహంబునుంజుట్టిరా**
**విదితంబైన మహిన్ మహేంద్ర కవితా విద్యాబలప్రౌఢి నీ**
**కెదురేరీ సరసార్థబోధఘటనాహేలా పరిష్కార శా**
**రదనీరూపము రామకృష్ణకవిచంద్రా ! సాంద్రకీర్తీశ్వరా !"**

– పాండురంగ మాహాత్మ్యము

ఇది శ్రీమత్పరమపదనాథ నిరవధిక కృపాపరిపాక పరిచిత సరసకవితా సనాథుడు, తెనాలి రామకృష్ణ
కవినాథునింగూర్చి కృతిభర్తగావిరూరివేద్రాద్రి మాట. చిత్తగింపుడు.
ఇది మత్తేభం. చివరి పాదాన్ని "శారద రూపాయెను రామకృష్ణకవిచంద్రా ! సాంద్రకీర్తీశ్వరా" అని యెను కొంచెం
ఘటిస్తే - పఠిస్తే నందూరి ప్రశంసయేయగును. (యెన్ (N) = నందూరి రామకృష్ణ)
ఇది అతిశయోక్తి. ఐనా శ్రియోక్తి-ప్రియోక్తి.
గౌ॥శ్రీ పి. రఘుమారెడ్డిగారన్నట్లు "He has nothing to hide or side"
డా॥ యన్. కృష్ణమాచార్యులుంగారు = వివేకానంద + జె. కృష్ణమూర్తి (జిడ్డు) / 2
ఇక నామాట-నాబాట. వ్యాసర్షి శ్రీమద్భాగవతంలో "ఏకోనవింశే వింశతిమే, వృష్ణిషు ప్రాప్తజన్మని
రామకృష్ణావితి భువో భగవానహరద్భరమ్" 1-3-23.
నాడు 19వ అవతారం నాడు బలరాముడైతే - హలరాముడైతే, 20వ అవతారం కృష్ణుడైతే-విష్ణుడైతే, నేడు.
ముదిగా - ఉమ్మడిగా రామకృష్ణులైరి-నందూరి రామకృష్ణులైరి. ఇందొక చిత్రమున్నది. ఆంధ్ర వ్యాకరణ
సూత్రమున్నది. అవధరింపుడు.

**(ర+అ) = రా, రామకృష్ణః = రామకృష్ణుడు**
**ర-అగ్నిబీజము.**
**అ-వాయుబీజము.**
**మ-ఉదకబీజము.**
**క-వాయుబీజము.**
**ఋ-ృ-ఉదకబీజము.**
**ష-వాయుబీజము.**

ఉ-షకారములోనిది భూబీజము. భూబీజము సంస్కృత రామకృష్ణః లో లేదు. ఆన్యూనత-ఆ అసమానత తీర్చుటకు-కూర్చుటకు ఆంధ్రభాషలో - "డువర్ణకము వచ్చునపుడు అత్వంబున కుత్వంబగునని సూత్రీకరించిరి. ఆ కారణంగా శ్రీ యన్. రామకృషుఅలు-బీజపంచకము కల్గిన మహానుభావుడు-మాతెనుగుదేవుడు.

శ్రీ వారికోపెద్దకోరిక. తీరనిది-నెరవేరనిది. ఢంఢం ఢట్టను-గౌడడిండిమభట్టును, మెట్టిన-పగులగొట్టిన శ్రీనాథభట్టసుకవిని కలలోనైనా చూడాలని-కూడాలని. "సరస సద్గుణ నికురుంబ-శారదాంబ-దక్షిణాధీశు ముత్యాలశాల... " శ్రీనాథా ! కవితాసనాథా ! యుష్మత్పద్యసప్తశతి, ప్రగతి గీతారతి-నీతిగతి జస్టిస్ శ్రీ చెన్నకేశవరెడ్డి గారు శ్రీకరములతో-చీనాంబరములతో జరిపిన వద్లమూడి ప్రేమాభిషేకం-కనకాభిషేకం హర్షం-అఘమర్షం-అది మీ ఖేదమునకు-నిర్వేదమునకు పరోక్షంగా మీ పట్ల శ్రీనాథభట్ల ఆశీర్వాదం.

ప్రత్యక్ష గురువులు-పరోక్షగురువులు ఎందరో మహానుభావులుందరు. కాని "రసావతారధిషణాహంకార సంభారదోహల బ్రాహ్మీమయమూర్తి - కవిసమ్రాడ్మూర్తి-అక్షర పరబ్రహ్మ (Imperishable God). బ్రహ్మశ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు "గోదావరికి కల్కికుల్కుల నాట్య విన్యాసమ్ములన్నేర్పె నన్నయకవి..." అన్న గుజ్జపు సీసానికి తారన్నమాట- "నేను 3 నెలల్లో వ్రాయజాలనట్టి పద్యాన్ని 3 గంటల వ్యవధిలో వ్రాసావు గదా !" అన్న ప్రశంసల జల్లు మీలాంటి గురువులకే చెల్లు. గురోర్గురువులకే చెల్లు. పింగళి లక్ష్మీకాంతం కవిగారే "నాగురువు చెళ్ళపిళ్ళ గారైతే-ఇకపై కృష్ణమాచార్యుల గురువును నేనని చెప్పుకొంటానన్న దంటమాట మీలాంటి గురువులకే చెల్లు. గురోర్గురువులకే చెల్లు. ఇది కఠోర సత్యం-పటీరశైత్యం.

అభినవ తిక్కనగారవధరింపుడు ! "యన్నభారతే-తన్నభారతే" అన్నది గురూక్తి. గర్వోక్తి. భారతంలో లేనిది భారతదేశంలోనే లేదు. భారతదేశంలోనున్నదెల్లా భారతంలోనే ఉందన్నది. భారతము 'సాత్యవతేయ విష్ణుపద సంభవము, అమితాఖ్యానకశాఖలంబొల్చునది. వేదార్థామలచ్ఛాయమై - సుమహావర్గచతుష్కపుష్పవితతిన్ శోభిల్లునది.

ద్వైపాయనోద్యానజాతము - మాహాభారత పారిజాతము, అది 'కృష్ణార్జునోత్తమనానాగుణకీర్తనార్థఫలము". ఆ ఫలములందిని "బహుభాషల, బహువిధముల-బహుజనముల వలన వినుచుండునది - లక్షైక లక్ష్యమయిన దాన్ని ఆంగ్లంలో కనువందిన మీ అక్షయ దక్షత -అమోఘక్షమత-తదాసాదితఘనత ద్వితీయులైనా అద్వితీయులు, మీకే చెల్లును. Nothing is impossible as long as there is a will" స్వామి రంగనాథవారన్నట్లు I was thrilled with your diction, language and style. If any body asks me I will recomond it as a must. Iam sure if this book crosses the sees and reaches english knowing land of East and West. అన్న పంక్తులు నిత్యం అమరపంక్తులు.

ఆ తిక్కన గారు, విక్రమపుర్ (వెల్లూరు) సింహాసనచ్యుతిరాయలను-సిద్ధిరాయలను కాకతి గణపతిదేవుని నిండుసభలో-పండితోద్దండ సభలో వాదమున-వివాదమున మెప్పించి-ఒప్పించి, అందలములు-గొడుగులు-అడపములు-మేల్కట్లు-చామరములు జమిలి శంఖములు వడసి - ఆ చక్రవర్తి సాయమున మరల విక్రమపురీ సింహాసనమున అచ్యుతరాయలంజేసిరి. అది ఉభయకవిమిత్రునికి తిక్కనకు గణపతి దేవుల సుల్తాన్‌పూర్ (ఓరుగంటి) పురస్కృతి కాగా ఆ తిక్కనపై తొలి పరిశోధకులగుటకు మీకు తిక్కన పురస్కృతి లభించుట ఆశ్చర్యము-అచ్చర్యము.

ఇంకో అద్భుతం-మహదద్భుతం. మీరోసారి కలలో నరకంలో-ఆతురకంలో చిత్రగుప్తునితో సాగించిన తర్కం-భవిష్యత్ తెలుగు అధికారభాషాసంఘాధ్యక్ష పదవీయోగసంపర్కం. నారకుల ప్రశ్న. "మీరేంపుణ్యాం చేసారని ? మా చిట్టాలు-ఆవర్జాలు విప్లవంలో దగ్ధమయ్యాయి కాబట్టి చెప్పండి మీరేంపుణ్యాం చేసారని" జవాబు జవాబుగా " నేనా ! దిగుమర్తి సీతారామశాస్త్రి గారికి ఇంతెందరికో ఉద్యోగాలిప్పించానంటిరి - వెంటనే, "పో! నరకము శాంతించినట్లే నీ పాపములు శాంతించినవని మిమ్ములను పంపిరి- భూలోకమున దింపిరి. కల నిజమై మరునాడే "తెలుగు అధికార భాషా కమిషన్ అధ్యక్ష స్థానమును - అపర ఆంధ్రకవిపండిత సింహాద్రి - ఆంధ్ర ప్రపంచ జీవత్పతాకము నందమూరి తారకరాముడనుగ్రహించెను. అది లబ్ధనవనిధానము - స్వామి సన్నిధానము-ఇంతకు మించి ఏమున్నది ?
ఐదంయుగీనులు కొందరు "పద్యం పగిలిన అద్దం-పద్యం చచ్చిపోయిందని" పద్యం ఛేద్యమని-గద్యం పాద్యమని-వచనం-నిర్వచనమని సాగే-తూగే యోగులకు-వాగులకు పద్యం-

"అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవచ
నిత్యస్సర్వగతస్థాణు రచలోఽయం సనాతనః ,,

సమరంలో-సాంఖ్యంలో సారథియన్నట్లు - "The Poem as well as the self, is incleavable, incombustible, neighter wetted nor dried. It is eternal, all-pervading, stable, immovable and ever lasting". అన్న సందేశాన్ని సహస్రాధిక పద్యాల నివేదించితిరి. ఆ గారడి - ఆ పేరడి వీరిదికి, అరడికి తెలియదు. ఆటవెలదుల నాడించిన పాడించిన మీ ఆలోచనం అమూల్యం-అపాల్యం. బుద్ధులై బోధించితిరి-జీససులై ప్రవచించితిరి. మహాత్ములై జాతికి పితలై ధర్మచక్రం త్రిప్పితిరి. కృష్ణ-గోదావరి-వంశధార-నాగావళి నడకలతో నడచిన -గడచిన గమనం గణనం-పరిగణనం. "దేశ భాషలందు తెలుగులెస్స" దీనికి అహరహం శ్రమించితిరి "వాదాలకు భేదాలకు స్వస్తి చెప్పి కదలాలని, తెలుగువెలుగు నలుదిక్కుల చెక్కులపై వెలగాలని" దేశికులై-సందేశికులై ఉదయంబాదిగా ప్రాచ్యమనక అప్రాచ్యమనక, నైచ్యమనక, అవాచ్యమనక మమతావాదం-సమతావేదం వినిపించిన ఆర్ష మహర్షివి.

మీ గురువులు పూజ్యులు-మీరును పూజ్యులు-మీ శిష్య ప్రశిష్య ప్రపంచమును పూజ్యము. వింశతి గ్రంథాలతో-వివింశతి పంథాలతో ప్రయాణించే మీ పయనం పూజ్యం. ఆర్యా ! ఆచార్యా ! తెలుగునాడు ప్రత్యేకించి లిఖ్ఖిమండలం-మా సబ్బి మండలం, కరీంనగరం, సాహిత్యగౌతమి-విద్యుత్కర్షనఖని-గోదావరిఖని, శ్రీరామగుండాలు, సాహితీ సంక్రాంతి, మొదటి ఆసఫ్జానవాబ్‌మీర్-ఖమర్ద్ - పతాహజంగ్-నిజాంముల్‌ముల్క్ గారి ఇజాల-గజాల-సమసమాజాల ఆలం-నైజాం, భాగ్యపురీరాజ్యమాన్యచైతన్యవేదికలూ పూజ్యం. అట్లే-ఉన్నట్లే ఈ బ్రహ్మాండగోచరసభకు- ఆపాదమస్తకం కవి-ఆరని మంటల రవి-రసప్రసవ-దుర్గగీతాప్రప - రక్తాశ్రుధారాధారాధరము - మంత్రకూటమంథరము, గోదావరీఖని

విరాట్ గౌ॥ శ్రీ గీట్ల జనార్దన రెడ్డిగారునూ పూజ్యులు. గండపెండేర సంపాదికి- గజారోహణసమ్మోదికి సంస్కృతాంధ్రాంగ్ల భాషా త్రివేదికి – మా తెలుగు పద్యావళి మహిమా వేదికి సదామాధవు దుమాధవుడు ముదా శ్రీరామకృష్ణులు– శ్రీరామకృష్ణులకు చిరాయురున్నతులొసంగాలని మా ఆకాంక్ష.

"ఖనటత్పయోబ్ధివీక్ష్యరసాతలాన్యోన్యపిండీకృతాంగభీతాండజములు
ధృతకులాయార్ధఖండితసమిల్లవరూపచరణాంతికభ్రమత్తరువరములు
ఘనగుహాఘటితఝూంకరణలోకైకద్విదుందుభీకృతమేరుమందరములు
చటులఝుంపారతరస్వనగరీవిపరీతపాటితాశాకోణపరిబృఢములు
"ప్రబలతరబాడబీకృతేరమ్మదములు
భాస్వరేరమ్మదీకృతబాడబములు
పతగసమ్రాడ్వృతత్రిప్రభంజనములు
వృజినతూలౌఘముల దూల విసరుగాత!" (ఆముక్తమాల్యద)

"సుగంధబంధురాతిగంధమాదనాద్రికందరం
స్వర్గంగాసంగతుంగశృంగవింధ్యసుందరం
యాచనావిచారభూప్రచారతత్పురందరం
హృదంతరేనిరంతరం నమామిహిందుమాతరమ్" (గట్టు గణపతి)

బహుభాషా ప్రపంచ భాసురద్యుమణి–శేషఘృణి, సహస్రఫణి, ప్రజ్ఞాని, విజ్ఞాని, మా ప్రప్రథమాంధ్ర మాజీప్రధాని,
మా జిల్లా కరీంనగర్ వంగరసింహులు **గౌ॥శ్రీ పి.వి. నరసింహులు** సాక్షిగా,
కింకుర్వాణులకు నిర్వాణులకు, మంత్రులకు, నిస్తంత్రులకు, ఏతదేవకర్తవ్యమ్ – ఏతదేవవ్యవహర్తవ్యమ్మితి
చాణక్యపంథాసంధానులు, తెలుగుజాతి ఆత్మాభిమాననిస్తంద్రులు **గౌ॥ శ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబులు** సాక్షిగా,
వాణిజ్యము, పన్నులు శాఖామాత్యులు **గౌ॥ శ్రీ విజయరామారావులు** సాక్షిగా,
కవితావిశ్వంభరులు, జ్ఞానపీఠబహుమానమనోహరులు, కవితాజగదిభ్యులు, రాజ్యసభాసభ్యులు, ప్రస్తుత
**సభాధ్యక్షులు గౌ॥ శ్రీ నారాయణరెడ్డి గారు** సాక్షిగా సమర్పించు
అశీతి ఆశీశ్శతి సన్మానపత్రమును ఆశీర్వదింపనూ ప్రార్థనలు.
అగాధసింధువునుండి అమృతబిందువును గ్రహించింతిని. వచించినదిరవ్వ–గవ్వ
వచించనదే అర్ఘ్యార్ఘ్యం, రవ్వ–ఇకపై వాక్రువ్వ.

అగణిత సాహితీ బంధు గణముల పక్షాన

విధివిధేయుడు
**గట్టు గణపతి**
పూర్వ ఉపన్యాసకుడు
(గుంజపడుగు–మంథని–శ్రీరామగుండాలు)
కరీంనగర్ జిల్లా–ఆంధ్రప్రదేశ్

పద్య కవితా విరించి **నండూరి రామకృష్ణమాచార్యుల** వారితో



## సాహితీ కార్యకర్తలు

"సభా విరాట్" గీట్ల జనార్ధన రెడ్డి, మంథని మరియు

"కవి సామ్రాట్" విశ్వనాథ ప్రత్యక్ష శిష్యుడు తానిపర్తి ప్రభాకర రావు, పెద్దపల్లి.

దండకారణ్య కారుణ్య గోదావరీ తీరస్థ ఉత్తర తెలంగాణము

కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము.

ధర్మో రక్షతి రక్షితః, ధరణీ రక్షతి రక్షితః।

# స్వీకర్త

తెలుగు తేజాన్ని దిగ్దిగంత పరివ్యాప్తంగా వెలుగ జేసిన
**భారత దేశ ప్రప్రథమ తెలుగు ప్రధాని**
అనంత ప్రతిభా సంపన్నులు, బహు భాషా కోవిదులు,



రాజకీయ చతురాననులు,

**మాన్యశ్రీ పాములపర్తి వేంకట నరసింహా రావు గారు**

(వంగర) మంథని, కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము.

ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః।